
Published from Vijayawada PRGI NO:APTEL/2011/41440

# ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com


మోహినీ దేవి అలంకారంలో వాసవి మాత దర్శనం
లోపలి పేజీలో


విజయవాడ Vijayawada
సంపుటి:14 | సంచిక:128 | శనివారం | సెప్టెంబరు 27, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :12 | వెల: 3 రూ
Vol.No.14 | Issue No.128 | Saturday | 27 September 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3\-
published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# లాజిస్టిక్స్ వ్యయం తగ్గించడమే లక్ష్యం

-లాజిస్టిక్స్ కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాం
-భారత్‌లో లాజిస్టిక్స్ వ్యయం రూ. 24.01 లక్షల కోట్లు
-జీడీపీలో లాజిస్టిక్స్ వాటా 7.97 శాతం
-లాజిస్టిక్స్‌కు అయ్యే వ్యయాన్ని తగ్గించగలిగితే ఉత్పత్తి వ్యయం కూడా తగ్గుతుంది

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
లాజిస్టిక్స్, పరిశ్రమలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాల అంశంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. వస్తు రవాణా, ప్రయాణికుల రవాణా లాంటి మాధ్యమాలను మరింత అభివృద్ధి చేయాల్సి ఉందని తెలిపారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారి మార్గాలు, రైల్వే ఇలా వేర్వేరు రంగాలను విస్తృతం చేయాలని సూచిం చారు. భారత్‌లో లాజిస్టిక్స్ వ్యయం రూ. 24.01 లక్షల కోట్లుగా ఉందని చెప్పుకొచ్చారు. జీడీపీలో లాజిస్టిక్స్ వాటా 7.97 శాతంగా ఉందని వివరించారు. రవాణా రంగంలో రోడ్ల ద్వారా జరిగే రవాణా 41 శాతం మేర వాటా కలిగి ఉందని తెలిపారు. లాజిస్టిక్స్‌కు అయ్యే వ్యయాన్ని తగ్గించగలిగితే




ఉత్పత్తి వ్యయం కూడా తగ్గుతుందని వెల్లడించారు సీఎం చంద్రబాబు..

**పైప్ లైన్ మార్గం కీలకం..**
ఇది ఉత్పత్తి దారులకు, వినియోగదారులకూ ఇలా అందరికీ ప్రయోజనం చేకూరుస్తుందని పేర్కొన్నారు. వస్తు రవాణా తూర్పు, కోస్తా తీరంలో ఉన్న ఏపీ ఓ కీలకమైన ప్రాంతమని వివరించారు. లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ ఎకో సిస్టంలో రైలు, రోడ్డు, జల రవాణాతో పాటు పైప్‌లైన్ మార్గం కూడా కీలకంగా మారిందని చెప్పుకొచ్చారు. పైప్‌లైన్ ద్వారా గ్యాస్, నీరు, స్లర్రీ లాంటివి రవాణా చేసేందుకు ఆస్కారం ఉందని వెల్లడించారు. మల్టీమోడల్ ట్రాన్స్‌పోర్టు సిస్టం ద్వారా హైయ్యర్ కార్గో రవాణా చేస్తే వ్యయం తక్కువ అవుతుందని వివరించారు. ఏపీకి ప్రస్తుతం డ్రై పోర్టుల ప్రాజెక్టులు కూడా పెద్ద ఎత్తున వస్తున్నాయని పేర్కొన్నారు. లాజిస్టిక్స్ ఎకో సిస్టంలో మౌలిక సదుపాయాలే ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఉద్ఘాటించారు. దీని కోసం ఓ బ్లూ ప్రింట్ తయారు చేసి వ్యయం తగ్గించటమే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు.

**ఆ జిల్లాల్లో బ్లాక్ సాయిల్..**
'భారతదేశ లాజిస్టిక్స్ కాస్ట్ రూ.24 లక్షల కోట్లు. పాత్ హోల్స్ ఫ్రీ రోడ్లు చేయడానికి అన్ని ప్రయత్నాలు చేశాం. ఇంకా చాలా చేయాల్సి ఉంది. డబ్బులు ఎంతైనా ఫర్వాలేదు.. అయితే పాత్ హోల్ ఉంటే వదిలిపెట్టనని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని ఆదేశించాను.

మిగతా 2లో

## సభకు డుమ్మా కొడితే సీఎంకు తెలిసిపోతుంది..

### అసెంబ్లీలో కొత్త అటెండెన్స్ విధానం

-అసెంబ్లీలో సభ్యుల హాజరుకు ఏఐ టెక్నాలజీ వినియోగం-ముఖాలను గుర్తించి ఆటోమేటిక్‌గా అటెండెన్స్ నమోదు-సభ్యుల హాజరు వివరాలు నేరుగా సీఎం డ్యాష్‌బోర్డుకు-పాత పద్ధతిలో రిజిస్టర్‌లో సంతకాలు చేసే విధానానికి స్వస్తి-ఎమ్మెల్యేలు సభకు డుమ్మా కొట్టకుండా ఉండేందుకే ఈ చర్యలు-ప్రస్తుతం ప్రయోగాత్మక దశలో కొనసాగుతున్న కొత్త విధానం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
శాసనసభలో ఇకపై సభ్యులు సభకు డుమ్మా కొట్టడం కుదరదు. హాజరు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే ఎమ్మెల్యేలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం అత్యాధునిక టెక్నాలజీని ప్రవేశపెడుతోంది. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారంగా పనిచేసే ఫేషి యల్ రికాగ్నిషన్ హాజరు విధానాన్ని అమల్లోకి తీసుకురానుంది.

మిగతా 2లో

## నా విషయం తేల్చకుంటే జీవసమాధి అవుతాను

-మాజీ డీఎస్పీ నళిని



ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:-
వచ్చే నవమి లోపు తన విషయం తేల్చకపోతే మరణమే శరణ్యమని, జీవసమాధి అవుతానని మాజీ డీఎస్పీ నళిని అన్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ఆమె తన పదవికి రాజీనామా చేసిన విషయం విదితమే. మరణ వాంగ్మూలం పేరుతో ఆమె తన సామాజిక మాధ్యమాల్లో గత వారం రోజులగా పలు పోస్టులు పెడుతూ వస్తున్నారు. తాజాగా శుక్రవారం మరో పోస్టును విడుదల చేశారు.తన సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదని ఆమె ఆరోపించారు. తన మరణ వాంగ్మూలాన్ని ఆర్డీవోతో నమోదు చేయించడం మినహా ఇప్పటివరకు చేసిందేమీ లేదని విమర్శించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన రేవతి కుటుంబాన్ని ఆదుకోవడానికి వారికి వారం రోజులు కూడా పట్టలేదని, కానీ తన విషయంలో సంవత్సరాల తరబడి కావాలనే జాప్యం చేస్తు న్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఏ అధికారిని అయినా సస్పెండ్ చేస్తే ఆరు నెలల్లోపు విచారణ పూర్తి చేయాలని ఆమె తెలిపారు. విచారణ సమయంలో 1/3 లేదా 1/2 జీతాన్ని జీవన భృతి కింద ఇవ్వవలసి ఉంటుందని అన్నారు. అలా ఇవ్వకపోవడం నేరం కిందకు వస్తుందని ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రికి తాను 21 నెలల కిందట ఇచ్చిన నివేదికపై ఇంకా చర్యలు తీసుకోకుండా ఉన్నారని ఆమె వాపోయారు.

మిగతా 2లో



## తీవ్ర అల్పపీడనంపై ప్రభుత్వం అప్రమత్తం

### –హోం మంత్రి అనిత సమీక్ష

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ అల్పపీడనం వచ్చే 24 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉన్న నేపథ్యంలో, రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ, ఎటువంటి అత్యవసర పరిస్థితులనైనా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయిలో అధికారులు పూర్తిగా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే, ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే వర్షాలు కురుస్తున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ముఖ్యంగా కోస్తాంధ్ర, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశమున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది. సహాయక చర్యల కోసం NDRF, SDRF, పోలీస్, ఫైర్ సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని హోం మంత్రి ఆదేశించారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లకుండా ఉండాలని స్పష్టం చేశారు. వర్షాకాలంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, పొంగిపొర్లే కాలువలు, రహదారులు దాటే ప్రయత్నాలు చేయరాదని, ఈదురుగాలులు వీచే సమయంలో చెట్లు, లేదా శిధిల భవనాల వద్ద నిలబడరాదని హెచ్చరించారు. ప్రజలు ప్రభుత్వ సూచనలు పాటించి, అత్యవసర పరిస్థితుల్లో స్థానిక అధికారులను లేదా కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని అన్నారు.

# అమరావతిలో ఇండియా ఇంటర్నేషనల్ లీగల్ యూనివర్సిటీ

### శాసనసభలో బిల్లుకు ఆమోదం

2025-26 విద్యా సంవత్సరం నుంచే ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం
స్థానిక విద్యార్థులకు 20 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం
ప్రైవేటు వర్సిటీల ఏర్పాటుకు అడ్డంకిగా ఉన్న నిబంధనల సవరణ
అసెంబ్లీలో రెండు కీలక బిల్లులను ప్రవేశపెట్టిన మంత్రి నారా లోకేశ్
యూనివర్సిటీ కోసం నామమాత్రపు లీజుపై 55 ఎకరాల భూమి కేటాయింపు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వం కీలకమైన ముందడుగు వేసింది. రాజధాని అమరావతిలో ప్రతిష్ఠాత్మక 'ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్' (IIULER) ఏర్పాటుకు శాసనసభ ఆమోదం తెలిపింది. వచ్చే విద్యా సంవత్సరం (2025-26) నుంచే ప్రవేశాల ప్రక్రియ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అదే సమయంలో, రాష్ట్రానికి మరిన్ని ప్రైవేటు విశ్వవిద్యాలయాలను ఆకర్షించేందుకు వీలుగా నిబంధనలను సరళీకరిస్తూ ప్రవేశపెట్టిన సవరణ బిల్లు కూడా ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. శుక్రవారం శాసనసభలో రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ


మంత్రి నారా లోకేశ్ ఈ రెండు కీలక బిల్లులను ప్రవేశపెట్టారు.

మిగతా 2లో

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలి: నారా లోకేశ్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అస్వస్థతకు గురయ్యారు. ఆయన గత నాలుగు రోజులుగా వైరల్ జ్వరం, దగ్గుతో బాధపడుతున్నారు. దీనిపై రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. పవన్ కల్యాణ్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా, 'ఓజీ' చిత్రం విజయం సాధించడంపైనా తన అభినందనలు తెలియజేశారు.పవన్ కల్యాణ్ త్వరగా శక్తిని పుంజుకుని, పూర్తి ఆరోగ్యవంతులు కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు లోకేశ్ పేర్కొన్నారు. "



## పూర్తి నిషేధంతో మాఫియా చేతుల్లోకి బాణాసంచా పరిశ్రమ

న్యూఢిల్లీ : బాణాసంచాపై పూర్తి నిషేధం విధించడం వలన ఆ పరిశ్రమ మాఫియా చేతుల్లోకి వెళుతుందని సుప్రీంకోర్టు శుక్రవారం వ్యాఖ్యానించింది. బాణాసంచాను మోసపూరితంగా ప్రజలకు విక్రయించేందుకు అవకాశం ఏర్పడుతుందని పేర్కొంది. బాణాసంచాపై పూర్తి నిషేధం పనిచేయదని, సమతౌల్య విధానం అవసరమని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవారు నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది.



బీహార్‌లో మైనింగ్‌పై పూర్తి నిషేధం మాఫియా ప్రవేశించడానికి దారితీసిన పరిస్థితులను సిజెఐ జస్టిస్ బి.ఆర్.గవారు ఈ సందర్భంగా ప్రస్తావించారు. వేలాది మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తున్న బాణాసంచా పరిశ్రమపై ఉక్కుపాదం మోపడానికి, నిరంకుశ విధానాన్ని అమలు చేయడానికి యత్నించడం వ్యర్థమని పేర్కొన్నారు.



## బాలకృష్ణ అసలు ఎన్టీఆర్ వారసుడే కాదు: జోగి రమేశ్

ప్రజాభూమిప్రతినిధి, గుంటూరు
బాలకృష్ణ అసలు ఎన్టీఆర్ వారసుడే కాదని, ఆయన నారా వారి వారసుడని మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ వేదికగా మాజీ ముఖ్యమంత్రి జగన్‌పై బాలకృష్ణ, కామినేని శ్రీనివాస్ చేసిన విమర్శలపై వైసీపీ నేతలు ఘాటుగా స్పందించారు. గుంటూరు జిల్లా జైల్లో ఉన్న సోషల్ మీడియా కార్యకర్త తారక్ ప్రతాపరెడ్డిని పరామర్శించిన అనంతరం జోగి రమేశ్ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు."పవిత్ర దేవాలయం లాంటి అసెంబ్లీలోకి మ్యాన్షన్ హౌస్ తీసుకురావచ్చా?" అని ప్రశ్నించిన జోగి రమేశ్, బాలకృష్ణ తీరుపై మండిపడ్డారు. బాలకృష్ణ నిజంగా నందమూరి వారసుడైతే, ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీకి అధ్యక్షుడిగా ఉండాలని సవాల్ విసిరారు. చంద్రబాబు ఆ పార్టీకి అధ్యక్షుడు కాబట్టి బాలకృష్ణ ఎన్టీఆర్ వారసుడు కాదని, ఎప్పుడో చంద్రబాబుకు తొత్తుగా మారిపోయారని ఆయన విమర్శించారు.

మిగతా 2లో

## మహిళల అకౌంట్లలోకి రూ.7,500 కోట్లు..

### ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన పథకాన్ని ప్రారంభించిన మోడీ



న్యూఢిల్లీ: అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న బిహార్ లో ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన పథకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం నాడు ప్రారంభించారు. ఈ పథకం కింద ఒక్కో మహిళకు రూ.10,000 చొప్పున రూ.7,500 కోట్ల మొత్తాన్ని వాళ్ల ఖాతాలోని నేరుగా బదిలీ చేశారు. బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, ఇతర మంత్రుల సమక్షంలో వర్చువల్ తరహాలో న్యూఢిల్లీ నుంచి మోదీ ఈ పథకాన్ని ప్రారంభించారు. నవరాత్రి ఉత్సవాల తరుణంలో బిహార్ మహిళల సంతోషంలో భాగస్వా మ్యం అవుతున్నా. లక్షలాది మంది మహిళల ఆశీస్సులే మాకు కొండంత బలం. వారికి నా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నా' అని మోదీ వర్చువల్ మీట్‌లో పేర్కొన్నారు. ఈరోజు ముఖ్యమంత్రి మహిళా యోజన పథకాన్ని ప్రారంభమిస్తున్నామని, ఈ పథకంలో ఇంతవరకూ 75 లక్షల మంది మహి ళలు చేరారని, వీరందరికీ రూ.10,000 చొప్పున వారివారి అకౌం ట్లలో జమ చేశామని చెప్పారు.ముఖ్యమంత్రి నితీష్ కుమార్ మాట్లాడుతూ.. మ హి ళలకు ఎంతో చేశామని, ప్రధాని సైతం మహిళల అభివృద్ధి కోసం పనిచేస్తున్నారని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం ఎన్నడూ మహిళలను పట్టించుకోలేదన్నారు. లాలూను తొలగించినప్పుడు ఆయన తన భార్యను ముఖ్య మంత్రిని చేశారని, తన కుటుంబం గురించే లాలూ ఆలోచన చేశారని మండి పడ్డారు. తాము అలా కాదని, బిహార్ అభివృద్ధికి కృతనిశ్చయంతో ఉన్నామని తెలిపారు.

## బాలకృష్ణ ఏమైనా పుడింగి అనుకుంటున్నాడా?:బొత్స

-అసెంబ్లీలో బాలకృష్ణ వ్యాఖ్యలపై రాజకీయ దుమారం-బాలయ్యపై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన బొత్స సత్యనారాయణ-చిరంజీవిపై వ్యాఖ్యలను జనసేన ఎందుకు ఖండించడం లేదని ప్రశ్న-స్పీకర్, టీడీపీ మౌనంపైనా బొత్స ఆగ్రహం



# ప్రజాభూమి

శనివారం ,సెప్టెంబరు 27, 2025

2


# సంపాదకీయం

## 'డీఎస్సీ'తో యువ మనసులు దోచ్చుకున్న లోకేష్!




రాజకీయాల్లో నాయకులు.. ఒక్కొక్క పంథాను అనుసరించి.. ప్రజలకు చేరువ అవుతారు. అలానే.. టీడీపీ యువ కిశోరం, మంత్రి నారా లోకేష్ యువత మనసులో చోటు చేసుకున్నారు. దీనికి డీఎస్సీని ఆయన ప్రాతిపదికగా మార్చుకున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. నారా లోకేష్ సారథ్యంలో మెగా డీఎస్సీ నిర్వహించారు. ఎన్ని కలకు నిర్వహించిన యువగళం పాదయాత్ర ద్వారా మాస్ జనాలకు చేరువ అయిన లోకేష్.. యువతను ఆకట్టుకునేం దుకు ఉద్యోగ ప్రకట నలు.,. ముఖ్యంగా డీఎస్సీని ప్రకటిం చారు. తాము అధికారంలోకి వచ్చాక మెగా డీఎస్సీని నిర్వహించి వేల మందికి ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. ఆయన చెప్పినట్టుగానే ప్రభుత్వం వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబు తొలి సంతకం ఈ ఫైలుపైనే చేశారు. తాజాగా 14 వేల మందికి పైగా అభ్య ర్థులు.. డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందారు. దీనికి సంబంధించి అపా యింట్ మెంటు పత్రాలు ఇచ్చే కార్యక్రమాన్ని అమరావతిలో గురువారం రాత్రి ఘనంగా నిర్వహిం చారు. సుమారు 40 నిమిషాల పాటు కీలక ప్రసంగం చేసిన నారా లోకేష్.. యువత మన సును చూరగొనేలా వ్యాఖ్యలు చేశారు.

ఇక, నుంచి ప్రతి ఏటా జనవరిలో డీఎస్సీని నిర్వహిస్తామని.. వచ్చే నాలుగేళ్లపాటు డీఎస్సీ నిర్వహణ ఉంటుందని కూడా చెప్పారు. అంతేకాదు.. యువత సిద్ధంగా ఉండాలని చెప్పారు. తద్వారా ఉద్యోగార్థులకు ఆయన ఆశలు చిగురించేలా చేశారు. ప్రస్తుతం 16 వేల పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వగా.. 2 వేల పోస్టుల వరకు భర్తీకాలేదు. ఈ నేపథ్యంలో వాటిని వచ్చే ఏడాది జనవరిలో జారీ చేసే నోటిఫికేషన్‌లో పూర్తి చేయాలని నిర్ణయించుకు న్నారు. అదేవిధంగా మరుసటి ఏడాది కూడా ఇలానే భర్తీ చేయను న్నారు. నాయకులు ఏం చేసినా.. ఓట్ల కోసమే. అధికారంలో ఉన్నా.. లేకున్నా..ఓటు బ్యాంకు రాజకీయాలు తప్పవు. ఈ క్రమంలో సుమారు 1.2 కోట్లుగా ఉన్న యువత ఓట్లను తనవైపు తిప్పుకోవడంలో నారా లోకేష్ కీలకంగా వ్యవహరిం చారన్న టాక్ వినిపిస్తోంది. దీనిని తప్పుబట్టాల్సిన అవసరం లేదు. ఎవరి వ్యూహాలు వారికి ఉంటాయి. ఎవరి ఆలోచనలు వారికి ఉంటాయి. ఈ క్రమంలో యువతకు ఉద్యోగాలు కల్పించడం ద్వారా.. వారి ఓటు బ్యాంకును తనవైపు తిప్పుకొనే ప్రయత్నంలో నారా లోకేష్ వ్యూహాత్మకంగా అడుగులు వేశారన్న చర్చ జరుగుతుండడం గమనార్హం.

## నా విషయం తేల్చకుంటే జీవసమాధి అవుతాను

మొదటిపేజీ తరువాయి

**మరణ వాంగ్మూలం(ఫేస్ బుక్ నుండి సేకరణ)**

చాలా మంది అభిమానులు నా జబ్బును ట్రీట్ చేస్తామని నన్ను సంప్రదిస్తున్నారు.నాకొచ్చిన వ్యాధి,దాని కారణాల పట్ల వారికి స్పష్టత లేకపోయినా,నా మీద అభిమానంతో అలా స్పందిస్తు న్నారు. వారికి ధన్యవాదాలు.రుమటాయిడ్ ఆర్థరైటిస్ అనేది ఆటో ఇమ్యూన్ డిసీజెస్ లో అత్యంత ప్రమాదకరమైంది.ఇది రక్త మరియు ఎముకల క్యాన్సర్ తో సమానమైనది. నా లోని తెల్ల రక్తకణాలు నా అస్థి కణాలపై దాడి చేస్తూ,RA ఫ్యాక్టర్ అనే ఒక విషాన్ని స్రవిస్తాయి.ఇది రక్తంలో ప్రవహిస్తూ గుండె, లివర్,కిడ్నీలు, బ్రెయిన్ వంటి వాటిని పాడు చేస్తుంటుంది.ఫిజి కల్ మరియు ఎమోషనల్ స్ట్రెస్ వల్ల ఇది వస్తుంది.అలోపతి లో దీన్ని మెయింటైన్ చేయడానికి స్టెరాయిడ్స్ వాడతారు.ఎక్కువ కాలం ఇవి వాడితే కళ్ళు చేతులు వంకర్లు పోతాయి.అందుకే నేను ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని ఆయుర్వేదం, పంచకర్మ, యోగ,యజ్ఞం వంటి వాటిని ఎంచుకున్నాను కాబట్టే 8 ఏండ్లు అయినా శరీరంలో అంగవైకల్యం రాకుండా కాపాడు కొన్నాను. అయినా నాకు ఈ వ్యాధి తీవ్ర స్థాయిలో రావడానికి నాటి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం . రాష్ట్రపతి మెడల్ లక్ష్యంగా డైనమిక్ ఆఫీసర్ గా పనిచేసిన నన్ను సస్పెండ్ చేయడము ,వెంటాడి వేటాడటం నా అన్ని సమస్యలకు మూల కారణం.నేటి నా దుస్థితికి cm రేవత్ రెడ్డి గారికి 21 నెలల క్రితం నేనిచ్చిన రిపోర్ట్ పై ఇంకా చర్య తీసుకోకుండా నిర్లిప్తంగా ఉండడం తక్షణ కారణం.ఇది చాలా హేయనీయం.వారికి ఫైల్ డిస్పోస్ చేయడానికి ఇంత సమయం ఎందుకు పడుతుందో అర్థం కావడం లేదు.వారి ఇంటెన్షన్స్ ఏంటో తెలియడం లేదు. ప్రస్తుతం ఇది మరింత స్ట్రెస్ కు గురి చేస్తుంది.బహుశా ఇదే నా చావుకు దారి తీస్తుందేమో!!?



నిన్న ఉదయం ఆంధ్ర, రాయలసీమ నుండి వచ్చిన ఆర్యుల సాయంతో రాజ్య సస్య యాగం చేశాను.భూమాతను మనసారా పూజించాను. సాయంత్రం 4 నుండి మళ్లీ తీవ్ర జ్వరం.చాలా క్రిటికల్ స్థితి. బతికుండగానే శరీరం కొయ్య బారిపో తుంది. ఇంచు కూడా కదల లేక పోతున్నాను. నా చెవుల తో cm స్టేట్మెంట్ వినాలి.నా ఎమోషన్స్ అర్జెంట్ గా చల్లారాలి. లేదంటే బ్రెయిన్ డెడ్ అయ్యేలా ఉంది. యజ్ఞ చికిత్స వల్ల కార్డియో మాయోపతి లక్షణాలైన ఛాతీలో ఆయాసం,వాపు తగ్గాయి.( అందుకే నిన్న ఈ రోజు మంత్ర పాఠం,ప్రవచనం,భజన చేయగలిగాను అంప శయ్య పై ఉన్న భీష్ముసిలా)కానీ స్ట్రెస్ , ఆంగ్జైటి, డిప్రెషన్ కంటిన్యూ అవుతు న్నాయి. ఇవి నన్ను మృత్యు ముఖంలోకి నెట్టేసే స్థాయిలో ఉన్నాయి. నా డైయింగ్ డిక్లరేషన్ ను RDO తో రికార్డ్ చేపించడం మినహా cm ఇప్పటి వరకు ఇంకేమీ చేయలేదు. సంధ్యా థియేటర్ లో తొక్కిసలాటలో మరణించిన రేవతి కుటుంబాన్ని ఆదుకోవడానికి వారికి వారం కూడా పట్టలేదు.కానీ నా విష యంలో సంవత్సరాల తరబడి కావాలని తాత్సారం చేస్తున్నారు. ఏ ఆఫీసర్ నైనా సస్పెండ్ చేస్తే 6 నెలల్లోపు ఎంక్వైరీ పూర్తి చేయాలి.ఎంక్వైరీ సమయంలో 1/3 లేదా1/2 జీతాన్ని జీవన భృతి కింద ఇవ్వాల్సి ఉంటుంది.అలా ఇవ్వక పోవడం క్రూయల్టీ అవుతుంది.6 నెలల లోపు ఎంక్వైరీ పూరి చేయక పోతే 7 వ నెల నుండి పూర్తి జీతం ఇవ్వాల్సి ఉంటుంది.ఈ పనిని ప్రభుత్వం చేయలేదు.kcr సీఎం అయ్యాక నా విషయం పట్టించుకోలేదు.నేను వాటిని ఏదీ అడుక్కోలేదు.ఎందుకంటే వారు అసలైన ఉద్యమకారులను ఎలా ట్రీట్ చేస్తారో నా తెలంగాణ యాత్ర,ఢిల్లీ నిరాహార దీక్ష,పరకాల ఉప ఎన్నికల్లో పోటీ విషయంలో అర్థం అయ్యింది.కనుకే స్వరాష్ట్రం సిద్ధించాక,నా పై ఎంతో ఒత్తిడి వచ్చినా జాబ్ అనే కొరివి దయ్యాన్ని నేను గెలక దలచుకోలేదు.మిన్న కుండి పోయాను.

చనిపోయిన పాత నళినిని ఎక్యుమేషన్ చేసి బయటకు తీసి,నా ప్రశాంత జీవితం లో మళ్ళీ తుఫాన్ సృష్టించాడు cm రేవంత్ రెడ్డి.ఒకవేళ నాకు ఏమైనా జరిగితే మాత్రం నేటి cm గారిదే పూర్తి బాధ్యత. నేను ఇచ్చిన రిపోర్ట్ వారి చేతిలో పెట్టినప్పుడు,దాన్ని చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి గారు, ప్రిన్సిపాల్ సెక్రెటరీ శేషాద్రి గారు చూస్తారని చెప్పారు. ఆపై 4 నెలకు osd వేముల శ్రీనివాస్ గారి చేతుల్లోకి పోయింది.ప్ర స్తుతం మా బ్యాచ్ మేట్ అయిన rdo హనుమంత రావ్ గారి చేతు ల్లో ఉంది.అంటే నా స్థాయి ని ఎలా తగ్గిస్తున్నారో తెలుస్తుంది. సీఎంకు నా ఫైల్ డిస్పోస్ చేయడం ఇష్టం లేనట్లు తోస్తుంది.ఈ నొప్పులు తట్టుకోలేక చనిపోతే బాగుండు అనిపిస్తుంది.నవమి నాటికి నా విషయం ఎటూ తేలక పోతే నేను సజీవ సమాధి అవుతాను.నా అభిమానులు నన్ను ఆనందంతో ఈ లోకం నుండి సాగనంప వలసిందిగా కోరుతున్నాను.ఎందుకంటే ఎమోషన్స్ ను నేను ఇకపై మోయలేను .నేను ఏ రకంగా చచ్చినా అది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే. దీనికి నా ఫేస్బుక్ పోస్టులే సాక్ష్యం.ఇట్లు మరణ శయ్య పై ఉన్న దోమకొండ నళిని ఆచార్యా (డీఎస్పీ), మాజీ డీఎస్పీ, యజ్ఞ బ్రహ్మ ,VYPS ( వాచిన వేళ్ళతో అతి కష్టంగా దీన్ని ☝ టైప్ చేసాను)

## లాజిస్టిక్స్ వ్యయం తగ్గించడమే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో బ్లాక్ సాయిల్ అవ్వడంతో వెంటనే రోడ్లు దెబ్బతింటు న్నాయి.. రాయలసీమలో ఆ ఇబ్బంది ఉండదు. మొదట్లో గుంతల మూలంగా కోల్‌కత్తా నుంచి చెన్నైకి వెళ్లాలంటే నాలుగు, అయిదు రోజులు పట్టేది. అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పాయితో మాట్లాడి స్వర్ణ చతుర్భుజికి శ్రీకారం చుట్టాం.

రోడ్లు నాగరికతకు చిహ్నం. 4,739 కిలో మీటర్ల జాతీయ రహదారులు ఏపీలో ఉన్నాయి. వెయ్యి స్కేర్ కిలోమీటర్లకు 53 కిలో మీటర్ల మేర జాతీయ రహదారులు ఉన్నాయి. ఇప్పుడున్నవి కాకుండా రెండు లైన్లు, నాలుగు రైల్వే లైన్లు చేస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. అలాగే, హైస్పీడ్ రైల్వే కారిడార్‌కు కూడా కేంద్రం అంగీకరించింది' అని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు.

విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు..

'హైదరాబాద్ - బెంగళూరు కారిడార్, హైదరాబాద్ - చెన్నై కారిడార్ నాలుగు లైన్లు రైల్వే లైన్లు కాబోతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విశాఖపట్నంలో రైల్వే జోన్‌ను ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ నుంచి హైస్పీడ్ రైళ్లు కూడా వెళ్లనున్నాయి. 1053కిలో మీటర్ల సముద్రతీర ప్రాంతం మనకు ఉంది. గుజరాత్ తర్వాత 320 మిలియన్ టన్నులు కెపాసిటీతో మనం హ్యాండిల్ చేయొచ్చు. అయితే 12 మిలియన్ టన్నులు మాత్రమే ఇప్పుడు హ్యాండిల్ చేయగలిగి రెండో స్థానంలో ఉన్నాం. రామాయపట్నం ఏప్రిల్ 26వ తేదీకి, మచిలీపట్నం డిసెంబర్ 26వ తేదీకి పూర్తిచేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నాం. ఫిషింగ్ హర్బర్‌లు అన్ని పూర్తయితే మత్స్యకారులకు ఉపాధి లభిస్తోంది. అమరావతి నుంచి కృష్ణా నదిలో ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ కనెక్ట్ చేశాం. ఎయిర్ పోర్టుల్లో ఆరు ఆపరేషన్‌లో ఉన్నాయి... ఇంకొక్కటి విశాఖపట్నం ఎయిర్ పోర్టు నడుస్తోంది. విశాఖపట్నంలో రానున్న ఆగస్టు కల్లా ఆపరేషన్‌కు వస్తుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్యాసింజర్ ట్రాఫిక్ పెరిగింది' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## సభకు డుమ్మా కొడితే సీఎంకు తెలిసిపోతుంది..

మొదటిపేజీ తరువాయి

ఈ విధానం ద్వారా సభలో సభ్యులు తమ సీట్లలో కూర్చోగానే, వారి ముఖాన్ని గుర్తించి ఆటోమేటిక్‌గా హాజరు నమోదవుతుంది. ఈ హాజరు నివేదిక నేరుగా సీఎం డ్యాష్‌బోర్డుకు చేరనుండటం గమనార్హం.హైదరాబాద్‌కు చెందిన ద్యురాంక్ టెక్నాలజీ సర్వీసెస్ సంస్థ ఈ కొత్త విధానాన్ని రూపొందిస్తోంది. ప్రస్తుతం దీన్ని అసెంబ్లీ సమావేశాల్లో ప్రయోగాత్మకంగా పరీక్షిస్తున్నారు. ఈ టెక్నాలజీ కోసం సభలో ప్రత్యేకంగా పాన్, టిల్ట్, జూమ్ (పీటీజెడ్) కెమెరాలను ఏర్పాటు చేస్తారు. ముందుగా ప్రతి సభ్యుడి ముఖానికి సంబంధించిన 175 వెక్టార్ పాయింట్లను కంప్యూటర్‌లో నమోదు చేస్తారు. అనంతరం సభలో ఏర్పాటు చేసిన కెమెరా 180 డిగ్రీల కోణంలో తిరుగుతూ గంటకోసారి సభ్యుల ఫొటోలను తీసి సర్వర్‌కు పంపుతుంది. ఆ ఫొటోలను ముందుగా రికార్డ్ చేసిన డేటాతో సాఫ్ట్‌వేర్ పోల్చి, ఎవరు హాజరయ్యారు, ఎవరు గైర్హాజరయ్యారు అనే జాబితాను క్షణాల్లో సిద్ధం చేస్తుంది.ఇప్పటివరకు సభ్యులు సభా ప్రాంగణం వెలుపల ఉన్న రిజిస్టర్‌లో సంతకాలు పెడుతున్నారు.

అయితే, కొందరు సభ్యులు కేవలం సంతకం పెట్టి సభకు హాజరుకావడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కొందరు ఎమ్మెల్యేలు ఇలాగే చేశారని విమర్శలు వచ్చాయి. ఇటీవల సీఎం చంద్రబాబు మాట్లాడుతున్న సమయంలో సభలో కేవలం 50 మంది సభ్యులే ఉండటంతో ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సభ్యులంతా తప్పనిసరిగా సమావేశాలకు హాజరుకావాలని, చర్చల్లో పాల్గొనాలని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులును ఆదేశించారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం పాత సంతకాల పద్ధతికి స్వస్తి పలికి, ఈ టెక్నాలజీ ఆధారిత హాజరు విధానాన్ని తీసుకురావాలని నిర్ణయించింది. ఈ విధానం పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తే ఎమ్మెల్యేలు సభా కార్యకలాపాలకు తప్పకుండా హాజరుకావాల్సి ఉంటుంది.

## బాలకృష్ణ అసలు ఎన్టీఆర్ వారసుడే కాదు

మొదటిపేజీ తరువాయి

కూటమి ప్రభుత్వం ప్రజల భావప్రకటనా స్వేచ్ఛను హరిస్తోందని జోగి రమేశ్ ఆరోపించారు. రాష్ట్రంలో యూరియా కొరతపై పోస్ట్ పెట్టినందుకే సోషల్ మీడియా కార్యకర్త తారక్ ప్రతాపరెడ్డిని అరెస్ట్ చేశారని, ఇది ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని అన్నారు. జగన్ 17 మెడికల్ కాలేజీలు ప్రారంభిస్తే, వాటిని కూడా ఈ ప్రభుత్వం అమ్మేయాలని చూస్తోందని ఆరోపించారు. ఇదే సందర్భంగా వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి గట్టి హెచ్చరికలు జారీ చేశారు. "ప్రస్తుతం జరుగుతున్న అరాచకాలన్నీ డిజిటల్ బుక్ లో నమోదు చేస్తున్నాం. మేం అధికారంలోకి వచ్చాక, అధికార దుర్వినియోగానికి పాల్పడిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టబోం" అని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జోగి రమేశ్ తో పాటు గుంటూరు వైసీపీ నేత నూరి ఫాతిమా కూడా పాల్గొన్నారు.

## అమరావతిలో ఇండియా ఇంటర్నేషనల్ లీగల్ యూనివర్సిటీ

మొదటిపేజీ తరువాయి

అమరావతి కేంద్రంగా న్యాయ విద్య, పరిశోధనలు

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, "రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ వ్యక్తిగతంగా చొరవ తీసుకుని ఆంధ్రప్రదేశ్‌కు IIULER ను మంజూరు చేయించారు. ఇందుకు శాసనసభ తర పున ఆయనకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం" అని అన్నారు. ఈ విశ్వవిద్యాలయాన్ని అమరావతిలో ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, దీనికి 55 ఎకరాల భూమిని చదరపు మీటర్‌కు రూపాయి నామమాత్రపు లీజుపై కేటాయించామని వివరించారు. ఈ విశ్వవిద్యాల యం కేవలం న్యాయ విద్యకే పరిమితం కాకుండా, పీజీ, పీహెచ్‌డీ వంటి ఉన్నత స్థాయి పరి శో ధనలకు ఒక ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేయాలన్నదే తమ లక్ష్యమని లోకేశ్ స్పష్టం చేశా రు.

బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటికే గోవాలో ఇలాంటి సంస్థ విజయవంతంగా నడుస్తోందని, దీని పాలకమండలిలో సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. ఈ విశ్వవిద్యాలయంలో రాష్ట్ర విద్యార్థులకు ప్రయోజనం చేకూరేలా 20 శాతం సీట్లను స్థానికులకే కేటాయించేలా బిల్లులో నిబంధన పొందుపరిచామన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజర్వేషన్లు అమలవుతాయని ఆయన హామీ ఇచ్చారు.హైదరాబాద్‌కు ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ISB) రావడం వల్ల ఆ ప్రాంత రూపురేఖలే మారిపోయిన విషయాన్ని లోకేశ్ గుర్తుచేశారు. "అంతర్జాతీయ సంస్థలను రాష్ట్రానికి రప్పించి ప్రోత్సహించడం ద్వారా స్థానిక యువతకు ప్రపంచ స్థాయి అవకాశాలు లభిస్తాయి. ISB తరహాలోనే IIULER కూడా అమరావతి అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది" అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు అడ్డంకులు దూరం

దీంతో పాటు, రాష్ట్రంలో ప్రైవేటు విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు అడ్డంకిగా మారిన ఓ నిబంధనను తొలగిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఏపీ ప్రైవేట్ విశ్వవిద్యాలయాల స్థాపన, సవరణ బిల్లు'కు కూడా సభ ఆమోదం తెలిపింది. గత వైసీపీ ప్రభుత్వం, రాష్ట్రంలో ఏర్పాటు చేసే ప్రైవేటు విశ్వవిద్యాలయాలు తప్పనిసరిగా ప్రపంచంలోని టాప్-100 గ్లోబల్ వర్సిటీలతో కలిసి జాయింట్ సర్టిఫికేషన్ డిగ్రీని అందించాలనే నిబంధన విధించిందని లోకేశ్ పేర్కొన్నారు.

అయితే, యూజీసీ నిబంధనల ప్రకారం ఒక కొత్త విశ్వవిద్యాలయం (గ్రీన్‌ఫీల్డ్ యూనివర్సిటీ) న్యాక్ గుర్తింపు పొందడానికే కనీసం ఆరేళ్లు పడుతుందని, ఈ అనాలోచిత నిబంధన వల్ల రాష్ట్రానికి రావాల్సిన అనేక ప్రైవేటు విశ్వవిద్యాలయాలు పక్క రాష్ట్రాలకు తరలిపోయాయని ఆయన విమర్శించారు."ఇతర రాష్ట్రాలతో పోటీపడి ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయాలను ఏపీకి తీసుకురావాలన్న లక్ష్యంతో ఈ జాయింట్ సర్టిఫికేషన్ నిబంధనను తొలగిస్తున్నాం. దీనివల్ల రాష్ట్రంలో పరిశోధనలు పెరగడంతో పాటు, స్టార్టప్ ఎకోసిస్టమ్ అభివృద్ధి చెందుతుంది. పరిశ్రమలకు అవసరమైన ప్రత్యేక కోర్సులను ప్రవేశపెట్టేందుకు వీలవుతుంది" అని మంత్రి లోకేశ్ వివరించారు. ఈ మార్పుల ద్వారా రాష్ట్రంలో ఉన్నత విద్యలో ప్రవేశాల నిష్పత్తి (ఎన్‌రోల్‌మెంట్ రేషియో) ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా పెరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇదే క్రమంలో, నవంబర్ 26న బాలల అసెంబ్లీ నిర్వహించాలన్న ప్రతిపాదనకు కూడా సభ ఆమోదం తెలిపింది.

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలి

మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్‌కు మీ సేవలను కొనసాగిస్తూ మాకు స్ఫూర్తినివ్వాలి. అలాగే, మీ అభిమానులు, శ్రేయోభిలాషులతో కలిసి 'ఓజీ' సినిమా అద్భుత విజయాన్ని మీరు జరుపుకోవాలి" అని లోకేశ్ తన సందేశంలో పేర్కొన్నారు.ప్రస్తుతం పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణం, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖల బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిపై ఆయన అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తూ, ఆయన త్వరగా కోలుకోవాలని సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. యంగ్ డైరెక్టర్ సుజీత్ దర్శకత్వంలో పవన్ కల్యాణ్ గ్యాంగ్ స్టర్ గా నటించిన హై ఓల్టేజ్ యాక్షన్ చిత్రం 'ఓజీ' సెప్టెంబరు 25న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ చిత్రం ప్రీమియర్స్ నుంచే హిట్ టాక్ సొంతం చేసుకుంది. రివ్యూలన్నీ పాజిటివ్ గా ఉండడంతో పవర్ స్టార్ ఫ్యాన్స్ ఆనందంతో పొంగిపోతున్నారు.

## బాలకృష్ణ ఏమైనా పుడింగి అనుకుంటున్నాడా?

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణపై వైసీపీ సీనియర్ నేత, మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నిన్న ఏపీ అసెంబ్లీలో బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపిన నేపథ్యంలో, బొత్స ఘాటుగా స్పందించారు. బాలకృష్ణ ఏమైనా పుడింగి అనుకుంటున్నారా? అని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఏం చూసుకుని అంత అహంభావం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒక మాజీ ముఖ్యమంత్రిని, ఒక అగ్ర కథానాయకుడిని ఉద్దేశించి సభలో ఆ విధంగా మాట్లాడటం ఎంతవరకు సమంజసమని బొత్స ప్రశ్నించారు.

మెగాస్టార్ చిరంజీవిని అన్ని మాటలు అంటుంటే జనసేన పార్టీ ఎందుకు మౌనంగా ఉందని ఆయన నిలదీశారు. బాలకృష్ణ వ్యాఖ్యలను ఆయన సొంత పార్టీ అయిన టీడీపీ కూడా ఎందుకు ఖండించడం లేదని ఆయన ప్రశ్నించారు.అసెంబ్లీలో బాలకృష్ణ ఆ మాటలు సాధారణంగానే అన్నారా లేక ఏదైనా ప్రత్యేక అజెండాతో ఆ వ్యాఖ్యలు చేశారా అనే అనుమానం కలుగుతోందని బొత్స అన్నారు. పెద్ద పెద్ద మాటలు చెప్పే శాసనసభ స్పీకర్, బాలకృష్ణ వ్యాఖ్యలను ఎందుకు ఖండించడం లేదని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యల వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటో తేలాలని బొత్స డిమాండ్ చేశారు..

## రైతులు ప్రతి పంట ను ఈ నమోదు తప్పనిసరి ఏ.వో

**వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్ ఏ.వో బుజ్జి బాయ్**

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం వ్యవసాయ సహాయ సంచాలకులు బాలాజీ నాయక్.ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారిని కె బుజ్జి బాయి ఈదుపూరు గ్రామం లోని ఉన్నటువంటి రైతు సేవా కేంద్రానికి అకస్మాత్తుగా తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీ లో భాగంగా ఈ పంట చేసిన పొలాలను సూపర్ చెక్ చేశారు, ప్రతి ఒక్క రైతులతో ఈ పంట నమోదు కచ్చితంగా చేసుకోవాలని చెప్పారు. భూమి మీద ఉన్న ప్రతిఫలమును ఈ పంట చేయాలని అక్కడున్న బిపి ఏ సూచించారు. ఈ పంట వల్ల రైతులకు కలిగే లాభాలను గురించి కూడా చెప్పడం జరిగింది. అలాగే మార్కాపురం లో ఉన్నటువంటి మన గ్రోమోర్ గోడం ను అగస్మాత్తుగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలతో ఎరువులు స్టాక్ ను, బిల్లు బుక్కును, ఈపాస్ మిషన్ ను చూశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె బుజ్జి బాయి ఏ డి ఏ బాలాజీ నాయక్, టెక్నికల్ ఏవో ప్రసన్న రంగా లక్ష్మి గ్రామ వ్యవసాయ సహాయకులు అనిత పాల్గొనడం జరిగింది.

## ముద్దసానమ్మ.అమ్మవారిని.దర్శించుకున్న పట్టణ ఎస్పై

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మండలం కోల్ల భీముని పాడు సమీపంలో వెలసిన శ్రీ ముద్దసానమ్మ అమ్మవారు కోరిన కోర్కెలు తీర్చే అమ్మగా ఈ ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకుంటారు. అలాగే ముద్దసానమ్మ వారిని దర్శించుకున్న పట్టణ ఎస్పై సైదుబాబు దంపతులు దర్శించుకున్నారు అలాగే. దసరా నవరాత్రుల సందర్భంగా అమ్మవారు ఈరోజు 5 వ రోజు గౌరీ దేవి గా భక్తులకు దర్శనమిచ్చారు ఆలయ అర్చకులు సైదు బాబు దంపతులకు కుంకుమార్చన, అష్టోత్తర పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు

## చెత్త నుండి సంపద సృష్టి పై శిక్షణ

ప్రజాభూమి బుట్టాయగూడెం.



చెత్త నుండి సంపద సృష్టి పై 1000 మంది కుటుంబాల ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. బుట్టాయగూడెం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారంబుట్టాయిగూడెం లోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రం నందు జీలుగుమిల్లి, కుక్కునూరు, వేలేరుపాడు, బుట్టాయిగూడెం, పోలవరం, కొయ్యలగూడెం మండలంలో గల (కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ ( స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వెయ్యి మంది కుటుంబాలకు ఒకరి చొప్పున 94 మంది మహిళలకు తడి చెత్త పొడి చెత్త ఇంటి వద్దనే వేరు చేయుట దాని నుంచి కంపోస్ట్ ఎరువు తయారు చేయడంపై శిక్షణ ఇచ్చారు. చెత్త నుండి సంపద ఏ విధంగా సృష్టించవచ్చు మరియు పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమమునకు బుట్టాయిగూడెం సర్పంచ్ తెల్లం వెంకాయమ్మ, డివిజనల్ పంచాయతీ అధికారి జంగారెడ్డిగూడెం ఏ.వి సుబ్బరాయన్ , డి పి ఆర్ సి, డిసి ప్రసంగి రాజు, రిసోర్స్ పర్సన్ సూర్య ,ఎఫ్ టి సి నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి దేవ ప్రియుడు ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపు ఫలాలు ప్రతీ ఒక్కరికీ తెలియజేసేలా విస్తృత ప్రచారం చేయాలి: కలెక్టర్ వెట్రి సెల్వి



ప్రజా భూమి ఏలూరు జిల్లా ప్రత్యేక ప్రతినిధి

జీఎస్టీ తగ్గింపు ఫలాలు జిల్లాలో ప్రతీ ఒక్కరికీ తెలియజేసేలా పక్క ప్రణాళికతో విస్తృత ప్రచారం చేయాలనీ జిల్లా కలెక్టర్ కమర్షియల్ టాక్స్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లో శుక్రవారం సూపర్ జీఎస్టి.. సూపర్ సేవింగ్స్ నినాదంతో ముద్రించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ, జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు ఏ మేరకు ఆదా అవుతున్నదో ప్రతీ కుటుంబానికి తెలియజేయాలన్నారు. వివిధ వర్గాల వర్తకులతో సంప్రతించి పెద్దఎత్తున షాపింగ్ ఫెస్టివల్స్ ఏర్పాటుచేయాలన్నారు. ఈనెల 26 నుండి అక్టోబర్, 18 వ తేదీ వరకు జీఎస్టీ టాక్స్ రేట్ల తగ్గింపు కారణంగా ఏ వస్తువుల ధరలు ఏ మేరకు తగ్గుతున్నాయో తెలియజేస్తూ వారం వారం వివిధ అంశాలపై ప్రతీ మండలంలోనూ గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.కమర్షియల్ టాక్స్ జాయింట్ కమీషనర్ బి.నాగార్జునరావు, అసిస్టెంట్ కమిషనర్లు టి.విజయ భాస్కర్,బి.శ్రీనివాసరావు, .అరుణకుమారి పాల్గొన్నారు.

## కుల గోడల్ని కూల్చేద్దాం - సమ సమాజాన్ని నిర్మిద్దాం

**– అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మల సురేష్.**

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



సమాజంలో కులాల గోడలను కూల్చేద్దాం , సమ సమాజాన్ని నిర్మిద్దాం అని అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మల సురేష్ అన్నారు.

మహాత్మ జ్యోతిబాపూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 153 వ ఆవిర్భావ దినోత్సవం సభ వడ్లమూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన దొరమామిడిలో న్యూ డెమోక్రసీ పార్టీ ఆఫీసులో శుక్రవారం నిర్వహించారు. ఈ సభలో సురేష్ మాట్లాడుతూ 1873 సెప్టెంబర్ 24న పూలే తన అనుచరులతో కలిసి దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ స్థాపించారని అన్నారు. సమాజం రోజురోజుకి అభివృద్ధి అవుతున్న తరుణంలో దళితులపై దాడులు ఆగటం లేదని అన్నారు. ప్రభుత్వాల మారుతున్న పాలకులు మారుతున్న, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు. అగ్రవర్ణాల చేతిలో కుల వేధింపులకు బలి అవుతూనే వస్తున్నారని అన్నారు, సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కులాలకు మతాలకు వ్యతిరేకంగా పనిచేస్తుందని, మనుషులంతా ఒకటేనన్న నినాదంతో పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తగరం బాబురావు, ఈ. భూషణం, వెట్టి భారతి, బన్నె వినోద్, కెచ్చేల పోతిరెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజల భవిష్యత్తుకు భరోసా -అటల్ పెన్షన్ యోజనపై అవగాహన సదస్సు

**పోడూరు విశ్వ భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు సదస్సు నిర్వహణ.**

పోడూరు ప్రజాభూమి ప్రతినిధి



నేటి రోజుల్లో ప్రతి ఒక్కరూ తమ వృద్ధాప్యంలో ఆర్థిక భద్రత కోసం ఎదురుచూస్తుంటారు.కూలీలు, చిన్న ఉద్యోగులు, స్వయం ఉపాధి చేసుకునే వారు, భవిష్యత్తులో స్థిరమైన ఆదాయం ఎలా వస్తుందా అని ఆందోళన చెందుతుంటారు.ఇలాంటి వారి కోసం కేంద్ర ప్రభుత్వం 2015లో ప్రవేశపెట్టిన అటల్ పెన్షన్ యోజన ఒక అద్భుతమైన పథకం అని ఇండియన్ బ్యాంక్ పోడూరు బ్రాంచ్ ఆధ్వర్యంలో విశ్వ భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గురువారం జరిగిన అవగాహన సమావేశంలో బ్యాంకు శాఖ అధికారులు వివరించారు.పోడూరు గ్రామంలోని విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో నిర్వహించిన ఈ అవగాహన సదస్సులో పోడూరు,సిద్ధాంతం స్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. ఇండియన్ బ్యాంక్ పోడూరు శాఖ ఫీల్డ్ ఆఫీసర్ కరజాల తులసి ఈ పథకం యొక్క ఉద్దేశ్యం, అర్హతలు, భవిష్యత్తులో లభించే లాభాలను సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించారు.18 నుండి 40 సంవత్సరాల వయస్సు గల ప్రతి ఒక్కరూ ఈ పథకంలో చేరవచ్చు.చేరిన తర్వాత లబ్ధిదారు చెల్లించే ప్రీమియం ఆధారంగా, వారికి నెలవారీగా రూ.1,000 నుండి రూ.5,000 వరకు పెన్షన్ 60 సంవత్సరాలు పూర్తి అయిన తర్వాత ప్రారంభమవుతుంది.అటల్ పెన్షన్ యోజన కేవలం లబ్ధిదారులకే కాకుండా వారి కుటుంబానికి కూడా భరోసా కల్పిస్తుంది.లబ్ధిదారు మరణించిన సందర్భంలో కుటుంబ సభ్యులకు గరిష్టంగా రూ.8.75 లక్షల వరకు మూల ధనం ఆర్థిక సాయం గా లభిస్తుందని తెలిపారుఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ బొంతు దుర్గారావు మాట్లాడుతూ ' భవిష్యత్తులో పింఛన్ పొందడానికి ఎలాంటి భరోసా లేని వారు తప్పకుండా ఇందులో చేరాలి. ప్రభుత్వం అందిస్తున్న ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని మనవి చేస్తున్నాము"అని అన్నారు.స్కూల్ ప్రిన్సిపల్ నేలపాటి జెనిష మాట్లాడుతూ తమ సిబ్బందికి ఆర్థిక అక్షరాస్యత కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రతా పథకాలపై అవగాహన కల్పించినందుకు బ్యాంకు మేనేజర్ ను,సిబ్బంది కి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ రిమ్మలపాటి దుర్గా ప్రసాద్, స్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది, జగన్నాధపురం బీసీ దొంగ పాండురంగ , మీసాల పుల్లారావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మన పరిసరాల పరిశుభ్రత పరిపూర్ణ ఆరోగ్యం

ప్రజా భూమి ఏలూరు జిల్లా ప్రత్యేక ప్రతినిధి



అపరిశుభ్ర పరిసరాలు అంటువ్యాధులుకు ఆవాసాలని పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి భద్రతని, సంపూర్ణ ఆరోగ్యంతో ఆనందంగా జీవించవచ్చని ఏలూరు మోతే వారి తోట పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మానస %ఒ% అసిస్టెంట్ మలేరియా అధికారి జే గోవిందరావు సూచించారు స్థానిక ఏలూరు మోతెవారి తోట 5వ రోడ్ లో ప్రజలకు "ఫ్రైడే డ్రై డే "పరిసరాల పరిశుభ్రత ఆచరించడం వల్ల కలిగే ప్రయోజనాలు వివరిస్తూ వర్షాకాలంలో వర్షాలు అధికంగా పడడం వల్ల కీటకాలు అభివృద్ధి చెంది ముఖ్యంగా దోమలు ఈగలు ద్వారా ప్రాణాంతక వ్యాధులైన డెంగ్యూ మలేరియా అతిసారా,కామెర్లు, టైఫాయిడ్ మొదలగు అనారక సమస్యలతో బాధపడే అవకాశం ఉందని ముఖ్యంగా దోమలు పెరగకుండా ఇంటి పరుషాలు పల్లప్రాంతాలు మట్టితో పూడ్చుకోవాలని సాధారణంగా మనం వాడే తొట్టెలు డ్రమ్ములు ఓవర్ ట్యాంకులు వారానికి ఒకసారి కడిగి మూతలు పెట్టుకోవాలని తద్వారా దోమల వ్యాప్తిని అరికట్టుకోవచ్చని, మురికి కాలంలో చెత్త వేయరాదని సూచించారు అలాగే ఈగల అభివృద్ధి ఇంటి పరిసరాల్లో చెత్త పోగులు,పేడ పోగులు పెట్టరాదని ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే ఆచరించాలని సూచించారు హెల్త్ అసిస్టెంట్ మేక శ్రీనివాసరావు, అయ్యప్ప ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## బిజెపి నాయకుల దిష్టిబొమ్మలు దగ్ధం

**ప్రకటన వెనక్కి తీసుకోపోతే తీవ్ర పరిమాణాలు ఎదుర్కొంటారు గిరిజన సంఘాల హెచ్చరిక**



ప్రజాభూమి, జీలుగుమిల్లి

బిజెపి నాయకులు కాసులు కుక్క కక్కుర్తి పడి ఇష్టమైన స్టేట్మెంట్లు ఇస్తే తీవ్ర పరిమాణాలు ఎదుర్కొంటారంటూ ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఉద్యమం చేపట్టారు. నాయకులు దిష్టిబొమ్మలను తగలబెట్టారు. ప్రకటన వెనుకకు తీసుకోకపోతే తీవ్రమైన పరిమాణాలు ఎదుర్కొంటారంటూ హెచ్చరిస్తూ గ్రామాలలో ర్యాలీ నిర్వహించారు. జీలుగుమిల్లి లో గురువారం జరిగిన బిజెపి సమావేశం లో వంకావారిగూడెం ఏజెన్సీ ప్రాంతంలో నేవీ ఆయుధ డిపో ను ఏర్పాటు చేయనుండటం వల్ల గిరిజనుల అభివృద్ధి జరుగుతుందని బిజెపి నాయకుల సమావేశం లో పలువురు మాట్లాడటం తో పాటు దానికి కృషి చేస్తున్న ఎంపీ,ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం పట్ల స్థానిక గిరిజనులు తీవ్ర స్థాయి లో మండి పడుతున్నారు. మా గ్రామాల్లో నేవీ ఆయుధ డిపో ఏర్పాటు చేయవద్దు అంటుంటే బయట వ్యక్తులు ఇలా వ్యతిరేక ప్రకటనలు చేయడం పట్ల ఆగ్రహం తో శుక్రవారం మండలం లోని దాట్లవారిగూడెం,మడకంవారిగూడెం గ్రామాల్లో మాకొద్దు మాకొద్దు ఈ ఆయుధ డిపో మాకొద్దు అంటూ గ్రామల్లో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఎంపీ,ఎమ్మెల్యే ల తో పాటు బిజెపి నాయకుల దిష్టి బొమ్మలను దహనం చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా వంకావారిగూడెం పంచాయితి లోని ఏజెన్సీ గ్రామాల్లో ఆయుధ డిపో ఏర్పాటు చేయడం కుదరదని గత మూడు సంవత్సరాలుగా జరిగిన గ్రామ సభల్లో ఏకగ్రీవంగా వ్యతిరేక తీర్మనాలు చేసినట్లు గుర్తు చేశారు.అయిన సరే ఇటీవల కాలం లో ఎంపీ,ఎమ్మెల్యే లు నేవీ అధికారులతో కుమ్మక్కై ఏజెన్సీ లోనే నేవీ ఆయుధ డిపో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటన చేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నమన్నారు.ఇదిలా ఉంటే గురువారం జరిగిన బిజెపి నాయకుల సమావేశం లో ఏజెన్సీ ప్రాంతంలో ఆయుధ డిపోను ఏర్పాటు చేస్తే అభివృద్ధి జరుగుతుందని,ఉపాధి దొరుకుతుందని అనడం దారుణమని అన్నారు.గతం లో పోలవరం ప్రాజెక్టు, పోగొండ జలాశయం ముంపు నిర్వాసితులకు ఎమ్ న్యాయం జరిగిందని,ఎంతమంది కి ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు.మా గ్రామాల్లో నేవీ ఆయుధ డిపో ఏర్పాటు చేయనున్నట్లు ఇచ్చిన ప్రకటన ను వెనక్కి తీసుకోవాలని లేని పక్షం లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ఎంపీ పుట్ట మహేష్ కుమార్ కు ట్రస్ట్ బోర్డు ప్రమాణ స్వీకార ఆహ్వానం

ప్రజా భూమి పెదపాడు ప్రతినిధి



ఏలూరు జిల్లా పెదపాడు మండలం అప్పన్న వీడు గ్రామంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయినటువంటి అభయాంజనేయ స్వామి వారి ట్రస్ట్ బోర్డు ప్రమాణ స్వీకారం ఈనెల 29 సోమవారం నాడు జరగనుంది. అందుకుగాను ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ యాదవ్ కు అప్పన్న వీడు గ్రామ తెలుగుదేశం సీనియర్ నాయకులు వేమూరి శ్రీనివాసరావు, యువ నాయకులు బోయపాటి దీపు శుక్రవారం ఎంపీ పుట్టా మహేష్ కార్యాలయానికి వెళ్లి ట్రస్ట్ బోర్డు ప్రమాణ స్వీకార ఆహ్వాన పత్రికను అందించారు.

## ధ్యానలక్ష్మి అలంకరణలో భక్తులకు అమ్మవారు దర్శనం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం శ్రీదేవి భూదేవి సమేతఆమలకలక్ష్మినారాయణస్వామి దేవస్థానం జవహర్ నగర్ కాలనీ నందు శరన్నవరాత్రులు మహోత్సవాలు ఘనంగా నిర్వహించుచున్నారు ఈరోజు శుక్రవారం అమ్మవారు శ్రీ ధాన్యలక్ష్మి అలంకారంలో దర్శనమిస్తారు ఈరోజు ఉభయదారులుగా దొడ్డ సుబ్బలక్ష్మి గ్రూప్ సభ్యులు పాల్గొననున్నారు ఆలయ పూజారి కే రఘునాథ చార్యులు పూజా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం కమిటీ సభ్యులు డాక్టర్ డివి కృష్ణారెడ్డి గోళ్ళవరలక్ష్మి కందుల వేణుగోపాల్ రెడ్డి జి వెంకట్ రెడ్డి సిహెచ్ మల్లారెడ్డి ఎస్ యోగి రెడ్డి వై సత్యనారాయణ రెడ్డి పర్యవేక్షించారు ఉత్సవంలో అధిక సంఖ్యలో మహిళా సభ్యులు పాల్గొన్నారు మహిళా సభ్యులకు తాంబూలాలు లక్కీ దీప్ విజేతలకి బహుమతులని కమిటీ అధ్యక్షు రాలు గోళ్ళ వర లక్ష్మీ అందించారు అనంతరం తీర్థప్రసాదాలతో ఉత్సవం ముగిసింది ఈరోజు ప్రసాదపూల కైంకర్యాదాతలు తిరుమలరెడ్డి జానకి రామచంద్రారెడ్డి దంపతులు సమర్పించారు

## మహిళల ఆరోగ్యం కోసమే స్వస్త్ నారీ సశక్తి పరివార్ అభియాన్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మహిళల ఆరోగ్యం కోసమే స్వస్త్ నారీ సశక్తి పరివార్ అభియాన్ ప్రభుత్వం నిర్ణయించిందని తిప్పాయపాలెం పి హెచ్ సి డాక్టర్ రోహిత్ నాయక్ అన్నారు. మార్కాపురం మండలం దరిమడుగు పంచాయతీలో శుక్రవారం స్వస్త్ నారీ– సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కాపురం సొసైటీ బ్యాంక్ చైర్మన్ జవ్వాజి రామాంజులరెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి అందరూ కూడా వివిధ రకాల పరీక్షలు చేయించుకొని మందులు తీసుకోవడం జరిగిందని సుమారు 200 ఓపీలు వచ్చినట్లు తెలిపారు. డాక్టర్ రోహిత్ నాయక్ మాట్లాడుతూ స్థానికులకు వివిధ వైద్య పరీక్షలు క్యాన్సర్ పరీక్షలు, గర్భకోశ వ్యాధులు పరీక్షలు చేసి, మందులను పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి, ఆరోగ్య సమస్యలుంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ విజయలక్ష్మి, ఏ ఎన్ యం లు సరస్వతి మేరీ కుమారి , యం ఎల్ హెచ్ పి , ప్రవళిక హెచ్ సి సూపర్వైజర్ రూత్ మేరీ, వి ప్రదీప్ ప్రోగ్రాం మేనేజర్ ఎల్వి ప్రసాద్ వైద్యశాల సిబ్బంది ఐసిడిఎస్ సిబ్బంది వీరితో పాటు ఇడుపూరు, రాజుపాలెం, పి హెచ్ సి సిబ్బంది, ఆశ వర్కర్లు, అంగన్వాడి వర్కర్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సురక్షితప్రాంతంలోఉంటూఅవసరమైతే తప్ప బయటకు రావద్దు

**ప్రజలకు సూచనలు చేసినమండల తహసీల్దార్ చిరంజీవి**


ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మండల పరిసర ప్రాంతంలో వర్షం దంచి కొడుతుంది.వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఈ క్రమంలో మండలంలోని జమ్మనపల్లి లోతట్టు ప్రాంతంలో వరద నీరు రోడ్డుపై ప్రవహిస్తుంది. దీనితో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అవసర మైతే తప్ప ప్రజలు బయటకి రాకూడదని, ఆరుబయట ఉండరాదని, చెట్ల కింద ఉండకూడదని, సురక్షిత ప్రాంతంలో ఉండాలని, మండల తహసీల్దార్ చిరంజీవి ప్రజలను హెచ్చరిస్తున్నారు

## హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించినమాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మాజీ సీఎం వైయస్ జగన్ పై ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు అత్యంత దుర్మార్గం – ఏపీఐఐసీ మాజీ చైర్మన్ నెల్లూరు వైఎస్ఆర్ సీపీ పార్లమెంట్ పరిశీలకులు మాజీ ఎమ్మెల్యే జంకె అసెంబ్లీ వేదికగా మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి పై ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు అత్యంత దుర్మార్గమని ఏపీఐఐసీ మాజీ చైర్మన్ నెల్లూరు పార్లమెంట్ వైఎస్ఆర్ సీపీ పరిశీలకులు మాజీ ఎమ్మెల్యే జంకె ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో లేని మాజీ సీఎం వైయస్ జగన్ ని ఉద్దేశించి అమర్యాదకరంగా మాట్లాడటం సిగ్గుచేటని ఆ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు శుక్రవారం ఓకే ప్రకటన లో ఆయన తెలిపారు. వైయస్ జగన్ గురించి మాట్లాడే నైతిక హక్కు బాలకృష్ణకిలేదన్నారు. చిరంజీవి లేదా చంద్రబాబుతో విభేదాలుఉంటేవాళ్ళతోనే బాలకృష్ణ తేల్చుకోవాలి అంతే తప్ప వైయస్జగన్గురించి నోటికొచ్చినట్లు మాట్లాడటంసరికాదనిమండిపడ్డారు.అసెంబ్లీలో సభ్యసమాజం తల దించుకునేలా ఎమ్మెల్యే బాలకృష్ణ మాట్లాడారని, సభా మర్యాదలు పాటించకుండా ప్రజలకుఏమిసందేశం ఇవ్వాలనుకుంటున్నారని ప్రశ్నించారు.సభలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ తీరు చూశాక ఆయనకు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు చేయాలేమో అనిపించేలా దిగజారి మాట్లాడటం సరికాదన్నారు. సొంత ఇంటిలో కాల్పులు జరిపి మెంటల్ సర్టిఫికెట్ తెచ్చుకున్న సంగతి తెలుగు రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని, కావున మాజీ సీఎం జగన్ గురించి మాట్లాడేటప్పుడు నోరు అదుపులో ఉండాలని సూచించారు భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృత్తం అయితే తీవ్ర పరిణామాలు మీరు ఎదుర్కోవాల్సి వస్తుందని ఈ సందర్భంగా ఏపీఐఐసీ మాజీ చైర్మన్ నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి తీవ్రంగా హెచ్చరించారు.

## విమర్శలు మాని మెడికల్ కాలేజీ నిర్మాణంపై దృష్టి పెట్టండి

**వైసీపీ మైనారిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి. సయ్యద్ గౌస్ మొయిద్దిన్**

పజాభూమి మార్కాపురం

మార్కాపురం.వైసిపి ప్రభుత్వ హయాంలో పేదలకు ఉచిత వైద్యం అందించాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణానికి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చొరవ చూపి మార్కాపురం నియోజకవర్గం రాయవరం గ్రామం నందు 80 శాతం పైగా నిర్మించిన మెడికల్ కళాశాలను స్థానిక కూటమి నాయకులు సందర్శించి,వైసీపీ ప్రభుత్వం లో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ ప్రాంత ప్రజలను తీవ్రంగా మోసగించారని,మెడికల్ కాలేజీ నిర్మాణం తుది దశలలోనే ఉందని కూటమి నాయకులు చేసిన వ్యాఖ్యలను వైసిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ శుక్రవారం న ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు..ఈ సందర్భంగా సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పిపిపి విధానంతో మెడికల్ కళాశాలల ను ప్రైవేటీకరణ




చేస్తే కార్పొరేట్ యాజమాన్యాలు పేదల రక్తాన్ని జలగల్లా పీక్కు తింటారని అన్నారు..కూటమి నాయకులు కమిషన్ల కోసం మెడికల్ కళాశాల ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేసి, పేదలకు ఉచిత వైద్యం అందనివ్వకుండా వైద్యమో! రామచంద్ర అనే విధంగా కూటమి నాయకులు చేస్తున్నారని తెలిపారు..ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న ఒక్క శాతం పనులు కూడా చేపట్టలేదని ఎద్దేవా చేశారు.. ప్రభుత్వానికి పేద ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వమే మెడికల్ కళాశాల నిర్మాణం చేయాలని ఆయన సూచించారు..కూటమి నాయకులు రాజకీయ విమర్శలు మాని మెడికల్ కళాశాల పూర్తి చేయడంపై దృష్టి పెడితే పేద ప్రజలకు మేలు చేసిన వారు అవుతారనిఆయనతెలిపారు..అభివృద్ధి సంక్షేమం పై కాకుండా ప్రతిపక్షాలను విమర్శించేదే!పనిగాపెట్టుకున్నారని తెలిపారుఏపీలో వైసిపి ఐదేళ్లు పాలిస్తే రెండేళ్లకు పైగా కరోనాఎఫెక్ట్తోనసాగిందని,అయినా దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేశారని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ గుర్తు చేశారు.

## రాష్ట్ర అసెంబ్లీకి తాగిన" కోట" ఎస్టి నాయకుల సమస్య!

### తక్షణం ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వడానికి శాసనసభ ద్వారా జీవో ఇవ్వాలి!

### శాసనసభలు నినదించిన చింతలపూడి శాసనసభ్యులు రోషన్ కుమార్

ప్రజాభూమి, కామవరపు కోట



నాయక కులస్తులకు ఎస్టీ సర్టిఫికెట్ జారీ చేయాలని అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసిన చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్. ఏళ్ల తరబడి నివసిస్తూ జీవనోపాధి సాగిస్తున్న నాయకులను వేధించడం సబబు కాదని ఆయన సబు దృష్టికి తీసుకొచ్చారు.

మైదాన ప్రాంతంలో నివసించే నాయక కులస్తులకు ఎస్టీ సర్టిఫికెట్లు ఇచ్చే విషయంలో ఉన్న ప్రతి స్తంభన తొలగించాలని శాసనసభ్యులు శుక్రవారం శాసనసభలో ప్రస్తావించారు. పూర్వం నుండి ఇస్తున్నారు. 2014 – 19 సం మధ్యలో నాయక కులస్తులు ఎస్టీలుగా గుర్తించి సర్టిఫికెట్లు జారీ చేశారని గత వైసిపి పాలనలో సర్టిఫికెట్లు జారీ నిలిపి వేయడంతో వీరు ఎస్టీలుగా పొందాల్సిన రాయితీలు , విద్య మరియు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ విషయమై సమగ్ర పరిశీలన చేసి మైదాన ప్రాంతంలో ఉన్న నాయక కులస్తులకు తక్షణం ఎస్టీ సర్టిఫికెట్లు జారీ చేయాలని కోరుతూ విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. నియోజవర్గంలోని కామవరపుకోట మండలంలోనే 1500 మందికీ పైగా లబ్ది పొందుతారని ఆయన పేర్కొన్నారు. దాంతో నాయక కులస్తుల నుండి హర్షాతీరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

## కొనసాగుతున్న ఎస్టి నాయకులు రిలే నిరాహార దీక్షలు

### రోజురోజుకి పెరుగుతున్న వివిధ సంఘాల మద్దతు

ప్రజాభూమి, కామవరపుకోట



కామవరపుకోటలో నాయక ఎస్టి కులస్తులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలో ఐదో రోజు జరిగిన కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట సుధీర్ బాబు , నక్కలపూడి గంగాధర్ రావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కామవరపుకోట కమిటీ చైర్మన్ బొబ్బిలి డాను దివాకర్ బాబు, మల్లి కాంతారావు, సోమనాథం ఏజెన్సీ నాయకులైనటువంటి జయవరపు దుర్గారావు , రావుల వెంకటేశ్వరరావు వచ్చి నాయకులకు న్యాయం చేయాలని మద్దతు గా నిలిచారు . చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ నాయక కులస్తుల గురించి న్యాయం చేయాలని అసెంబ్లీలో మాట్లాడినందుకు కొమరంభీం నాయక కులస్తుల తరఫున మాట్లాడినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. మాకు ఈ సమస్య తీరేంతవరకు కృషి చేయవలసిందిగా కోరుతున్నారు . మాకు సర్టిఫికెట్లు వచ్చేంతవరకు ఈ రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని లు కొమరం భీమ్ సంఘం తెలిపారు . నేటి రిలే నిరాహార దీక్షలో మహిళలు, విద్యార్థినీ విద్యార్థులు, వివిధ సంఘాల నాయకులు మద్దతు తెలిపిన వారిలో ఉన్నారు.

## అర్హులైన వారికి తల్లికి వందనం అందేలా చర్యలు తీసుకోవాలి

### - ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



రేపటి పౌరులైన తమ పిల్లలను బాధ్యాతాయుతంగా, ఉన్నతంగా తీర్చిదిద్దుతోన్న తల్లులకు కూటమి ప్రభుత్వం సెల్యూట్ చేస్తోందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అభిప్రాయపడ్డారు. శుక్రవారం ఏపి శాసన సభా సమావేశాల్లో పాల్గొన్న ఆయన జీరో అవర్‌లో తల్లికి వందనం పథకానికి సంబంధించి ఒక ప్రతిపాదనను స్పీకర్ ముందు ఉంచారు. కొందరు తల్లుల ఆధార్‌కు రెండుమూడు విద్యుత్ మీటర్లు ఉన్నట్లుగా తప్పుగా లింక్ చేయడంతో పాటూ, కొందరికి స్థలాలు లేకున్నా ఉన్నట్లుగా లింక్ చేయడంతో అర్హత కలిగిన తల్లులు అర్హత కోల్పోవాల్సి వచ్చిందని చెప్పారు. దీనిపై అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షించి సచివాలయంలో ఆధార్ రీ – సీడింగ్ చేయించేందుకు చర్యలు తీసుకున్నట్లు ఆయన చెప్పారు. ఈ ఏడాది కాకున్నా వచ్చే ఏడాదినాటికైనా అర్హులకు తల్లికి వందనం పథకాన్ని వర్తింపచేయాలనీ సంబంధిత శాఖామంత్రిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి కోరారు. కాగా, ప్రతినిత్యం తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించే ప్రజాదర్బారుకు కొందరు తల్లులు ఆయన్ని ఇదేఅంశంపై కలిసి వినతులను అందించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.

## నిర్వాసితుల కోసం మైదాన ప్రాంత అడవులను సేకరించాలి

### ఆదివాసి ఐక్య కార్యాచరణ సంఘం డిమాండ్

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల కోసం జీలుగుమిల్లి, బుట్టాయగూడెం మండలాల్లో చేస్తున్న భూసేకరణను నిలుపుదల చేయాలని ఆదివాసి ఐక్య కార్యాచరణ సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు బుట్టాయగూడెం తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించి, తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జేఏసీ నేతలు మాట్లాడుతూ బుట్టాయిగూడెం జీలుగుమిల్లి మండలాల్లో భూ సేకరణను నిలుపుదల చేసి, మైదాన ప్రాంత అడవులను నిర్వాసితుల కోసం సేకరించాలని కోరారు. ఏలూరు జిల్లా షెడ్యూల్ ప్రాంతంలో ఇప్పటికే వివాదాలలో ఉన్న వేల ఎకరాలను సేకరించి నిర్వాసితులకు కేటాయించడం వలన స్థానిక ఆదివాసీలతో వివాదాలు చెలరేగుతున్నాయన్నారు. భూ సేకరణ పేరుతో ప్రభుత్వ సొమ్మును దోచుకోవడానికి అధికారులు ప్రజాప్రతినిధులు దళారులు పడుతున్న తాపత్రయంగా విమర్శించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ , ఏలూరు జిల్లాల లోని షెడ్యూల్ ప్రాంతానికి అనుకొని ఉన్న మైదాన ప్రాంతాలైన కొయ్యలగూడెం గోపాలపురం చింతలపూడి నల్లజర్ల గోకవరం మొదలగు మండలాలలోని అడవులను సేకరించి పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు కేటాయించి, ఆ ప్రాంతాలను షెడ్యూల్డ్ ప్రాంతంగా గుర్తించాలని డిమాండ్ చేశారు. జీలుగుమిల్లి బుట్టాయిగూడెం మండలాల్లో పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు పునరావాసం పోగొండ రిజర్వాయర్, జల్లేరు జలాశయం, చింతలపూడి ఎత్తిపోతల పథకం, వన్యమృగాల అభయారణ్యం, 366 బీబీ జాతీయ రహదారి, తదితర ప్రాజెక్టుల వల్ల ఈ రెండు మండలాల్లో జన సాంద్రత పెరిగి ఉద్యోగ అవకాశాలు, ఉపాధి లేకపోవడం వలన ఆదివాసీలకు తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. గ్రామసభలు వ్యతిరేకించినప్పటికీ జీలుగుమిల్లి మండలంలో ఆయుధ నిల్వ డిపోను నిర్మించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ఐక్య కార్యాచరణ సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏలూరు అభివృద్దే ధ్యేయం: ఎంపీ పుట్టా మహేష్ కుమార్

### క్యాంప్ కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్. మీడియాతో మాట్లాడిన ఎంపి

ప్రజాభూమి ఏలూరు ప్రతినిది



ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ, జిల్లా అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఏలూరులోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ప్రజల నుండి వచ్చిన వినతులు స్వీకరించారు. సమస్యల తక్షణ పరిష్కారం కోసం అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. CMRF చెక్కుల పంపిణీ: 37 మందికి 17.5 లక్షలు విలువైన CMRF చెక్కులను అందించిన ఎంపీ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ?బాదంపూడి ఎస్సీ కాలనీ గ్రామస్థులు ఎంపీను కలిసి ప్రతిపాదిత రైల్వే గేట్ వల్ల పేదల ఇళ్ళు కోల్పోతున్న పరిస్థితిని ఎంపీ కి వివరించారు. దీనిపై స్పందించిన ఎంపీ రైల్వే అధికారులతో చర్చించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు.

జీలుగుమిల్లి వద్ద నేవీ ఆయుధాగారం ఏర్పాటు జిల్లాకు వరం వంటిదని, ఈ ప్రాజెక్టు వల్ల పోలవరం నియోజకవర్గంతో పాటు ఏలూరు జిల్లాకు కూడా పేరు వస్తుందన్నారు. గిరిజనులు ఎక్కువగా ఉండే వెనుకబడ్డ పోలవరం ప్రాంతం కూడా పట్టణాలతో సమంగా అభివృద్ధి చెందాలని, అక్కడి యువతకు ఉపాధి అవకాశాలు లభించాలనే ఉద్దేశంతోనే జీలుగుమిల్లి ప్రాంతంలో ఈ డిపో పెట్టాలని నిర్ణయించామన్నారు. అపోహలతో అభివృద్ధి కార్యక్రమాలకు ఎవరూ అడ్డుపడొద్దని విజ్ఞప్తి చేస్తున్నామని, గిరిజనులకు కూడా విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు లభించాలనేదే మా ధ్యేయం అని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. ఏలూరు జిల్లా అభివృద్ధి కార్యక్రమాలపై ఇప్పుడు రాష్ట్రమంతా చర్చించే పరిస్థితి వచ్చిందన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఎన్ డి ఎ ప్రభుత్వం రాష్ట్ర సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తోందన్నారు. ఢిల్లీ లో కేంద్ర మంత్రులతో మాట్లాడి పొగాకు, పామాయిల్ రైతులకు మంచి గిట్టుబాటు ధర లభించేట్ల చేయడంతో రైతులు కూడా సంతోషంగా ఉన్నారని ఎంపీ చెప్పారు. ఏలూరు పార్లమెంట్ పరిధిలో 13 ఆర్వోబీలకు అనుమతులు వచ్చాయి. త్వరలో పనులు ప్రారంభం అవుతాయి. రైల్వే గేట్ల వద్ద ప్రజల కష్టాలకు తెరపడనుందన్నారు. ఈ వర్షాకాలం తర్వాత రోడ్ల పనులపై దృష్టిసారిస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పోలవరం ప్రాజెక్ట్ పనులు లేటు అవ్వటంతోపాటు, ప్రాజెక్ట్ వ్యయం పెరిగిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా పర్యవేక్షిస్తున్నారని, ఎన్ని ఇబ్బందులు వచ్చినా 2027 కి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని ఎం పి స్పష్టం చేశారు

## శ్రీశ్రీశ్రీ దేవీ శరన్నవరాత్రులు మహోత్సవముల సందర్భంగా ఏలూరులో విశేష పూజలు..

- 5 వ రోజు శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకారంలో శ్రీ మహిషాసుర మర్ధిని అమ్మవారు..
- ప్రత్యేక పూజలు నిర్వహించిన రెడ్డి అప్పల నాయుడు దంపతులు..

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



శ్రీశ్రీశ్రీ దేవీ శరన్నవరాత్రుల మహోత్సవాలను పురస్కరించుకుని ఏలూరు నగరంలోని శ్రీ గంగా పార్వతీ దేవి సమేత శ్రీ జరాహరేశ్వర స్వామి వారి దేవస్థానం, మహిషాసుర మర్ధిని అమ్మవారి దేవస్థానం లో శుక్రవారం విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవీ శరన్నవరాత్రుల మహోత్సవములో భాగంగా 5 వ రోజు శ్రీ మహాలక్ష్మీ దేవి అవతారంలో మహిషాసుర మర్ధిని అమ్మవారిని అలంకరించారు. ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి రెడ్డి అప్పలనాయుడు తన సతీమణి రెడ్డి అనురాధతో కలిసి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పరిసరాలు వేదఘోషలతో మార్మోగగా, అమ్మవార్లకు నైవేద్యాలు, అర్చనలు, హారతులు సమర్పించారు. ప్రధాన అర్చకులు ఘంటసాల జయేంద్ర శర్మ వీరికి ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక అతిథిగా హాజరైన రెడ్డి అప్పలనాయుడు దంపతులు అమ్మవారిని దర్శించుకుని కైంకర్యాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏలూరు దక్షిణపు వీధిలోని పోణంగి రోడ్డులో ఉన్న శ్రీ గంగా పార్వతీ దేవి సమేత శ్రీ జరాపహరేశ్వర స్వామి ఆలయంలో కొలువై ఉన్న శ్రీ మహిషాసుర మర్ధిని అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నాము. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి పెన్మెత్స వెంకట కృష్ణంరాజు, స్థానిక నాయకులు చింత దుర్గేష్, నూకల సాయి వెంకట వరప్రసాద్, బోండా రాము నాయుడు, యడ్లపల్లి మమతా, పావని పాల్గొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు అమ్మవారి ప్రసాద వితరణ చేశారు.

## జిల్లాలో ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేసేలా అధికారులు ప్రోత్సహించాలి.

### రైతులు భాగస్వామ్యంతోనే పకృతి వ్యవసాయాన్ని విస్తరింప చేయాలి. జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.



జిల్లా కలెక్టరేటు గౌతమి సమావేశ మందిరంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగు ( ఏపిసియన్ యఫ్ ) ప్రకృతి వ్యవసాయంపై జాతీయ లక్ష్యం జిల్లాస్థాయి కన్వర్జెన్స్ సమావేశం, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన నిర్వహించారు. జిల్లాలో 2022– 23 లో 47,639 మంది రైతులు 50,487 ఏకరాలు, 2023–24 లో 53,664 మంది రైతులు 59,784 ఏకరాలు, 2024–25 లో 54,696 మంది రైతులు 54,817 ఏకరాలు, 2025–26 లో 59,325 మంది రైతులు 58,112 ఏకరాలు జిల్లాలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారని జిల్లా ప్రాజెక్టు మేనేజరు ( పకృతి వ్యవసాయం), జిల్లా కలెక్టరుకు వివరించారు. జిల్లా కలెక్టరు స్పందిస్తూ 2024– 25 సాగు తగ్గటంపై అసహనం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో మరింత విస్తీర్ణంలో ప్రకృతి వ్యవసాయం సాగు పెరిగే విధంగా లక్ష్యాలను నిర్దేశించుకుని లక్ష్యసాధన చేయాలనీ ఆదేశించారు. జిల్లా సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రకృతి వ్యవసాయంలో ఏలూరు జిల్లాను మొదటి లేక రెండవ స్థానంలో నిలిచేలా విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహించి మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. జిల్లాలో పకృతి వ్యవసాయం ఏలా జరుగుతున్నాయో క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేపడతానని, అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ లక్ష్యాలను అధిగమించాలని అన్నారు. జిల్లాలో 58 వేల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం సాగుచేస్తున్నారని తెలిపారు. డిపియం మరియు పకృతి వ్యవసాయ సహాయకులు మొత్తం ఏడు మంది 2026 సెప్టెంబరు ఖరీఫ్ నాటికి ఏడు గ్రామాలను పకృతి వ్యవసాయ గ్రామాలుగా ప్రకటించాలని, మిగతా గ్రామాల రైతులకు స్ఫూర్తి, జిల్లా పకృతి వ్యవసాయ ప్రగతి మరింత మెరుగు పడుతుందని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ జెడి షేక్.హబీబ్ భాషా, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కె.సంతోష్, డిఆర్డిఏ పిడి ఆర్.విజయరాజు, డియంఐవో యస్.రామ్మోహన్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.బి.ప్రసాద రావు, జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజరు బి.వెంకటేష్, డాట్ శాస్త్రవేత్త డా.కె.ఫణికుమార్, రైతులు, ప్రకృతి వ్యవసాయ సహాయకులు, సంబంధిత శాఖల సిబ్బంది, పాల్గొన్నారు.

## చల్ల చింతలపూడిలో స్వస్తి నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం

ప్రజా భూమి దెందులూరు ప్రతినిధి:



మహిళల ఆరోగ్య పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం స్వస్తి నారీ స్వశక్తి పరివార్ అభియాన్ పథకం ద్వారా ప్రభుత్వం మహిళలకు వచ్చే క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల శిబిరాన్ని ప్రవేశపెట్టిందని మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి నాగన్న బోయిన సత్యనారాయణ, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేమనరాము గౌడ్, టిడిపి సీనియర్ నాయకులు సీతంపేట సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు యలమర్తి శ్రీనుబాబు, కమ్మశివరామకృష్ణ, మండల బిజెపి అధ్యక్షురాలు చీకటి లక్ష్మీ ప్రసన్న, అన్నారు. శుక్రవారం దెందులూరు మండలం చల్ల చింతలపూడి గ్రామ సచివాలయం వద్ద వైద్య శాఖ అధికారుల ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుసులూరి ప్రసాద్, మాజీ సర్పంచ్ ముమ్మడి మోహనరావు మోదుమూడి రాంబాబు, బిజెపి నాయకుడు చీకటి ప్రభు చౌదరి, పుసులూరి యుగంధర్, మోదుగు మూడి పండు, టిడిపి జనసేన భాజపా కూటమి నాయకుల ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్ల చింతలపూడి పంచాయతీ కార్యదర్శి గిరిజారాణి నాయకులతో కలిసి సచివాలయ ఆవరణలో మొక్కలు నాటారు.

## డిగ్రీ కళాశాలలోఘనంగా “ఫ్రెషర్స్ డే”



ప్రజాభూమి, కామవరపుకోట

స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేడు ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న బిఎ, బీకాం, బీఎస్సీ విద్యార్థులంతా కలిసి ఈ విద్యా సంవత్సరం కళాశాలలో చేరిన నూతన విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ ఫ్రెషర్స్ డే వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు కళాశాల విశిష్టత మరియు విద్యార్థులు సాధించిన ప్రగతి వివరించడంతో పాటు విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తు లక్ష్య సాధన కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆడమిల్లి సర్పంచ్ జి కేశవరావు ప్రసంగిస్తూ విద్యార్థులు చదువుతో పాటు అన్నీ రంగాలలో రాణించాలని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు , వైస్ ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు, ఐ.క్యూ.ఎ.సి కో ఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావు, ఇందిరా కుమారి, ఎం ఉషారాణి, ధారావతు మల్లేష్, బి రాజు, మరియు ఆఫీస్ సిబ్బందితో పాటు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో పూజలు అందుకున్న అమ్మవారు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



దేవీ నవరాత్రుల సందర్భంగా జీలుగుమిల్లి మండలంలోని స్వర్ణ వారి గూడెం పంచాయతీలో గల పాములు వారి గూడెం లోని రామాలయం వద్ద అమ్మవారి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి . అక్టోబర్ రెండో తేదీ వరకు కు దేవీ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహకులు చెప్పారు. ఐదవరోజు శ్రీ శ్రీ శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో అమ్మవారికి కలగాలి కృష్ణ భానుమతి దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహింప చేశారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. ఉదయం సాయంత్రం మహిళా భక్తుల ఆధ్వర్యంలో దేవి స్తోత్రాలు, లలిత సహస్ర పట్టిస్తున్నారు. సాయంత్రం ప్రత్యేక పూజలు భజన కాలక్షేపం, అనంతరం తీర్థప్రసాదాలు భక్తులకు అందజేస్తున్నారు.

## లలితా పీఠంలో మహాలక్ష్మి దేవికీ అమ్మవారికీ పూజలు



ప్రజాభూమి, కామవరపుకోట

లలితాశ్రీపీఠనందు ఈరోజు అమ్మవారు మహాలక్ష్మీదేవిగా పూజలు అందుకున్నారు. ప్రాతఃకాలమున శ్రీచక్రరాజమునకు గోక్షీరాభిషేకం కుంకుమార్చన పూజలు జరిగాయి. అనంతరం సుదర్శనం. దుర్గబాబు లక్ష్మీ దేవీ విశిష్టత గురించి తెలియజేసారు. తదుపరి అందరూ సౌభాగ్యాన్ని, లక్ష్మీ కటాక్షాన్ని పొందాలి అని సంకల్పంతో లలితాశ్రీపీఠం దర్బార్ నందు వందలాది సుహాసినీలచే సామూహిక లక్షకుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. యజమానులకు, భక్తులకు మహదాశీర్వచనం చేసి తీర్థప్రసాద వితరణ, అన్నప్రసాద వితరణ చేసారు.

## దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా కలశ గ్రామోత్సవం

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



స్థానిక త్రిశక్తిపీఠంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా కలశ గ్రామోత్సవం నిర్వహించారు. దసరా మహోత్సవాల ఐదవ రోజు శుక్రవారం సందర్భంగా అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ అర్చకుడు ఉడతా ఉమామహేశ్వరరావు అమ్మవారికి పుష్పాలంకరణ, ప్రాతఃకాల నిత్యార్చన జరిపించారు. అనంతరం పైడేటి శ్రీనివాసరావు దంపతులు అమ్మవారికి నూతన వస్త్ర బహూకరణ, ప్రత్యేక పూజలు జరిపించారు. మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేదమంత్రోచ్చారణల మధ్య కలశ ధారణ చేసి, గ్రామంలోని వివిధ ఆలయాలను సందర్శిస్తూ గ్రామోత్సవం నిర్వహించారు. ఉదయం సాయంత్రం కుంకుమ పూజలు లలితా సహస్రనామ పారాయణం, లక్ష్మీ అష్టోత్తర శతనామావళి, కనకధారా స్తోత్రం పఠనం చేశారు. గ్రామోత్సవం సందర్భంగా భక్తులకు స్థానిక కిరాణా వ్యాపారి పర కోటి బ్రహ్మయ్య, సునీత దంపతులు, చోడిశెట్టి పద్మ అల్పాహారం వితరణ చేశారు. ఆలయ కమిటీ భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. భక్తులు పాల్గొన్నారు.

## దెందులూరు రెవెన్యూ ఆర్ ఐ గా ఆదిత్య

ప్రజాభూమి దెందులూరు ప్రతినిధి:



దెందులూరు మండలం రెవెన్యూ ఆర్‌ఐగా బి, ఆదిత్య ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం దెందులూరు ఆర్‌ఐ గా పనిచేస్తున్న హేమ మాలిని ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బదిలీపై ఆర్ ఐ గా వెళ్లారు. ఈ సందర్భంగా దెందులూరు నూతన రెవెన్యూ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు చేపట్టిన బి ఆదిత్య మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి, గ్రామ రెవెన్యూ అధికారులు ప్రజా సమస్యపై వేగవంతంగా పనిచేసే విధంగా కృషి చేస్తానని అన్నారు.

## వలసపాకల ఆర్ అండ్ బి రోడ్డు ఆక్రమణలు పై సర్వే చేస్తున్న ఆ శాఖ



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

జూన్ నెలలో కాకినాడ గానుగ చెట్టు రోడ్ నెంబర్ 6 మెయిన్ రోడ్డు నుండి వలస పాకల రామాలయం వరకు ఆర్ అండ్ బి రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలపై జూన్ నెలలో తూరంగి మాజీ ఎంపీటీసీ పితాని వెంకట రాము కాకినాడ జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయగా ఇప్పటికి అనగా శుక్రవారం ఉదయం ఆర్ అండ్ బి సిబ్బంది, సర్వే సిబ్బంది ఆధ్వర్యంలో రహదారికి ఇరువైపులా ఆక్రమణలను గుర్తించి నివేదిక ఇస్తామని అనంతరం పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో ఆక్రమణల తొలగింపు చేస్తారని దానికి మా వంతు సహాయం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో జరిగిన సర్వే ని జిల్లా ఉన్నతాధికారులకు తమ నివేదిక అందచేస్తామని చెప్పారు .

## పెద్దనాపల్లి లో స్వస్త్ నారి సశక్త్ పరివార్

### అందరికీ ఆరోగ్యం అదే కూటమి ప్రభుత్వ లక్ష్యం కూటమి శ్రేణులు వెల్లడి...



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడం కూటమి ప్రభుత్వం లక్ష్యమని కూటమి శ్రేణులు శుక్రవారం అన్నారు. ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి సూచనలతో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభయాన్, కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో గ్రామ ప్రజలకు పలు రకాల ఉచిత వైద్య పరీక్షలు అందించారు. ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాల కోసం కూటమి ప్రభుత్వం ఈ కార్యక్రమము ఏర్పాటు చేశారని తెలిపారు. మహిళలలుకు స్క్రీనింగ్, రక్తపోటు, మధుమ్యాహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, మొదలగు వ్యాధులకు డాక్టర్ బి రాంబాబు నాయక్, కె స్నేహాల్ నిర్ధారణ పరీక్షలు చేపట్టారు. అవసరమగు మందులను రోగులకుఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాయకులు సుంకర సత్యనారాయణ, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ శెట్టి చిన్న, బుద్ధ ఈశ్వరరావు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, హెల్త్ సూపర్వైజర్ కే దైవ కృప, హెల్త్ అసిస్టెంట్లు, ఎం ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్వాడీ కార్యకర్తలు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.


## పి హెచ్ సి ప్రభుత్వ ఆసుపత్రి స్వస్తినారి సశక్త్ కార్యక్రమంలో పాల్గొన్న మర్రెడ్డి శ్రీనివాస్



ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు టౌన్ రైల్వే స్టేషన్ రోడ్ కోకిలవాణి హాస్పిటల్ దగ్గర పీ. హెచ్.సి ప్రభుత్వ ఆసుపత్రి లో స్వస్తినారి సశక్త్ పరివార అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాల కోసం వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి గర్భిణీ స్త్రీలకు క్యాన్సర్ అనారోగ్యం సమస్యలు సతమతమవుతున్న రోగాలను గుర్తించి వైద్య సేవలు అందించడం ముఖ్య ఉద్దేశం కేంద్ర ప్రభుత్వం ఏర్పడింది ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ నర్సులు అంగన్వాడీలు సిబ్బంది సచివాలయం సిబ్బంది, జనసేన నాయకులు, జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు

## ఏ పీ ఆర్ డి సి డైరెక్టర్ వెన్నా శివని సన్మానించిన కత్తిపూడి టిడిపి నాయకులు



ప్రజాభూమి శంఖవరం

ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సహకారంతో శంఖవరం మండలం కత్తిపూడి గ్రామానికి చెందిన వెన్నా శివ ఇటీవల రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన సందర్భంగా వెన్నా శివని కత్తిపూడి టిడిపి పార్టీ ఆఫీసులో కత్తిపూడి గ్రామానికి చెందిన గాబు మరియు నాయుడు కుటుంబాలకు చెందిన టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షుడిగా, క్లస్టర్ ఇంఛార్జిగా ఆయన అందించిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కత్తిపూడి సొసైటీ చైర్మన్ గాబు కృష్ణమూర్తి, ప్రత్తిపాడు మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయుడు సూరిబాబు, శంఖవరం మండల తెలుగు యువత అధ్యక్షులు గాబు శివ, గాబు సూర్యారావు, గాబు ఈశ్వరరావు, ఓరుగంటి పెద్ద కాపు, నాయుడు ఈశ్వరరావు, కత్తిపూడి జడ్పీ హైస్కూల్ మాజీ చైర్మన్ నాయుడు బుజ్జి, రౌతు శివ, ఓరుగంటి శివ, గాబు రాజు, గాబు సతీష్, గాబు కృష్ణ, గాబు స్వామి తదితరులు పాల్గొన్నారు

## నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

- అసెంబ్లీలోనే క్షమాపణ చెప్పాలి
- మాజీ మంత్రి, మాజీ పార్లమెంటు సభ్యులుతోటనర సంహం

ప్రజాభూమి. ప్రతినిది. జగ్గంపేట.




కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ సి పార్టీ ఇన్చార్జి, తోట నరసింహం డిమాండ్ చేసారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో రెండు రోజుల క్రితం హిందూపురం కూటమి ఎమ్మెల్యే, నందమూరి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలను, జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, తోట నరసింహం తీవ్రంగా ఖండించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసి, రాష్ట్ర ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న వ్యక్తి, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి . ఆయనను కించపరిచే విధంగా, అసెంబ్లీలో మాట్లాడడం తగదని అన్నారు. అసెంబ్లీలో మాట్లాడిన తీరుపై ఖండిస్తూ, అసెంబ్లీలోనే క్షమాపణ చెప్పాలని, మాజీ మంత్రి తోట నరసింహం డిమాండ్ చేశారు.

## మళ్లీ పెరుగుతున్న గోదావరి

- మొదటి ప్రమాద హెచ్చరికను దాటి ప్రవహిస్తున్న గోదావరి
- భయాందోళనకు గురి అవుతున్న మండల ప్రజలు
- లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరికలు.

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



ఎగువప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలు మండలం వద్ద గోదావరి నది మళ్లీ ఉగ్రరూపం దాల్చి పొంగి ప్రవహిస్తుంది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు భద్రాచలం వద్ద శుక్రవారం నాటికి 43.90 అడుగులకు చేరుకొని మొదటి ప్రమాద హెచ్చరికను దాటి ప్రవహిస్తుంది. అదేవిధంగా మండలం వద్ద పొంగి ప్రవహిస్తున్న గోదావరి శుక్రవారం నాటికి 16.95 మీటర్ల చేరుకొని మొదటి ప్రమాద హెచ్చరికను దాటి ప్రవహిస్తుంది. పెరుగుతున్న వరద ఉధృతి వల్ల మండలంలోని తుష్టివారిగూడెం టూ అడవి వెంకన్న గూడెం, చింతరేవుపల్లి టూ కన్నాయి గూడెం, రామవరం టూ రామవరపు పాడు, పోచవరం టూ ఇప్పూరూ గ్రామాల మధ్య వరద ఉధృతి రోడ్లపై నుంచి పొంగి ప్రవహిస్తుంది. దీంతో దాదాపు 30 గ్రామాలకు మండల కేంద్రానికి రాకపోకలు స్తంభించాయి. పెరుగుతున్న వరద ఉధృతి శనివారం నాటికి రెండోవ ప్రమాద హెచ్చరికను చేరుకోవచ్చునని విశ్లేషకుల అంచనా. చీటికి మాటికి పదే పేద గోదావరి ఉగ్రరూపం దాల్చి పెరుగుతున్న వరదల వల్ల మండలంలోని లోతట్టు గ్రామాల ప్రజలు, అలాగే మండల గిరిజన గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురియవుతున్నారు. ముఖ్యంగా లోతట్టు గ్రామాల ప్రజల బాధలు వర్ణనాతీతం, పదే పదే గోదావరి రావటం ముఠాముల్లె సర్దుకొని పునరావాసానికి వెళ్లటం రావటం జరిగింది. ఇప్పుడు మళ్ళీ పెరుగుతున్న గోదావరి వరదను చూసి మళ్ళీ పునరావాసానికి తరలి వెళ్ళటానికి సిద్ధమవుతూ లోతట్టు గ్రామాల ప్రజలు భయం గుప్పిట్లో మగ్గుతున్నారు. పెరుగుతున్న వరద ఉధృతి శనివారం నాటికి మరింత పెరిగే అవకాశం ఉన్నదని, లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.





## జిఎస్టి ప్రయోజనాలపై నెల రోజులు పాటు ప్రచార అవగాహన నిర్వహించాలి: కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజా భూమి అమలాపురం ప్రతినిధి



కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వస్తు సేవల పన్ను తగ్గింపు జిఎస్టి 2.0 ప్రయోజనాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు నెల రోజుల పాటు అనగా దసరా నుండి దీపావళి వరకూ ప్రత్యేక ప్రచార అవగాహన నిర్వ హించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు శుక్రవారం అమరావతి నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి. జిఎస్టి 2.0 ప్రయోజనాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిం చాలని జిల్లా కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈనెల 22 నుండి అమలు లోకి వచ్చిన జిఎస్టి 2.0 ప్రయోజనాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు దసరా నుండి దీపావళి వరకు నెలరోజుల పాటు ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వ హించాలన్నారు కావున వివిధ జిల్లాస్థాయి అధికా రుల నుండి క్షేత్రస్థాయి వరకూ ఈకార్యక్ర మాన్ని తీసుకు వెళ్ళి విజయవం తంగా నిర్వహించేందుకు వీలుగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు జిఎస్టి 2.0 వల్ల రాష్ట్రానికి నష్టం వాటిల్లుతున్నప్పటికీ ప్రజలకు ఆమేరకు లబ్ధి చేకూరుతున్న నేపధ్యంలో ప్రభుత్వం దీనిని స్వాగతించడం జరిగిందన్నారు. జిఎస్టి 2.0 ద్వారా ఏవిధంగా లబ్ది కలుగుతుందనే దానిపై ప్రజలకు విస్తృతం గా తెలియ జేసి వారిలో పూర్తి అవగాహన కల్పించేందుకు నెలరోజుల పాటు దీపావళి ముందు రోజైన అక్టోబరు 19వ తేదీ వరకూ ఈ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిం చనున్నట్లు తెలిపారు అన్ని గ్రామాలు, పట్టణాలు, మండ ల,అసెంబ్లీ నియోజక వర్గ, జిల్లా కేంద్రం లో వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహించా లన్నారు. ఈనెల 25 నుండి 29 వరకూ ఇంటింటికీ జిఎస్టి ఫలాలు పేరిట ప్రచార కార్యక్రమంలో భాగంగా సామాన్య ప్రజలకు కలిగే లబ్దిపై అవగాహన కార్యక్రమం నిర్వ హించడం జరుగు తుందని తెలిపారు. అదే విధంగా సెప్టెంబరు 30 నుండి అక్టోబరు 6 వరకూ వ్యవసాయం మరియు ఇతర వృత్తులవారికి అవగాహన కల్పించడం జరుగుతుంద న్నారు. అక్టోబరు 7నుండి 13 వరకూ మానవ వనరుల అభివృద్ధి మరియు డిజిట ల్ సాంకేతికకు సంబంధించి విద్య,జీవిత బీమా, ఆరోగ్య బీమా,ఎలక్ట్రానిక్స్, ఎంట్రప్రె న్యూర్ షిప్పు,ఇ- కామర్స్ అండ్ గిగ్ ఎకానమీకి సం బంధించిన అవగాహన కార్యక్రమాలు జరుగుతాయ ని తెలిపారు. అక్టోబరు 14 నుండి 18 వరకూ వికాస్ విస్వాస్ నమ్మకమైన అభివృద్ధికి సంబంధించి కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరగుతుందన్నారు. దీపావళి పర్వదినానికి ముందు రోజైన అక్టోబరు 19వ తేదీన నెలరోజుల కార్యక్రమం ముగింపు కార్యక్రమా న్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించ డం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి, డిఆర్ఓ కె మాధవి పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలు కాదు పేదల పేరిట జరిగిన దోపిడి

- రాష్ట్ర అసెంబ్లీలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆరోపణ గళం..

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గము నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా శుక్రవారం జరిగిన రాష్ట్ర అసెంబ్లీ సమావేశం లో మాట్లాడుతూ గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేసిన పేదలకు ఇళ్లు పథకంలో భారీ స్థాయిలో అవినీతి, అక్రమాలతో కుంభ కోణాలు జరిగాయని తీవ్ర విమర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గంలో వందల ఎకరాల భూములను సేకరించి సుమారు 120 లేఅవుట్లు వేసినా, వాస్తవానికి ఇళ్ల నిర్మాణం జరగింది కేవలం 20 లేఅవుట్లలోనే అన్నారు. మిగతా లేఅవుట్లు అన్నీ నిరుపయోగంగా మారిపోయాయి వ్యాఖ్యానించారు .అలాగే నివాసయోగ్యమైన ప్రదేశాలు కాకుండా, వర్షపు నీరు ముంపు ముప్పు ఉన్న ప్రాంతాలు, కొండ ఎగువ ప్రాంతాలు, పట్టణాలకు దూర ప్రాంతాల వంటివి అనువుకాని భూములను లబ్ధిదారులకు కేటాయించడం వల్ల చాలా వరకు పేద ప్రజల కుటుంబాలు ఇబ్బందులు పడుతూన్నారాని కానీ వారికీ కేటాయించి ఇండ్ల స్థలం వారికే తెలియని విధంగా ఉందన్నారు. పేద ప్రజలు ఇండ్లు లేక ఇప్పటికి అనేక అవస్థలుపడుతున్నారని ఆమె ఆరోపించారు. చాలామంది లబ్ధిదారులకు కనీసం తమ స్థలం ఎక్కడుందో కూడా తెలియని పరిస్థితి నెలకొని ఉందన్నారు. ఇది పేదలకు న్యాయం చేయడం కాదు, పేదల పేరిట జరిగిన దోపిడీ అని సత్య ప్రభ సభలో స్పష్టం చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వ హామీపై మాట్లాడిన ఆమె, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి రెండు సెంట్ల ఇల్లు స్థలం తప్పకుండా ఇస్తామన్న కూటమి ప్రభుత్వ వాగ్దానంపై ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని అన్నారు. అర్హులైన కుటుంబాలకు స్థలాలను కేటాయించాలని ఆమె ప్రభుత్వం న్ని కోరారు.

నీ ఇంట్లో కాల్పులు జరిగినప్పుడు ఆ సంఘటన నుండి బయటపడడానికి మెంటల్ సర్టిఫికెట్ తెచ్చుకున్న సంగతిని

## ప్రజలు ఇంకా మరిచిపోలేదు బాలకృష్ణ

### అసెంబ్లీలో బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డ వైసీపీ నేత ముదునూరి మురళీకృష్ణంరాజు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి వ్యక్తిత్వాన్ని హననం చేస్తూ అసెంబ్లీలో ఎమ్మెల్యే బాలకృష్ణ మాట్లాడిన తీరు అత్యంత దురదృష్టకరమని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నాయకుడు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, నరసాపురం పార్లమెంటు పరిశీలికుడు ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో ఆయన స్వగృహంలో మీడియాతో మాట్లాడుతూ ఆరోజు బాలకృష్ణ ఇంట్లో కాల్పులు జరిగినప్పుడు వైయస్ఆర్ రాజకీయంగా ఆలోచించి ఉంటే ఏం జరుగునో మర్చిపోయావా అంటూ మండిపడ్డారు. ఇటీవల అసెంబ్లీలో బాలకృష్ణ చేసిన మాజీ సీఎం జగన్మోహన్రెడ్డిని సైకో అనడం పై మురళీ కృష్ణంరాజు మీడియా సమావేశంలో తీవ్రంగా స్పందించారు. మీ ఇంటిలో జరిగిన కాల్పుల ఘటనలో బయటపడడానికి మెంటల్ సర్టిఫికెట్ తెచ్చుకున్న సంగతి జనం ఇంకా మర్చిపోలేదు సుమీ అంటూ బాలకృష్ణకు చురకలు అంటించారు. మాజీ సీఎం జగన్మోహన్రెడ్డి మమ్మల్ని ఆనాడు అమర్యాదగా చూడలేదంటూ చిరంజీవే స్వయంగా బహిరంగ లేఖ రాసారన్నారు. నిన్ను పిలిస్తే ఎన్నికల్లో చిరంజీవి లేఖలో పేర్కొన్నారు. ఆ చిరంజీవి లేఖలో పేర్కొన్నారని, మళ్లీ నువ్వు అదే విషయం పై అవ్వాకులు చవ్వాకులు మాట్లాడడం తగదన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి ప్రయత్నం చేయండే తప్ప పనికిమాలిన విషయాలపై దృష్టి పెట్టి ప్రజల్లో పలుచన కావద్దని హితవు పలికారు. ఈ సందర్భంగా నీకంటే పెద్ద సైకో లేరంటూ బాలకృష్ణ కి వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు.

## తెలుగుదేశం కాదు తెలుగు డైవర్షన్ పార్టీ

ప్రజా భూమి కాకినాడ



తెలుగుదేశం పార్టీని తెలుగు డైవర్షన్ పార్టీగా మార్చేసారని వైసీపీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు జమ్మలమడక నాగమణి ఆరోపించారు .ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ గురువారం అసెంబ్లీ, శాసనమండలిలో జరిగిన చర్చలేనని పేర్కొన్నారు. శుక్రవారం రూరల్ లోని వైసీపీ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు .మెడికల్ కళాశాలల గురించి శాసనమండలి చైర్మన్ ఎన్ని సంవత్సరాలకు ఈ విధానం అని ప్రశ్నిస్తే ఆరోగ్యశాఖ మంత్రి 33 ప్లస్ 33 అని బదులు ఇచ్చారని నేరుగా 66 సంవత్సరాలని చెప్పకుండా ఇలా తప్పుడు సమాచారం ఇచ్చారని ఆరోపించారు. ఈ విషయం బయటకు వస్తే ఆందోళన జరుగుతుందని డైవర్షన్ రాజకీయాలు ప్రారంభించారని విమర్శించారు. అందుకోసమే అసెంబ్లీలో చిరంజీవి ,జగన్మోగాన్ రెడ్డిలని టార్గెట్ చేస్తూ ఎమ్మెల్యే బాలకృష్ణ మాట్లాడారన్నారు. ఓ కార్పొరేట్ ఆసుపత్రి చైర్మన్, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు మాట్లాడితే దానికి కౌంటర్ ఇస్తున్నట్లుగా బసవతారకం కేన్సర్ ఆసుపత్రి చైర్మన్, ఎమ్మెల్యే బాలకృష్ణ మాట్లాడారని దీంతో మొత్తం టాపిక్ డైవర్ట్ అయిందని ఆరోపించారు. బాలకృష్ణ జగన్మోహన్ రెడ్డిని సైకో అని నేరుగా అసెంబ్లీలో ప్రస్తావించారని దీనిని ప్రతి ఒక్కరు ఖండించాలని, స్పీకర్ ఈ పదాన్ని తొలగించాలని నాగమణి సూచించారు. టిడిపి ఎన్ని డైవర్షన్ రాజకీయాలు చేసినప్పటికీ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని రాబోయే రోజులు తమ పార్టీవేనని ధీమా వ్యక్తం చేశారు.

## ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చెట్టిబత్తిన సురేష్ కుమార్, లోడ అప్పలరాజు



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం టౌన్ వైఎస్ఆర్సిపి ఎస్సి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చెట్టిబత్తిన సురేష్ కుమార్ లోడ అప్పలరాజు నిర్మించడంపై పిఠాపురం నియోజవర్గం ఇంచార్జ్ మాజీ పార్లమెంటు సభ్యురాలు వంగా గీతా విశ్వనాథం మాట్లాడుతూపార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరిని గుర్తించి ఉన్నతమైన స్థానం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కలిపిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యు కొత్తపల్లి మండలం కొమరగిరి గ్రామానికి చెందిన చెట్టిబత్తిన సురేష్ కుమార్ ను, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా, రమణక్కపేట గ్రామానికి చెందిన లోడ అప్పలరాజు జాయింట్ కార్యదర్శిగా నియమించడం జరిగిందని గీత తెలిపారు. వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెట్టిబత్తిన సురేష్ కుమార్ మాట్లాడుతూ మాపై నమ్మకంతో రాష్ట్రంలో ఉన్నతమైన స్థానం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, పిఠాపురం నియోజకవర్గం ఇన్చార్జి వంగా గీత విశ్వనాథకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తామని తెలియజేశారు. కొత్తపల్లి మండలం నుంచి భారీ ర్యాలీగా పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు అత్యధికంగా పాల్గొన్నారు.

## ఈతకోటలో పలు దేవాలయాలను దర్శించిన వంటిపల్లి పాపారావు





ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

రావులపాలెం - నవరాత్రుల సందర్భంగా ఈతకోట గ్రామంలో గల అమ్మవార్లను దర్శించుకున్న వంటిపల్లి పాపారావు. దసరా మహోత్సవాలు శ్రీదేవినవరాత్రులను పురస్కరించుకుని మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలోని పలు ఆలయాలను శుక్రవారం శ్రీమురళీకృష్ణ సంస్థల అధినేత, కొత్తపేట నియోజకవర్గం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రముఖ వ్యాపార వేత్త వంటిపల్లి పాపారావు అమ్మవార్లను దర్శించుకున్నారు. గ్రామంలోని చిన్న చెరువుగట్టున ఉన్న శ్రీ సత్తమ్మ తల్లీ అమ్మవారిని, మోటూరి రాముడు రాఘవ (శ్రీ సత్తమ్మతల్లి) ఇంట్లోని కలశపితాన్ని ఆయన్ని దర్శించుకుని ఆశీస్సులు అందుకున్నారు. ఆయనతో స్థానిక బీజేపీ నేత కొత్తపేట అసెంబ్లీ కో కన్వీనర్ గంగ్రోతు వీరగోవిందరావు, గ్రామ కమిటీ అధ్యక్షులు గంగ్రోతు సత్తిబాబు, ప్రజా సేవకుడు వివి వినాయక్ సేవా యూత్ సర్కిల్ అధ్యక్షులు గంగ్రోతు దుర్గాసురేష్ తదితరులు ఉన్నారు.

## జాతీయస్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికైన పిఠాపురం విద్యార్థులు

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురం జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన ముగ్గురు ఆర్చరీ ఈనెల 26వ తేదీన ఏలూరు జిల్లా గోపన్న పాలెం గవర్నమెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీలో ఆదికవి నన్నయ యూనివర్సిటీ పరిధిలో యూనివర్సిటీ ఆర్చరీ పోటీలు జరిగాయి ఈ పోటీలకు పిఠాపురం కోచ్ లక్ష్మణరావు దగ్గర ఆర్చరీ శిక్షణ తీసుకుంటున్న ముగ్గురు ఆర్చర్స్ ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ ఆర్చరీ ఇండియన్ రౌండ్ మేల్ అండ్ ఉమెన్ టీలకు ఎంపికయ్యారు వీరందరూ వచ్చేనెలాఖరులో పంజాబ్ రాష్ట్రంలో గురుకాసి యూనివర్సిటీలో జరుగుతున్న జాతీయస్థాయి ఆర్చరీ పోటీల్లో పాల్గొంటారని కోచ్ పి లక్ష్మణరావు తెలిపారు ఇండియన్ రౌండ్ మెన్ విభాగం లో పి లోకేష్ జి మామిడాడ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీలో పిఈటి మొదటి సంవత్సరం చదువుతున్నాడు.. పి కృష్ణ పిఠాపురం సిబిఆర్ కాలేజీలో డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్నాడు . కే హరిణి పిఠాపురం సూర్యరయ డిగ్రీ కాలేజీలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతుంది

## మహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన దుర్గాదేవి

ప్రజా భూమి,లేపాక్షి



ప్రముఖ పర్యాటక కేంద్రంగా ప్రసిద్ధి పొందిన లేపాక్షి వీరభద్రాలయంలో వెలసిన దుర్గాదేవి శుక్రవారం మహాలక్ష్మీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఆలయ ధర్మకర్తల మండల చైర్మన్ కరణం రమానందన్ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహ శర్మ, శ్రీనివాస్ కుమారులు దుర్గాదేవి, వీరభద్ర స్వాములకు అభిషేకార్చనలు నిర్వహించారు. అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి మహాలక్ష్మి అలంకారంలో తీర్చిదిద్దారు. దుర్గా దేవికి కుంకుమార్చన పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ మాట్లాడుతూ, లేపాక్షి వీరభద్ర ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయన్నారు. ఆలయంలో ప్రతి ఏటా శివరాత్రి ఉత్సవాలతో పాటు శరన్నవరాత్రి ఉత్సవాలు కూడా భక్తజన సందోహం మధ్యన అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతిరోజు ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తల మండల చైర్మన్ కరణం రమానందన్ తెలిపారు. పూజా కార్యక్రమాల్లో ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డిజిపిని మర్యాదపూర్వకంగా కలసిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం:



గుంటూరు జిల్లాలోని మంగళగిరిలో శుక్రవారం రాష్ట్ర డైరెక్టర్ జనరల్ కార్యాలయంలో గౌరవ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఐపిఎస్ని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిజిపి జిల్లా విషయాల గురించి ఎంపితో అడిగి తెలుసుకున్నారు. ఎంపీ మాట్లాడుతూ రాష్ట్రంలో డిజిపి బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్ర మరియు జిల్లాల్లో శాంతి భద్రతల పర్యవేక్షణ, నూతన టెక్నాలజీ మరియు సాఫ్ట్వేర్ ని ఉపయోగించి సత్వరం ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నారని డిజిపికి ఈ సందర్భంగా అభినందలు తెలియజేశారు. మన రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు హోం మంత్రి ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారని ఎంపి కృతజ్ఞతలు తెలియజేశారు.

## అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణానికి చెందిన ఎస్.మదిహాను సువర్ణ భారతి జూనియర్ కళాశాలలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. మదిహాకు నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్, యాక్టివిస్ట్ సంస్థ అవార్డును అందజేసి సన్మానించింది. చిన్న వయసులోనే ఉత్తమ సేవలను అందిస్తున్న ఆమెను గుర్తించి ఈ అవార్డును అందజేశారు. మదిహా గత 2021-23 వ సంవత్సరంలో సువర్ణ భారతి కళాశాలలో ఇంటర్మీడియట్ చదివింది. ఈ సందర్బంగా సువర్ణ భారతి కళాశాల యాజమాన్యం విద్యార్థిని, తండ్రి జాకీర్ అహమ్మద్ ను సన్మానించింది. ఈ కార్యక్రమంలో సువర్ణభారతి కళాశాలల చైర్మన్ నీలకంఠ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ అధికారి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుంది

### రాష్ట్ర బిజెపి కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు

ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి




క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని రాష్ట్ర బిజెపి కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు, బిజెపి మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారుధర్మవరం ఎన్జీవోమ్ లో షటిల్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. క్రీడాకారులతో అందరికీ పరిచయ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ,బిజెపి నియోజకవర్గ వ్యాప్తంగా 40 టీంలు పాల్గొన్నాయని తెలిపారు. శనివారం, ఆదివారం కూడా పోటీలు ఉంటాయని తెలిపారు. ఆదివారం ఫైనల్ రోజున మంత్రి సత్య కుమార్ హాజరైతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు జింక చంద్ర,జిల్లా బిజెపి ఓబులేసు, జిల్లా కార్యదర్శి డోల రాజారెడ్డి,ఫ్రెండ్స్ షటిల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## వృత్తి విద్య విద్యార్థులకు ఎంతో ఉపయోగం

### మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పద్మశ్రీ

ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి



వృత్తి విద్య విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పద్మశ్రీ తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ, పట్టణములోని మోడల్ స్కూల్లో చదువుతున్న తొమ్మిదవ పదవ తరగతి ఇంటర్ చదువుతున్న విద్యార్థులను మెరుగు పరిచేందుకు వృత్తి విద్యను ప్రభుత్వ ఆదేశాల మేరకు నేర్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ విద్యార్థులకు ఒకేషనల్ విద్యార్థుల కొరకు దసరా సెలవుల్లో సమగ్ర శిక్ష న లో భాగంగా 10 రోజులు ఇంటర్ షిప్ కార్యక్రమం జరుగుతున్నదని తెలిపారు.శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా సర్టిఫికెట్స్ ను అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ ఒకేషనల్ ట్రైనీ గా టీచర్ చైతన్య లక్ష్మి,జిల్లా కోఆర్డినేటర్ మధు మనోహర్ కృష్ణ చైతన్య సందర్శించడం జరిగిందని తెలిపారు.వృత్తి విద్యను ప్రయోగాత్మకంగా పట్టణంలోని పలుచోట్ల విద్యార్థులకు స్వయంగా చూపించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు కంప్యూటర్ ఎంత ఎంబ్రాయిడరీ, వీవింగ్ ప్రాసెస్, షర్టు స్టిచ్చింగ్ తదితరములు నేర్పించడం జరిగిందన్నారు. విద్యార్థులు కూడా ఈ శిక్షల పట్ల ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

## ఖైదీల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

### -ఉచిత న్యాయ సహాయం సద్వినియోగం చేసుకోండి

### -జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి రాజశేఖర్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



తప్పులు చేసి కారాగారాలకు వచ్చిన ఖైదీల పట్ల నిర్లక్ష్యం చేయకుండా వారి ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి రాజశేఖర్ సూచించారు. శుక్రవారం స్థానిక ఉపకారాగారాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపకారాగార అధికారి హనుమప్పతో ప్రస్తుతం సబ్ జైలులో ఉన్న ఖైదీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ, జైలు నుండి బయటకు వెళ్లిన తర్వాత సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. ఉపకారాగారంలో క్రమం తప్పకుండా ఖైదీలకు వైద్య పరీక్షలు చేయించాలన్నారు. స్థానికంగా అందుబాటులో లేని వైద్య సేవలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మెరుగైన ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించాలన్నారు. అదే విధంగా ఆర్థికంగా వెనుకబడి ఉండి డబ్బులు వెచ్చించి న్యాయవాదులను ఏర్పాటు చేసుకోలేని రిమాండ్ ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. అలాంటి రిమాండ్ ఖైదీలు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి ఉచితంగా న్యాయవాదులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఆయన ఆహార పదార్థాల తయారీ కోసం పంపిణీ చేసిన నిత్యావసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ఆర్ఓ ప్లాంట్, వంటగది తదితర వాటికి పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి, రాజు పాల్గొన్నారు.

## పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో ఘనంగా ఫ్రెషర్స్ డే

### - విద్యార్థులకు ప్రేరణ కలిగించిన కలెక్టర్ ప్రసంగం

ప్రజాభూమి ప్రతినిధి,అనంతపురం:




అనంతపురంలోని పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో ఫ్రెషర్స్ డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ విచ్చేసి విద్యార్థులను ప్రోత్సహించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "విద్యార్థి జీవితం అనేది కేవలం చదువు, పరీక్షలు మాత్రమే కాకుండా మిత్రులు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక సేవ వంటి వాటిలో కూడా పాల్గొనాలి అని, మనం ఏ కోర్సు చదివాం, ఏ సబ్జెక్ట్ ఎంచుకున్నాం అన్నదాని కన్నా, మనం ఎంత కష్టపడ్డాం, ఎలాంటి లక్ష్యాలను చేరుకున్నాం, సమాజానికి ఎలాంటి సేవ చేశాం అనేవే ముఖ్యం అని, ఇంజనీరింగ్ తో పాటు సివిల్ సర్వీసెస్, యూపీఎస్సీ వంటి అత్యున్నత లక్ష్యాలను కూడా సాధించే దిశగా కృషి చేయాలి అని సూచించారు.కళాశాల చైర్మన్ డా. కిషోర్ పల్లె మాట్లాడుతూ "ఇంజనీరింగ్ అంటే పుస్తకాలలోని ఫార్ములాలు మాత్రమే కాదు ఆలోచన, సృజనాత్మకత, క్రమశిక్షణ, కృషి కలిసిన ప్రయాణం. మీరు కొత్త ఆలోచనలు తెచ్చినప్పుడు, సమస్యలను పరిష్కరించినప్పుడు, మీరు కేవలం మీ కెరీర్ను కాకుండా, ఈ సమాజాన్ని కూడా మార్చే శక్తిగా మారతారు." అని తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. బండి రమేష్ బాబు మాట్లాడుతూ "విద్య అనేది కేవలం ఉద్యోగానికి దారి చూపించేది మాత్రమే కాదు, మనిషిని మలిచే శక్తి. విద్యార్థులు ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకొని, నైపుణ్యాలను పెంపొందించుకోవాలి" అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల కేరళ మాజీ డీజీపీ శంకర్ రెడ్డి, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, డీన్ డా. సంతోష్ కుమార్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ దీప్తి జోర్దానా,ఏవో మనోహర్ రెడ్డి, డిప్లొమా కళాశాల ప్రిన్సిపాల్ డా.వైభవ్,శ్రీ బాలాజీ ఎం.బీ.ఏ కళాశాల ప్రిన్సిపాల్ డా.సుబ్బారావ్ తదితరులు పాల్గొన్నారు. ఫ్రెషర్స్ డే ఉత్సవాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలతో కళాశాల వేదికను సందడిగా మార్చారు.

## ఆర్డీటీ సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ. అందేలా అసెంబ్లీలో తీర్మానం చేయాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్




ప్రస్తుతం జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాలో పేదల కోసం ఎన్నో సేవలు చేస్తున్న ఆర్డీటీ సంస్థ కు ఎఫ్ సి ఆర్ ఏ దక్కేల తీర్మానం చేయాలని ఎం.ఎస్.ఎఫ్. జిల్లా అధ్యక్షులు రవికుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అసెంబ్లీలో ఉమ్మడి జిల్లాల 14 మంది శాసనసభ్యులు ఆర్డీటీ సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ అందించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి తో చర్చించి వెంటనే తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 56 సంవత్సరాలు సుదీర్ఘంగా నిరుపేదలకు, బడుగు, బలహీన వర్గాలకు ఆర్డీటీ సంస్థ సేవలు అందిస్తోందన్నారు. విద్య, వైద్యం, ఇళ్లు ఇలా అన్ని రంగాల్లో సామాజికంగా సేవలందించిన ఆర్.డి.టి పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కక్షసాధింపు చర్యలకు దిగడం తగదని మండిపడ్డారు. ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్యేలు ఆర్.డి.టి. విషయంపై ముఖ్యమంత్రి తో చర్చించకపోతే ఉమ్మడి జిల్లాలోని అందరి ఎమ్మెల్యేల ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు కోరారు. అదేవిదంగా రాష్ట్రంలో రాజకీయ దళారులు, రాజకీయ దోపిడీదారులు, రాష్ట్రంలో ప్రజల సొమ్ము కాజేసి విదేశాల్లో నల్లధనాన్ని భద్రపరుస్తుంటే అటువంటి రాజకీయ రాక్షసులపై చట్టపర చర్యలు తీసుకోవాలే తప్ప ఇలా ఆర్.డి.టి పై కక్ష సాధింపు సరికాదన్నారు. ఈ సమావేశంలో జైభీమ్ పార్టీ నాయకులు ఊటుకూరు నాగరాజు, మూర్తి, ఎమ్మార్పీఎస్ నాయకులు నాగరాజు, నాగార్జున, కదిరప్ప, రవి తదితరులు పాల్గొన్నారు.

## పోతుకుంట గ్రామంలో ఘనంగా స్వస్థ్ నారీ -సశక్త్ పరివార్ అభియాన్

### మహిళల ఆరోగ్యమే కుటుంబ బలం... నియోజకవర్గ మంత్రి ఇంచార్జ్ హరీష్ బాబు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల ప్రకారం,ధర్మవరం రూరల్ మండలం పోతుకుంట గ్రామంలో శుక్రవారం స్వస్థ్ నారీ %-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ఘనంగా మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం హరీష్ బాబు మాట్లాడుతూ, మహిళల ఆరోగ్య పరిరక్షణ, కుటుంబాల సంక్షేమం,గ్రామీణ ప్రజల శ్రేయస్సు కోసం ఈ అభియాన్ అందరికీ ఉపయోగపడుతుందన్నారు. ఆరోగ్యవంతమైన మహిళ ఒక ఆరోగ్యకరమైన కుటుంబానికి పునాది అని, కుటుంబం బలపడితే సమాజం బలపడుతుంది అని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు సమగ్ర వైద్య సేవలు అందించడం,వారి ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించడం ద్వారా కుటుంబాలు సుస్థిరంగా నిలబడతాయి అని అన్నారు.వైద్య నిపుణులు రక్తపోటు, మధుమేహం, రక్తహీనత, తల్లీ%-%బిడ్డ ఆరోగ్యం,ప్రసూతి సంబంధిత అంశాలపై పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా మహిళలకు అవగాహన సదస్సులు కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంగజాల నాగవేణి,మెడికల్ ఆఫీసర్లు,వైద్య సిబ్బంది,బీజేపీ నాయకులు అంగజాల రాజశేఖర్,చంద్ర మహేష్,జైరాం, నారాయణస్వామి, టీడీపీ నాయకురాలు వెంకటలక్ష్మి, సెక్రటరీ భాస్కర్, గ్రామంలోని మహిళలు, యువతులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ఎంఈఓ గంగప్పకు మాధురి పురస్కారం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మండల విద్యాశాఖ అధికారి గంగప్పకు మాధురి పురస్కారం లభించింది. శుక్రవారం జాతీయ కవి సమ్మేళనం, సినీ సంగీత విభావరి కార్యక్రమం విజయవాడలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ గంగప్పకు విశ్రాంత అడిషనల్ ఎస్పీ మురళీకృష్ణ, డాక్టర్ ఉషారాణి, డాక్టర్ రత్నం చేతులు మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ కు స్థానిక కళాకారులు శుభాకాంక్షలు తెలిపారు.

## బిసల మానేపల్లి లో రేషన్ కార్డులు పంపిణీ

ప్రజాభూమి, లేపాక్షి :



మండల పరిధిలో ని బిసల మానేపల్లి, గొంగటి పల్లి తదితర గ్రామాల్లో స్మార్ట్ రేషన్ కార్డులను శుక్రవారం పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ అభిలాష్, భారతీయ జనతా పార్టీ మండల కన్వీనర్ నరసింహమూర్తి ల ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ జరిగింది . డీలర్ గంగ రత్నమ్మ స్టోర్ పరిధిలో కార్డుల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్మార్ట్ రేషన్ కార్డుల వల్ల రేషన్ పంపిణీ త్వరితగతిన జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అశ్వర్థ నారాయణ, ఆదిమూర్తి , ఆదినారాయణ, రామకృష్ణాచారి తదితరులు పాల్గొన్నారు.

**గొంగటి పల్లిలో పర్యాటక శాఖ డైరెక్టర్ జయప్ప స్మార్ట్ కార్డులు పంపిణీ**

లేపాక్షి మండల పరిధిలోని గొంగటి పల్లి గ్రామంలో రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్ ఈడిగ జయప్ప స్మార్ట్ రేషన్ కార్డులను శుక్రవారం పంపిణీ చేశారు. డీలర్ బాలాజీ స్టోర్ పరిధిలోని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జయప్ప మాట్లాడుతూ, ఎన్డీఏ ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ పంపిణీలో జాప్యం జరగకుండా ఉండేందుకు స్మార్ట్ రేషన్ కార్డులను వినియోగంలోకి తీసుకురావడం జరిగిందన్నారు. కార్డు వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్ జయప్ప పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మంజు, గోవిందు, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలోని పలు వార్డుల్లో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. హిందూపురం పట్టణంలో శ్రీకంఠాపురం, లక్ష్మీపురం, మోడల్ కాలనీ కంసల పేట మరియు ధర్మపురం నందు ఏర్పాటు చేసిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రస్తుతం పంపిణీ చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులు తీసుకొని రావడానికి చాలా సులువుగా ఉంటుందని, స్మార్ట్ రేషన్ కార్డులో క్యూ ఆర్ కోడ్ ఉండడం వలన ఎటువంటి మోసాలు చేసే అవకాశం లేదని, ఈ కార్డుని జాగ్రతగా పెట్టుకోవాలని తెలియజేశారు. ప్రజలు అన్ని విధాలా సుఖంగా ఉండాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, కౌన్సిలర్లు గిరీష్ కుమార్, దుర్గా మంజుల, అంజలి రెడ్డి, రహమత్ బీ, మినిస్ట్రీ ఆఫ్ సెంట్రల్ సీడ్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, రాష్ట్ర కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ పరిమళ, టీడీపీ నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

### -వైద్య సేవలు పొందిన మున్సిపల్ కార్మికులు, ఉద్యోగులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు పట్టణంలో ఎంజిఎం ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరం జరిగింది. ఈ శిబిరానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరంలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, డి.ఎమ్. హెచ్.ఓ. డాక్టర్ ఫైరోజా బేగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మునిసిపల్ కార్యాలయంలో పని చేస్తున్న పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికులకు, మున్సిపల్ అధికారులకు ఉచితంగా వైద్య పరీక్షల నిమిత్తం ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సాధారణ జబ్బులతో పాటు కంటి పరీక్షలు, చెవి, గొంతు, ముక్కు, చర్మ, గుండె, డయాబెటీస్, గైనిక్ వంటి తదితర పరీక్షలను ఉచితంగా నిర్వహించడం జరిగిందన్నారు. వైద్య శిబిర నిర్వహణకు సహకరించిన ఇందుకోసం సహకరించిన వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం రక్తదానం చేయాలనుకున్న రక్తదాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రాఘవేంద్ర, సతీష్ కుమార్, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్లు సంధ్య రాణి, జక్కా నరేంద్ర, సుప్రవీణ్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పట్ల ప్రత్యేక దృష్టి

### -సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్న ఎస్పీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



శ్రీ సత్య సాయి జిల్లాలో శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు అండగా ఉంటామని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత శుక్రవారం తొలిసారిగా హిందూపురం పట్టణానికి విచ్చేసిన ఆయన డిఎస్పి మహేష్, సిఐలతో కలిసి స్వాగతం పలికారు. అనంతరం ఎస్పీ సూగూరు ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు గావించారు. అలాగే సి.అండ్.ఐ.జి. చర్చి, మసీదులో జరిగిన ప్రత్యేక ప్రార్థనలోపాల్గొన్నారు. అనంతరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ చేరుకొని కేసులకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ, పట్టణ గ్రామీణ ప్రాంతాలలో అసాంఘిక కార్యకలాపాలు అరికట్టడానికి కృషి చేస్తామన్నారు. అక్రమ మద్యం, గంజాయి రవాణా విక్రయాలు, పేకాట, మట్కా తదితర అసాంఘిక కార్యకలాపాలు అరికట్టడానికి కృషి చేస్తామని చెప్పారు. ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాలు నివారిస్తామన్నారు. న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో స్నేహ పూర్వకంగా మాట్లాడి సమస్యకు పరిష్కారం చూపుతామన్నారు. అదే విధంగా తప్పు చేసిన వారు ఎవరైన సరే పోలీసులంటే ఏందో అనేది చూపిస్తామన్నారు.

## ఫిరోజ్ వివాహ వేడుకల్లో పాల్గొన్నఎంపీ అవినాష్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణానికి చెందిన మెకానిక్ఇలాహి కుమారుడు ఫిరోజ్ వివాహ వేడుకలు పట్టణంలోని వి జె ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈవివాహ వేడుకలకు ఎంపీ అవినాష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షుడు,కౌన్సిలర్ పార్నప ల్లి కిషోర్, మాజీ చైర్మన్ రసూల్, నూరుల్లా, కొంగన పల్లి మురళిలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## మహాలక్ష్మిదేవి అలంకరణలో మాలే గంగమ్మ తల్లి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణ పల్లి గ్రామంలో మా లే గంగమ్మ దేవాలయంలో దసరా శరన్నవ రాత్రులఉత్సవాలు శుక్రవారం ఘనంగా గ్రామ ప్రజల ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఐదవ రోజున అమ్మవారికి అభి షేకం ప్రత్యేక పూజలు, కుంకుమార్చన కార్యక్రమా న్ని నిర్వహించారు. అమ్మవారు మహాలక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన తీర్థప్రసాదాలను వారు అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా దసరా ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు రోజు ఒక అవ తారంలో ప్రజలకు దర్శనం ఇవ్వడం జరుగుతుందన్నారు.

## మోహినీదేవి అలంకారంలో వాసవి మాత దర్శనం



ప్రజాభూమి ఒంటిమిట్ట:

శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల అయిదవ రోజు "తోటోత్సవం" సందర్భంగా అమ్మవారు "మోహినీ దేవి" అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు ఈ ప్రత్యేక అలంకార దర్శనం అనేక భక్తులను ఆకట్టుకునే విధంగా ఎంతో అద్భుతంగా, ఆభరణాలతో పాటు పుష్పాలతో శోభాయమానంగా ఉంటుంది. మోహినీ రూపంలో వాసవీ మాతను దర్శించుకోవడం భక్తులకెంతో పవిత్రమైన అనుభూతిని కలిగించనుంది ఉత్సవాల భాగంగా ఉదయం 9 గంటలకు మంత్రపుష్పం, దసహారతలతో ఘనంగా మంగళహారతి నిర్వహించబడుతుంది అనంతరం తీర్థప్రసాద వినియోగం భక్తులకు జరగనుంది. ఆలయ కమిటీ, స్థానిక పురోహితులు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులవ్వాలని ఆలయ కమిటీ సభ్యులు కోరుతున్నారు.

## చంద్రన్న పాలనలో ప్రతి చెరువు నిండు కుండే - చమర్తి జగన్మోహన్ రాజు

ప్రజాభూమి ఒంటిమిట్ట:



చంద్రన్న పాలనలో ప్రతి చెరువు నిండు కుండలా మారిందని, కూటమి ప్రభుత్వం నీటి ప్రాధాన్యతకు ప్రాముఖ్యతనిస్తూ చెరువులకు జలకళను తీసుకొస్తోందని రాజంపేట టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు వీరబల్లి మండలంలోని పాలెం చెరువు, దేవదాసి చెరువులకు జలహారతి ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడుతూ %–% "వైసీపీ నేతలకు భూముల దోపిడీపై శ్రద్ధ ఉండీ చెరువుల అభివృద్ధిపై మాత్రం శ్రద్ధ లేదు. కూటమి పాలనలో చెరువులకు కాలువలు నిర్మించి నీరందిస్తున్న ఘనత మాకే చెందుతుంది," అని అన్నారు "చెరువులు పూడ్చి రియల్ ఎస్టేట్ చేసే వాళ్లెక్కడ %–% కాలువలు తవ్వి నీరు తెస్తున్న మేమెక్కడ?" అని చమర్తి ప్రశ్నించారు. చంద్రన్న ప్రభుత్వంలో చెరువులు నిండాయి, అది ప్రతి రైతుకూ కనిపిస్తున్నదన్నారు అయోమయ పాలనలో అన్నమయ్య ప్రాజెక్ట్‌నే నాశనం చేయాలనే స్వార్థంతో వైసీపీ నేతలు ముందుకెళ్లారని ఆరోపించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం "మన ప్రభుత్వం %–% మన రైతన్న" నినాదంతో చెరువుల పునరుద్ధరణపై కట్టుబడి ఉన్నదని తెలిపారు ఈ కార్యక్రమంలో వీరబల్లి మండల టిడిపి అధ్యక్షుడు, దేవదాసి చెరువు నీటి సంఘం చైర్మన్, కమిటీ సభ్యులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ దేవి వనవిహారి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ల పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవస్థానం నందు శరన్నవరాత్రులు మహోత్సవ సందర్భంగా శుక్రవారం అంగరంగ వైభవంగా శరన్నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభించారు. 5వ రోజు శ్రీ దేవివన విహారి దేవి అలంకారంతో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. తోట ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం 5 గంటల నుండి సుప్రభాత సేవ మహాగణపతి పూజ స్వస్తి వాచకం ప్రధాన కలశస్థాపన దీక్ష బంధనం చండీ పారాయణం మహా నివేదన మహా మంగళహారతి అనంతరం తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు విశ్వనాధుల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి యాదాల వెంకట సుబ్రహ్మణ్యం, ప్రధాన కోశాధికారి మిట్ట సుధాకర్, ఉపాధ్యక్షులు తులసి సుధాకర్ మరియు కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ ఎక్కడ ?

### పోరుమామిళ్ల ప్రభుత్వాసుపత్రిని పరిశీలించిన సీపీఐ బృందం



ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ల ప్రభుత్వాసుపత్రిలో గైనకాలజిస్ట్, ఈఎన్టీ డాక్టర్, మత్తు డాక్టర్,ఎక్సేరా తీసే డాక్టర్, దంత వైద్యులు లేకపోవడంతో రోగులకు సరైన వైద్యం అందలేదని సీపీఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, మండల కార్యదర్శి రవికుమార్, మండల సహాయ కార్యదర్శి కేశవలు మండిపడ్డారు. శుక్రవారం పోరుమామిళ్ల పట్టణంలోని 50 పడ కల ప్రభుత్వా ఆసుపత్రిని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ తన బృందం తోపర్యటించి పరిశీలించారు. ఈసందర్భంగా వారు ఆసుపత్రిలో 50పడకలు పరిశీలించగా బెడ్లన్నీ ఖాళీగా దర్శనమిచ్చాయి. చంటిపిల్లల్ని ఉంచే ఇంకుబేటర్లలో ఒక్క చంటిబిడ్డను ఒక గంటైనా ఉంచిన దాఖలాలు లేవని చెప్పవచ్చున్నారు. ఆసుపత్రిలో 13 మంది వైద్యులు ఉండి రోగులకు చికిత్సలు అందించాల్సి ఉంది. కానీ ఇక్కడ 5 మంది వైద్యులను నియమించారు. కేవలం ముగ్గురు డాక్టర్లు విధుల్లో ఉండి సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులుప్రభలి జనాలు భయాందోళనకు గురవు తున్నారన్నారు. ఇక్కడ ఉండాల్సిన వైద్యులు లేకపోవడంతో ఉన్న వైద్యులు సరైన వైద్యం అందించలేక పోతున్నారన్నారు. ఏమాత్రం చిన్న రక్తగాయాలు జరిగినా,ప్రమాదం జరిగిన, ప్రసవ నొప్పులతో వచ్చినా ఇక్కడి వైద్యులు కడప,ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రులకు 108 అంబులెన్స్ కు రెపర్ చేసి ఎక్కించడమే గాని, చికిత్సలు అందించేందుకు వెనకాడుతున్నారన్నారు. వైద్య సిబ్బంది రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు న్నాయన్నారు.ఆసుపత్రి ఆవరణ సరిగా నిర్వహణ లేద న్నారు.కాలు విరిగిన,చెయ్యి బెనికి నా ఎక్సేరే తీసేవారు లేకపోవడంతో ప్రవేటు సెంటర్లలోకి వెళ్లి తీయించు కోవాల్సిన పరిస్థితులు నెలకొన్నా యన్నారు.దంత వైద్యులు ఎక్కడ కనిపించడం లేదు.ఈవిషయం పై డాక్టర్ నాగలక్ష్మి,డాక్టర్ రవి లను అడిగితే వారు గైనకాలజిస్ట్ ప్రసూతి సెలవుల్లో వెళ్లడంతో ఇక్కడగైనకాల జిస్ట్ డాక్టర్ లేరన్నారు.దీని కారణం గా ఇక్కడ ఆపరేషన్లు చేయక పోవ దంతోబెడ్లు ఖాళీగాఉన్నాయన్నారు.ఏమి అడిగినా వైద్యులు లేరని చెబుతారుగాని, సమస్యలపైమాత్రం దాటవేస్తున్నారన్నారు. రాత్రిపూట ఇక్కడే విధుల్లోఉండి సేవలుఅందిస్తున్నామని చెబుతారు అయితే జిల్లా ఆసుపత్రులకు పంపుతారని అడిగి తే మాకు మించినకేసులువస్తేపంపుతామంటున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వైద్యులను నియమించి ప్రజలకు సేవలు అందించేందుకు కృషి చేయా లని కోరారు.ఈకార్యక్రమంలో పీరయ్యసఫా, చాంద్బాషా, షాహిదా,విశ్వాసమ్మ,గురమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఆర్ఎస్ఎస్ ఫౌండేషన్ తరపున శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో సేవా కార్యక్రమాలు

### డాక్టర్ ఆర్ఎస్ఎస్ ఫౌండేషన్ చైర్మన్, ఇండిపెండెంట్ ఇండిపెండెంట్ సైంటిస్ట్ రామిశెట్టి శివశంకర్

ప్రజాభూమి, పులివెందుల



డాక్టర్ ఆర్ఎస్ఎస్ ఫౌండేషన్ తరపున పలు సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని ఫౌండే షన్ చైర్మన్,ఇండిపెండెంట్ సైంటిస్ట్ రామిశెట్టి శివశంకర్ పేర్కొన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు స్వచ్ఛతాహి సేవా కార్యక్ర మాల్లో భాగంగా పులివెందుల శ్రీ రంగనాథ స్వామి ఆలయ ప్రాంగణంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్ర మాలు చేపట్టినట్లు రామిశెట్టి శివశంకర్ తెలిపారు. శుక్రవారం ఆయన ఆలయ ప్రాంగణంలో ఉన్న చెత్తాచెదారం ఇతర కార్యక్రమాలు తొలగించే కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది. అలాగే పిచ్చి మొక్కలు, గడ్డి మొక్కలు నివారణకు తమ ఫౌండేషన్ నిధులు ఖర్చు చేసి మందును పిచికారి చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో గతంలో కూడా ఎన్నోసార్లు స్వచ్ఛ కార్యక్రమాలు చేపట్టినట్టు వెల్లడించారు. పరిసరాలు పరిశుభ్రత పట్ల తమ ఫౌండేషన్ తరపున పలు కార్యక్రమాలు చేపడు తున్నట్లు వెల్లడించారు. శుక్రవారం ఆలయ ప్రాంగ ణం చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలు ,గడ్డి మొక్కలు వీటిని తొలగించేందుకు తాను తయారు చేసిన సూర్యమిత్ర సేంద్రియ మందును పిచికారి చేయిం చడం జరిగిందన్నారు . ఈ మందు గోమూత్ర ఆధా రితంగా తయారు చేయడం జరిగిందని , ఇది చీడపీడల నివారణకు అలాగే అన్నిరకాల వ్యాధు ల నివారణకు ఎంతో సమర్థవంతంగా పనిచేస్తుందని పేర్కొన్నారు.

**రైతులకు సూర్యమిత్ర మందులు ఉచితంగా పంపిణీ**

పులివెందుల శ్రీ రంగనాథ స్వామి ఆలయ ప్రాంగణంలో చిన్న రంగాపురం రైతులు పలువురికి తాను తయారుచేసిన గోమూత్ర ఆధారిత సూర్య మిత్ర మందును రైతులకు ఉచితంగా ఇండిపెండెం ట్ సైంటిస్ట్ డాక్టర్ రామిశెట్టి శివశంకర్ అందజేశా రు .ఈ మందు వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా మొక్కలు ఎదుగుదలకు అలాగే చీడపీడల నివార ణకు ఇది ఎంతగానో పనిచేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కెవి రమణ, ఆలయ ప్రధాన అర్చకులు సోమే పల్లి కృష్ణ రాజేష్ శర్మ, డాక్టర్ ఆర్ఎస్ఎస్ ఫౌండేషన్ ఆఫీస్ ఇంచార్జ్ ప్రణీత్, సీనియర్ జర్నలిస్ట్ అల్లం రంగనాయకులు రాయల్, ఆలమూరు రమేష్, విజయ్ పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో కుదేలవుతున్న రైతన్నలు

### హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం

### ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయమే వైకాపా లక్ష్యం

### ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

కూటమి ప్రభుత్వంలో రైతన్న కుదేలవుతున్నాడని, నిరుద్యోగ భృతి కోసం నిరుద్యోగులు ఎదురుచూ స్తున్నారని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టడంలో విఫలమైందని ఎంపీ వైఎస్ అవి నాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన నివాస ప్రాంగణంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నదాత ఆర్తనాదాలు ఎక్కువయ్యా యని,కూటమి ప్రభుత్వం రైతన్నను పట్టించుకోవ దంలేదని, పండించిన పంటకు గిట్టుబాటు ధర కూడా ప్రభుత్వం కల్పించలేదని ఆయన అన్నారు. ఎర్రగడ్డలు, చిని, టమోటా రైతులు పెట్టిన పెట్టు బడులు కూడా రావడంలేదని గగ్గోలు పెడుతున్న ప్రభుత్వం పట్టించుకోలేదని ఆయన అన్నారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు నత్తనడకన నడుస్తున్నాయని, నిరుద్యోగులు నిరుద్యోగ భృతి కోసం ఎదురుచూస్తున్నారు అన్నారు. కూటమి ప్రభుత్వం గద్దెనెక్కి 16నెల లు అయినా కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నా రు.అంతకు ముందుగా పులివెందుల నియోజక వర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయనను కలిసి వినతిపత్రాలను అందజేశారు.మరి కొంత మంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించా రు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో చరవాణిలో మాట్లాడి పరిష్కరింప జేశారు.

## మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం

### తుంగభద్ర ప్రాజెక్టు హై లెవెల్ కెనాల్ చైర్మన్ మా రెడ్డి జోగిరెడ్డి

ప్రజాభూమి,పులివెందుల(సింహాద్రిపురం)



సింహాద్రిపురం మండల సచివాలయంలో కడప జిల్లా ఉపాధి హామీ పీడీ ఆదిశేషా రెడ్డి ,ఉపాధి హామీ సిబ్బంది, రెవెన్యూ అధికారుల మొక్కలు నాటే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి , సింహాద్రిపురం మాజీ జడ్పీటీసీ పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగామారెడ్డి జోగిరెడ్డి మాట్లాడు తూ ప్రతి ఇంటి ముందరఒక మొక్క నాటితే ఆ గ్రామం పచ్చదనంతో నిండిపోతుంది అన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు తన వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలి తెలిపారు. పచ్చదనం పెరగడం వలన వాతావరణ మార్పులు తగ్గి, భవి ష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవన వాతావర ణం లభిస్తుంది అన్నారు. ఈ రోజు మనం నాటిన మొక్క రేపటి తరాలకు జీవనాధారం అవుతుంది అని తెలిపారు. అనంతరంపోరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూఇలాంటి పర్యావరణ కార్యక్రమాల్లో ప్రజలు చురుకుగా పాల్గొనడం ఎంతోఅవసరం అన్నారు. ఒక మొక్క నాటడం అంటే ఒక జీవిని కాపాడినట్లే అన్నారు.ఈ ప్రయత్నం వల్ల గ్రామాలు, మండలాలు పచ్చదనంతో కళకళలాడతాయి అన్నారు. ముఖ్యంగా ఉపాధి హామీ పథకం ద్వారా ఈ రకమైన సేవా కార్యక్రమాలు నిర్వహించడం మంచి విషయంఅని అన్నారు. పిడి ఆదిశేషా రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కేవలం పనికి మాత్రమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు, గ్రామాల అభివృద్ధికి కూడా ఉపయోగపడుతోంది అన్నారు. అధికారులు, సిబ్బంది మాత్రమే కాకుం డా ప్రతి గ్రామస్తుడు ఈ ప్రయత్నంలోభాగస్వామ్యం కావాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బివి సుబ్బారెడ్డి ని సన్మానించిన బ్యాంక్ సిబ్బంది



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణ అంబకపల్లి రోడ్డు సమీపంలో ఉన్న హెచ్ డి ఎఫ్ సి బ్యాంకులో శుక్రవారం దేవి శరన్నవరాత్రుల పురస్కరించుకొని బ్యాంకులో అమ్మవారికి వేద పండితులచే బ్యాంకు సీనియర్ మేనేజర్ సుదర్శన్ మేనేజర్ భాస్కర్ అయ్యప్ప విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బివి ఎస్ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బివి సుబ్బారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ట్రాన్స్పోర్ట్ అధినేత బి.వి.సుబ్బారెడ్డిని దుశాల్వాతో సత్కరిం చి గిఫ్ట్ బాక్స్ అందజేశారు. ఈ మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ అధికారులుఖాతాదారులకు మెరుగైన సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలన్నారు. బ్యాంకుకు వచ్చే వారితో మర్యాదపూర్వకంగా మాట్లాడాలన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది చరణ్ ,సుదర్శన్, ట్రాన్స్పోర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాలకృష్ణ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే మంచిది

### నీకు మతిభ్రమించి పిచ్చివాగుడు వాగుతున్నట్లు ఉంది వైకాపా నాయకులు




ప్రజాభూమి, పులివెందుల

ఎమ్మెల్యే బాలకృష్ణ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, నీకు మతిభ్రమించి పిచ్చివాగుడు వాగుతున్నావని, నువ్వు పెద్ద సైకోవు కాబట్టే నీ ఇంట్లో కాల్పులు జరిగాయని, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు కౌన్సిలర్ పార్లపల్లె కిషోర్, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి లు అన్నారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూబాలకృష్ణనువ్వు పెద్ద సైకో వు కాబట్టే నీ ఇంట్లో కాల్పులు జరిగాయి అనిరాజశేఖర్ రెడ్డి పుణ్యాన , మెంటల్ సర్టిఫికెట్ తో కాల్పుల కేసు నుంచి బయటపడ్డావు ఆ కృతజ్ఞత కూడా లేకుండా సైకో లాగా వాగుతున్నావు అన్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మానవత్వం తో ఆలోచించే నువ్వు అఖండ సినిమా టికెట్ ధరల కోసం మీరు ప్రత్యేకం గా జగన్మోహన్ రెడ్డిని కలుస్తా అని వర్తమానం పంపించిన కూడా చంద్రబాబు సొంత ఇంటి మనిషి ఆయన నాతో కలిస్తే మీ కుటుంబాల మధ్య మనస్పర్ధలు వస్తాయి అని మీకు కావాల్సిన పని చేసిన ఘనత జగన్ మోహన్ రెడ్డి ఇది అన్నారు. జగన్మోహన్ రెడ్డి చేసిన మంచిని మరిచి ఇష్టమొచ్చినట్లు మాట్లాడే నువ్వు నిజమైన సైకో అన్నారు.నువ్వు ఛైర్మెన్ గా ఉన్న బసవతారకం ఆసుపత్రి కి కూడా రాజకీయా లు పక్కనపెట్టి మరీ సీఎంఆర్ ఎఫ్ నిధులు బకాయిలు లేకుండా చేసిన ఘనత జగన్ మోహన్ రెడ్డి దే అన్నారు. అలాంటి మంచి మనిషి ని తూలనాడటానికి నీకు నోరు ఎలా వచ్చింది వారు ప్రశ్నించారు.జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీ కి వస్తే ఎక్కడ మీ ఆగడాలు,మోసాలు ప్రజలకు తెలుస్తా యో అని ఆయన ను అసెంబ్లీ కి రానివ్వకుండా నాటకాలు ఆడుతూ అసెంబ్లీ లో డ్రామాలు ఆడుతున్నారన్నారు.చిరంజీవి ని బాలకృష్ణ అవమానించిన కూడా నోరు ఎత్తి ఖండించలేని దయనీయ స్థితిలో పవన్ కళ్యాణ్ పార్టీ కేడర్ ఉంది అన్నారు. ఈ కూటమి ప్రభుత్వం లో మిత్ర పక్షాలకు కూడా మాట్లాడే స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు లేకుండా పోయాయి అన్నారు.అప్పట్లో మహిళల ను కించపరిచేలా అవమానకరంగా మాట్లాడి, ఇప్పుడు అసెంబ్లీ లో కూడా చెత్తవాగుడు వాగుతూ అన్నింటికీ మెంటల్ సర్టిఫికెట్ సాకు గా చూపే నువ్వు ఇకనైనా బుద్ధి గా మాట్లాడితే బాగుంటుంది అన్నారు. ఇంకోసారి పునరావృతం కాకుండా ఉంటే మంచిది అని వైసీపీ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోబలిజ సంఘం నేత హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జనరేషన్ రోబోటిక్స్ పై విద్యార్థులకు శిక్షణ

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం,మెకానికల్ విభాగం సంబంధించిమూడు రోజుల విద్యార్థుల జాతీయ సదస్సు యంత్ర 2కె 25 ను శుక్రవారంఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమా ప్రారంభోత్సవానికి ముఖ్య అధితులు గా , డిప్యూటీ జనరల్ మేనేజర్ ప్రభాస్ రంజన్, యురేనియం కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్, తుమ్మలపల్లి, వసంత్ కుమార్, న్యూటెక్ బయోసై న్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, పులివెందుల వి. అజయ్ తేజా, అసిస్టెంట్ సెక్రటరీ, గ్రేడ్ వన్ విశాఖపట్టణం పోర్ట్ అథారిటీ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు హాజరయ్యారు. అలాగే కళాశాల ప్రిన్సిపాల్ డి.విష్ణు వర్ధన్ , వైస్ ప్రిన్సిపాల్ ఎం శేష మహేశ్వరమ్మ , మెకానికల్ విభాగాధిపతి ప్రొఫెసర్ వేణుగోపాల్ రెడ్డి ,ఇతర ఉపాధ్యాయులు,విద్యా ర్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి దాదాపు 500 విద్యార్థులు హాజరు ఈ కార్యక్రమంలో నెక్స్ట్ జనరేషన్ రోబోటిక్స్ , ఏఐ, నోడ్ ఎంసీయూ, అలాగే ఆటో డిస్కో ఫ్యూషన్ 360 3%ణ% ప్రింటింగ్ పై విద్యార్థులకు మూడురోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు అని తెలిపారు. అలాగే ముఖ్య అదితి ప్రభాస్ రంజన్ మాట్లాడుతూ మానవుని జీవితంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఐ) మరియు చాట్ జిపిటి యొక్క ప్రాముఖ్యతను మరియు దానివల్ల ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. అలాగే ఇంజనీరింగ్ విద్య యొక్క ప్రాముఖ్యతను, ఈ కళాశాల పూర్వపు విద్యార్థిని అని తన అనుభవాలను మరియు కష్టపడి స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే ఎంతటి విజయాన్ని అయినా సాధించగలం అని అలాగే తను చదివే సమయం లో ఎన్ని కష్టాలు పడ్డాడో విద్యార్థులకు వివరంగా చెప్పారు.

## గజలక్ష్మి దేవికి ప్రత్యేక పూజలు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన గజలక్ష్మీ దేవి విగ్రహానికి గురువారం అరవింద్, కర్ణాకర్ రెడ్డి, మోహన్, ప్రసాద్, వీర లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ దసరా ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని ఇక్కడ కొలువు తీర్చడం జరిగిందన్నారు. ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయడం జరుగుతుందన్నారు. రెండవ తేదీ అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు వారు తెలిపారు. అక్టోబర్ 4వ తేదీ అమ్మవారి నిమజ్జనా కార్యక్ర మం ఉంటుందన్నారు. ప్రతిరోజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే అమ్మ వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకుంటున్నారన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

శనివారం 27, సెప్టెంబర్ 2025

# పాలిటెక్నిక్ కళాశాల హాస్టల్ సమస్యలను పరిష్కరించాలి - ఎస్ఎఫ్ఐ

## - మెస్స్ బిల్లులు తగ్గించాలి - కళాశాల గ్రౌండ్ ను బయటి వ్యక్తులకి లీజ్ ఇవ్వొద్దు.



ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:
తిరుపతిలోని ఎస్ వి పాలిటెక్నిక్ కళాశాల హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భగత్ రవి, జిల్లా ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం పాలిటెక్నిక్ కళాశాల ముందు ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులుఆందోళన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భగత్ రవి, జిల్లా ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ మాట్లాడుతూ పేద విద్యార్థులు దూర ప్రాంతాల నుంచి వచ్చి చదువుతున్నారు అని వారికీ దగ్గర్లో ప్రభుత్వ హాస్టల్ లేక కళాశాల ఎస్ ఎం హెచ్ లో ఉంటూ చదువుతున్నారు అని వారి నుంచి నెలకు 3000 వేల రూపాయలు మెస్స్ బిల్లు లు భారం వేస్తె వారు ఎక్కడి నుంచి తెచ్చి కట్టగలరు తక్షణమే హాస్టల్ మెస్స్ బిల్లులు తగ్గించాలని డిమాండ్ చేశారు. హాస్టల్ లో వాష్ రూమ్స్ క్లినింగ్ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు అని వారం కు ఒకసారి వాష్ చేస్తే మిగిత రోజుల్లో శుభ్రంగా లోపించి అనారోగ్యం కు గురి అయితే ఎవరు భాద్యత అని ప్రశ్నించారు. విద్యార్థులకు సరిపడానంతగా భోజనం పెట్టకుండా రోజు 20-30 మంది రాత్రి ఉపవాసం ఉంటున్నారు అని హాస్టల్ విద్యార్థుల సమస్యలు పై ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం వీడాలి అని అన్నారు. మెనూ కూడ ఇంత వరకు పెట్టకుండా రోజు సాంబార్ అన్నం తో సరిపెట్టడం తో విద్యార్థులు కడుపు నిండా తినలేక పోతున్నారు అని అన్నారు. కళాశాల గ్రౌండ్ లో బయటి వ్యక్తులకు, కోచింగ్ అకాడమీ వారికీ ఇవ్వడం తో కళాశాల విద్యార్థులు ఎక్కడ ఆడుకోవాలి అని తక్షణమే లీజ్ ఇచ్చే ప్రక్రియ ను రద్దు చేసి విద్యార్థులకే ఆడుకోడానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. తక్షణమే విద్యార్థుల సమస్యలు శాశ్వతంగా పరిష్కరించాలని లేని పక్షం లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం అని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు రవీంద్ర, కళాశాల ఎస్ ఎఫ్ ఐ కమిటీ అధ్యక్ష, కార్యదర్శి లు రేవంత్ కుమార్, రంగ స్వామి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పన్ను చెలింపుతో దేశం అభివృద్ధి

## - ఆదాయ పన్ను చెల్లింపు విషయంలో అజాగ్రత్త వద్దు



ప్రజాభూమి ప్రతినిధి - చిత్తూరు:
పన్ను చెలింపుతో దేశం అభివృద్ధి చెందుతుంది అని ఆదాయ పన్నుల శాఖ జిల్లా అధికారి రమణారావు తెలిపారు. శుక్రవారం స్థానిక రాజా మహల్ హొటల్ నందు ఆదాయ పన్నుల చెల్లింపుదారుల అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్కమ్ టాక్స్ జిల్లా అధికారి రమణారావు మాట్లాడుతూ ఆదాయ పన్ను విషయంలో అజాగ్రత్తగా ఉండకుండా చెల్లింపులు చేయాలన్నారు. టాక్స్ పేయర్స్ ప్రభుత్వ నిబంధనల మేరకు కచ్చితంగా తమ ఆదాయానికి సంబంధించిన పన్నులను చెల్లించాలని సూచించారు.ఆదాయపు వివరాలను ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా ఆదాయపన్నుల శాఖ అధికారులకు తెలియజేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి అనుమానాలు ఉన్న ఆదాయ పన్నులు చెల్లింపు అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఇన్కమ్ టాక్స్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్, కార్యాలయ సూపర్వైజర్ అశోక్, భరత్, ఆడిటర్లు రమేష్ బాబు, కు మరేంద్ర చౌదరి సిబ్బంది సుమిత్ కుమార్, గుణశేఖర్లతోపాటు పలువురు టాక్స్ పేర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రంగ సంస్థల్లో విధులు నిర్వహిస్తున్న ఎన్ ఎం ఆర్, మజ్దూర్ వర్కర్ల జీతాల పెంపు జిల్లా కలెక్టర్



ప్రజాభూమిప్రతినిధి - చిత్తూరు
జిల్లాలో ప్రభుత్వ రంగ సంస్థల్లో విధులు నిర్వహిస్తున్న ఎన్ ఎం ఆర్, మజ్దూర్ వర్కర్లకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి కనీస వేతనాలు పెంచుతూ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 16న నిర్వహించిన కనీస వేతనాల పెంపుకు సంబంధించి కమిటీ సభ్యులు చేసిన సిఫారసులను పరిశీలించి, ధరల పేరుగల వ్యత్యాసాన్ని అనుసరించి వేతనాల పెంపు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కనీస వేతనాల పెంపు ఏప్రిల్ 2025 నుండి వర్తిస్తుందన్నారు. గ్రామీణ, మున్సిపాలిటీ, కార్పొరేషన్ పరిధిలో పని చేస్తున్న స్కిల్డ్, సెమీ స్కిల్డ్, అన్ స్కిల్డ్ కేటగిరీ కింద విభజించి వేతనాలను నిర్ణయించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అన్ స్కిల్డ్ వర్కర్లకు రూ.565, సెమీ స్కిల్డ్ కు రూ.593, స్కిల్డ్ కు రూ.624 లుగా మున్సిపాలిటీ పరిధిలో అన్ స్కిల్డ్ వర్కర్లకు రూ.652, సెమీ స్కిల్డ్ కు రూ.685, స్కిల్డ్ కు రూ.719 లుగా కార్పొరేషన్ పరిధిలో అన్ స్కిల్డ్ వర్కర్లకు రూ.712, సెమీ స్కిల్డ్ కు రూ.748, స్కిల్డ్ కు రూ.786 లుగా వేతనాలు నిర్ణయించడం జరిగిందన్నారు.

# సెప్టెంబర్ 27 న ప్రపంచ పర్యాటక దిన వేడుకలు

## రన్ ఫర్ టూరిజం 2 కె రన్ కార్యక్రమం జిల్లా కలెక్టర్

ప్రజాభూమిప్రతినిధి - చిత్తూరు
సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూచనలతో జిల్లాలో సెప్టెంబర్ 27 న శనివారం ప్రపంచ పర్యాటక దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని, ఈ సందర్భంగా చిత్తూరు పట్టణం గాంధీ విగ్రహం నుండి మెసానికల్ గ్రౌండ్స్ వరకు రన్ ఫర్ టూరిజం 2 కె రన్ కార్యక్రమం ఉ.7.00 గం. లకు ప్రారంభించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎస్ ఏ రైటింగ్, వక్తృత్వ పోటీలు, నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమ నిర్వహణకు సంబంధించి మున్సిపల్, పోలీస్, క్రీడా, విద్య శాఖ అధికారులకు బాధ్యతలు కేటాయించడం జరిగిందన్నారు.

# రేపు రన్ శ్రీకాళహస్తి రన్

## - ప్రజల్లో ఆరోగ్య అవగాహనకు 3కె రన్


ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :
ప్రపంచ హృదయ దినోత్సవం సెప్టెంబర్ 29 సందర్భంగా, ఎంజిఎమ్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 28న ఆదివారం ఉదయం రన్ శ్రీకాళహస్తి రన్ (3కె రన్) నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్స్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ తెలిపారు. ఈ 3కె రన్ ఎంజిఎమ్ హాస్పిటల్స్ ప్రాంగణం నుండి ప్రారంభమై, 2 టౌన్ పోలీస్ స్టేషన్ వరకు కొనసాగుతుంది. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, శ్రీకాళహస్తి ప్రజలంతా ఇందులో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. రన్‌లో పాల్గొనదలచిన వారు 7288877300, 7288877308 నంబర్లను సంప్రదించి నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

# శ్రీ శక్తి చాముండేశ్వరి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న తుడా చైర్మన్



ప్రజా భూమి ప్రతినిధి
తిరుపతి రూరల్
తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట క్రాస్ రోడ్, ఎల్ ఎస్ నగర్ నందు వెలసిన శ్రీ శక్తి చాముండేశ్వరి అమ్మవారి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కన్నులు పండుగగా జరుగుతున్నాయి. శుక్రవారం అమ్మవారు లక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్, టిటిడి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి గారు కుటుంబ సమేతంగా అమ్మవారికి పసుపు కుంకుమ, పండ్లు పూలు,పట్టు వస్త్రాలతో సారెను సమర్పించి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సందర్భంగా ఆలయం ధర్మకర్తలు తుడా చైర్మన్ దంపతులను సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం తుడా చైర్మన్ దంపతులు భక్తులకు అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు.

# ఇంగిలాల చిన్న మస్తానయ్యకి నివాళులర్పించిన నేదురుమల్లి



ప్రజాభూమి ప్రతినిధి - వాకాడు
తిరుపతి జిల్లా వాకాడు మండలం వాకాడు గ్రామపంచాయతీ చెందిన ఇంగిలాల మస్తాన య్య గవర్నమెంట్ టీచర్ తండ్రి ఇంగిలాల చిన్న మస్తానయ్య ఇటీవల మరణించినారని తెలుసుకొని ఇంటికి వెళ్లి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురమల్లి రామ్ కుమార్ రెడ్డి అనంతరం మస్తానయ్యని పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు. విరి వెంట వాకాడు ఉప సర్పంచ్ పాపరెడ్డి రాజశేఖర్ రెడ్డి, వాకాడు, కోట, చిట్టమూరు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# నోరు అదుపులో పెట్టుకో... బాలకృష్ణ పై నేదురుమల్లి ఫైర్



ప్రజాభూమి ప్రతినిధి - వాకాడు
తిరుపతి జిల్లా వాకాడులోని నేదురుమల్లి నివాసంలో వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి శుక్రవారం వాకాడు, కోట, చిట్టమూరు మండలాలకు చెందిన వైఎస్ఆర్సిపి నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గురించి మాట్లాడేటప్పుడు బాలకృష్ణ నోరు అదుపులో పెట్టుకోవాలని, శాసనసభలో సంస్కారహీనంగా మాట్లాడడం అత్యంత హేయమని నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలియజేశారు. రాష్ట్రంలో జరుగుతున్న తాజా రాజకీయ పరిణామాల గురించి వారితో చర్చించారు. కూటమి ప్రభుత్వం లో నాయకులు గత నెల నుండి ఒకరి మీద ఒకరు మాట్లాడుకోవడానికి గల కారణాలు ఏమిటని ఆలోచిస్తే మంత్రి వర్గంలో మార్పులు చేర్పులు కారణంగా ఈ విధంగా మాట్లాడుతున్నారని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఒకరికి అమాత్య యోగం పోనుంది, ఆ పోస్ట్ కోసం ఇద్దరు పోరాటం చేస్తుండడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో ఎవరు గట్టిగా మాట్లాడతారో..ఎవరు బాగా కనబడుతుంటారో వారికి గుర్తింపు ఇస్తారని నాయకులు ఇలా వ్యవహరించడం పరిపాటిగా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వంలో కూటమి ప్రభుత్వము ద్వారా రెండు మంత్రి పదవులు తెలుగుదేశం పార్టీకి ఉన్నాయని ఆంధ్ర రాష్ట్రం లో ఒక మంత్రి పదవి ఖాళీగా ఉందని దానిని ఫిల్ చేయడానికి ప్రయత్నంలో భాగంగా అసెంబ్లీలో ఒకరి మీద ఒకరు మాట్లాడుకోవడం వాస్తవాలకు విరుద్ధంగా అబద్ధాలు చెబుతూ లేని విషయాలును చెబుతూ అటు జనసేన నుండి మద్దతు వస్తాదని ఉద్దేశంతో చిరంజీవిని అవమానపరిచారని లేని కథను చెప్పారు కామినేని శ్రీనివాస్ రావు మంత్రి వర్గంలో పని చేశారు. వివాద రహితుడు కానీ ఇప్పుడున్న రాజకీయం చంద్రబాబు నాయుడు స్క్రిప్ట్ ఇస్తే జనసేనగాని బిజెపిగాని వారు చెప్పింది చెప్పాలి. కామినేని శ్రీనివాసరావు చెప్పినటువంటి మాటలు అవాస్తవమని అమెరికాలో ఉన్న చిరంజీవి పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి సాధారణంగా ఆహ్వానించారు. మర్యాద పూర్వకంగా కలిశారు అని కోవిడ్ సందర్భంగా ఐదు మందిని రమ్మన్నారు, వచ్చిన మాతో మాట్లాడినారు అని దాని ప్రకారం జీవో విడుదలైనది అని దాని వల్లన ఫిలిం ఇండస్ట్రీ బాగుపడింది అని జీవో ప్రకారమే ఇప్పుడు కూడా టికెట్ రేట్లు పెంచడం ప్రొడ్యూసర్ నట కుమార్ చెప్పారని అన్నారు. చిరంజీవి ఆ విషయాలన్నీ పత్రిక ప్రకటన ద్వారా వివరణ ఇచ్చారు అని చెప్పారు. కామనేని శ్రీనివాసరావు మాటలకు బాలకృష్ణ బదులిస్తూ అసెంబ్లీలో లేని మా అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని దుర్భాసలాడుతూ వారు పెట్టిన పేరు ఆ పేరును మా అధినేతను నా నోటితో నేను అనలేనని కానీ ఆ విధంగా సంబోధించడం చాలా తప్పు అని అన్నారు. ఏ పార్టీ వ్యక్తి అయినా నోటిని అదుపులో పెట్టుకొని ఒక విషయాన్ని తెలియజేయాలనుకున్నప్పుడు సబ్జెక్టు ప్రకారం తెలియజేయాలి. మీరు వాడుకునే భాషలో మీ కన్నా సంస్కారం ఉండి, మంచి పనులు చేస్తున్న జగన్మోహన్ రెడ్డిని ఆ విధంగా సంబోధించడం తప్పు అని అన్నారు. పేర్ని నాని చెప్పినట్లు అఖండ విజయం సమయంలో జగన్మోహన్ రెడ్డిని కలుస్తానని వచ్చిన బాలకృష్ణకి ఏమి కావాలో పని చేసి పెట్టండి అన్న మంచి బుద్ధి, సంస్కరణ వర్ధంగా స్పందించి చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి. బాలకృష్ణ ఈ విధంగా మాట్లాడగల కారణం ఏమిటి అంటే ఎన్ టి రామారావు వారసుడు, రామారావు నా రాజకీయ వారసుడు అని చెప్పిన వ్యక్తి, ముఖ్యమంత్రి బామ్మర్ది, బాలకృష్ణ అల్లుడు మంత్రి పదవిలో ఉండగా బాలకృష్ణ పేరును ఫిలిం ఫంక్షన్‌కి వారి పేరును 9వ పేరుగా ఈ కూటమి ప్రభుత్వం పెట్టింది. బాలకృష్ణని అవమానించాలని ఉద్దేశంతో చంద్రబాబు నాయుడు ఇలా చేశారని చెప్పారు. ఎందుకంటే ఈ లిస్టు ముఖ్యమంత్రికి తెలియకుండా ఉంటుందా అని అన్నారు. ఈ విధంగా ఎందుకు చేశారంటే దీనికి మంత్రిగా ఉన్నది జనసేన సంబంధించిన దుర్గేష్ ను తప్పు పట్టాలనే ఉద్దేశంతో ఈ విధంగా చేశారు. ఎందుకు చేశారంటే జనసేన పార్టీని గురించి మాట్లాడగలిగే వ్యక్తి బాలకృష్ణ ఒక్కరే కాబట్టి ఆ రోజుల్లో కూడా చంద్రబాబు నాయుడు, హరికృష్ణని ఈ విధంగా వాడుకున్నారు. చంద్రబాబు నాయుడు భవిష్యత్తులో వారి కుమారుడికి ఎవరు అడ్డు ఉండకూడదనే ఉద్దేశంతో ఇలా చేస్తున్నారని చెప్పారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరూ కూటమి ప్రభుత్వం చేస్తున్నటువంటి అరాచకాలను గమనించాలని చెప్పారు. బాలకృష్ణ, కూటమి నాయకులు అందరూ గుర్తుపెట్టుకోవాలి. మా నాయకులు జగన్మోహన్ రెడ్డి ఎంత సంస్కార వంతుడో మీకు తెలిసిన మీరు ఒప్పుకోరు మీరు ఏదో పదాలు వాడినంత మాత్రాన వారి యొక్క మంచితనం ఎక్కడికి పోదని చెప్పారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజల కోసం ఎప్పుడు పరితపించే వ్యక్తి మన జగన్మోహన్ రెడ్డి. రాబోయే ఎన్నికల్లో విజయం సాధించి మరల ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అవుతారని అన్నారు...

# శ్రీ మూలస్థాన ఎల్లమ్మకు పట్టు వస్త్రాలను సమర్పించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి దంపతులు



ప్రజా భూమి ప్రతినిధి
తిరుపతి రూరల్
శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దేవతకు దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పుష్కరించుకొని ఆదిదంపతులు ఆదర్శ దంపతులు శ్రీమతి మౌనిక శ్రీ డాలర్స్ దివాకర్ రెడ్డి సాంప్రదాయ బద్ధంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి మ్రొక్కులు తీర్చుకొన్నారు. టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి తిరుపతి తుడా ఛైర్మెన్ టిటిడి బోర్డు సభ్యులు డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి దంపతులను ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అర్చకులు పూర్ణకుంభంతో ఆదిదంపతులు శ్రీమతి మౌనిక డాలర్స్ దివాకర్ రెడ్డి స్వాగతించారు. అనంతరం వేద పండితులు తిరుపతి తుడా ఛైర్మెన్ టిటిడి బోర్డు సభ్యులు డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డికి వేద మంత్రాలతో తలపాగా కట్టి అమ్మవారి శేష వస్త్రం కప్పి తలపై పట్టు వస్త్రాలు పెట్టి మేళతాళాలతో వేద మంత్రోచవాలతో ఆదిదంపతులు శ్రీమతి మౌనిక శ్రీ దివాకర్ రెడ్డి లు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చనలు నిర్వహించి జగన్మాతను భక్తి శ్రద్ధలతో పూజించారు. తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట పంచాయతీ చెంచువారి కాలనీలో వెలసిన శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.. అందులో భాగంగా శుక్రవారం తుడా చైర్మన్, టిటిడి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి కుటుంబ సమేతంగా అమ్మవారికి పసుపుకుంకుమ, పండ్లుపూలు, పట్టు వస్త్రాలతో సారెను సమర్పించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ధర్మకర్తలు తుడా చైర్మన్ దంపతులను ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని,తీర్థ ప్రసాదాలను అందజేయగా అర్చకులు వేదఆశిర్వచనం అందజేశారు. అనంతరం భక్తులకు తుడా చైర్మన్ టిటిడి బోర్డు సభ్యులు డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి దంపతులు అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు.

# దసరా సెలవుల్లో విద్యార్థులకు అవగాహన సదస్సు

## - వృత్తిపరమైన కోర్సులపై ప్రాక్టికల్ శిక్షణ



ప్రజా భూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :
పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో వొకేషనల్ కోర్సుల భాగంగా ఎలక్ట్రానిక్స్, ఆటోమోటివ్ కోర్సులను ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల సమక్షంలో పట్టణంలోని ఎలక్ట్రానిక్స్, ఆటోమోటివ్ షోరూమ్‌లను సందర్శించి, వాటి పనితీరు గురించి ఇంజనీర్లు, టెక్నీషియన్ల నుండి ప్రత్యక్ష అవగాహన పొందారు. ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య మాట్లాడుతూ విద్యార్థులు తమ విరామ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని సూచించారు. ఈ వొకేషనల్ కోర్సులో ఆటోమోటివ్ రంగంలో 40 మంది, ఎలక్ట్రానిక్స్ రంగంలో 24 మంది విద్యార్థులు చేరినట్లు తెలిపారు. కోర్సు పూర్తయ్యిన తరువాత విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ సర్టిఫికెట్లు అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్స్ ట్రైనర్ అనిల్‌కుమార్, ఆటోమోటివ్ ట్రైనర్ కుమారి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కమలాత్మికా దేవి అలంకరణలో భక్తులకు దర్శనం



ప్రజా భూమి ప్రతినిధి బి రామచంద్రపురం
రామచంద్రపురం మండలం రాయల చెరువు కట్ట దగ్గర వెలసియున్న శ్రీ శక్తి పీఠం నందు శుక్రవారం శ్రీ దశమహావిద్యా దేవతల దివ్యోత్సవములు, ఐదవ రోజు కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. శ్రీ కమలాత్మికా దేవికి విశేష పంచామృత అభిషేకం, హొమం మరియు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం శ్రీ మరకత శక్తికాళీ దేవికి శ్రీ కమలాత్మికా దేవి రూప అలంకరణలో , విశిష్ట పూజ, హొమము, పూర్ణాహుతి నిర్వహించారు. స్త్రీమూర్తులకు సువాసిని పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమనికి దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని గురువుల, దేవతల అనుగ్రహమును పొందారు. కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో నూతన అన్నదాన భవనం ప్రారంభోత్సవం చేశారు. అందరికీ అన్న ప్రసాద వితరణ చేయడము జరిగినది. సాయంత్రం కళాకారులచే గాన కచేరి, జగద్గురువుల దివ్య సమక్షంలో పూజ్యశ్రీ మాతాజీ వారిచే శ్రీ మరకత శక్తికాళీ దేవికి శ్రీ కమలాత్మికా దేవి రూప అలంకరణలో శ్రీ కమలాత్మికా దేవికి దర్బారు సేవా నిర్వహించారు.

# సింహ వాహనంపై యోగ నరసింహ స్వామిగా భక్తులకు దర్శనం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్
తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలో వెలిసి ఉన్న శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మూడవ రోజు ఉదయం సింహ వాహనంపై యోగ నరసింహుని అవతారంలో కొలువు దీరిన శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి. సింహ వాహన సేవకు తిరుచానూరు, ముండ్ల పూడి, పాడిపేట, బ్రాహ్మణ పట్టు పంచాయతీల నుంచి స్వామి వారికి సారె తెచ్చిన భక్తులు సారె తీసుకువచ్చిన భక్తులకు సాదర స్వాగతం పలికిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి సింహ వాహన సేవలో పాల్గొన్న చెవిరెడ్డి లక్ష్మీ, చెవిరెడ్డి రఘునాథ రెడ్డి, చెవిరెడ్డి మంజుల దంపతులు సింహ వాహనంపై అభయ హస్తంతో అశేష భక్త జనులను ఆశీర్వదించిన యోగ నరసింహుడు -బ్రహ్మోత్సవాల్లో సింహ వాహనంకు అత్యంత వైశిష్ట్యం ఉండటంతో తరలి వచ్చిన భక్తజనం.దేవ దేవునికి కర్పూర హారతులు పట్టి మొక్కులు తీర్చుకున్న భక్తులు



# సిద్దవరం, బ్రిడ్జికి పల్లమాల, మడుగు బ్రిడ్జికి పొంచి ఉన్న ప్రమాదం

- సామర్థ్యం మించి ఓవర్ లోడ్‌తో ఇసుక టిప్పర్లు
- అభివృద్ధి పేరుతో ఫ్యాక్టరీలు నిర్మిస్తున్న ప్రైవేట్ కంపెనీలు
- అభివృద్ధి మాటున కాలుష్యం కోరల్లో తీరప్రాంత పల్లెలు
- రోడెక్కాలి అంటే భయపడుతున్న ప్రజలు
- కట్టడి చేయలేని అధికారులు...కనీసం పర్యవేక్షణ అయినా ఉందా..
- అభివృద్దేనా...ప్రజల క్షేమం అవసరం లేదా..






ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట మండలంలోని సిద్దవరం బ్రిడ్జి, చిల్లకూరు మండలంలోని పల్లమాల బ్రిడ్జి ప్రమాదంలో ఉన్నాయి. క్రిస్ సిటికి ఇసుక తరలించే భారీ వాహనాలు కారణంగా రెండు బ్రిడ్జిలకు ప్రమాదం పొంచి ఉందని స్థానిక ప్రజలు, రైతులు అంటున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా సామర్థ్యం మించి ఓవర్ లోడ్ తో ఇసుకను ఈ మార్గాల గుండా యమదిన్నెపాలెం వద్ద నిర్మాణం జరుగుతున్న క్రిస్ సిటికి ఇసుకను తరలిస్తున్నారు. ఈ క్రమంలో భారీ వాహనాలు పల్లెల్లో రోడ్లను ధ్వంసం చేస్తూ దుమ్మును ఎద జల్లుతున్నాయి. ఇసుకను తరలించే భారీ వాహనాల కారణంగా కోట మండలంలోని తీరప్రాంత గ్రామాలకు ఏకైక మార్గమైన సిద్దవరం బ్రిడ్జి ప్రమాదంలో ఉందని స్థానికులు వాపోతున్నారు. ఇటు చిల్లకూరు మండలంలోని పల్లమాల వద్దనున్న బ్రిడ్జి అదే పరిస్థితి నెలకొని ఉంది. ముదు వేల ఎకరాలకు సాగు నీరు అందించే పల్లమాల మడుగు బ్రిడ్జి ప్రమాదంలో పడితే ఇక రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఆర్ అండ్ బి అధికారులు, ఇటు రవాణాశాఖ అధికారులు పర్యవేక్షణ లేకపోవడం గమనార్హం. కోట్ల రూపాయల వెచ్చించి నిర్మించిన బ్రిడ్జిలు ప్రమాదంలో ఉండడమే కాక ఈ వాహనాలు వల్ల వచ్చే దుమ్ముధూళి కారణంగా ప్రజలు రోగాల భారినపడే ప్రమాదం లేకపోలేదని ప్రజలు వాపోతున్నారు. సంభందిత అధికారులు చర్యలు చేపట్టాలని రైతులు ప్రజలు కోరుతున్నారు...

# వంద రోజులు దాటిన చెవిరెడ్డి అక్రమ నిర్భంధం


## నమ్ముకున్న నాయకుని కోసం తరలి వెళ్లిన క్యాడర్ - విజయవాడ ఏసీబీ కోర్టులో నేతల ఎదురు చూపు

ప్రజాభూమి ప్రతినిధి – చంద్రగిరి

కూటమి ప్రభుత్వం చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డిని అక్రమంగా లిక్కర్ కేసులో అరెస్టు చేసి జైలులో నిరభందించి వంద రోజులు దాటేయడం, బెయిల్ రాకుండా ప్రభుత్వం కుట్రలు చేస్తుండటంతో చంద్రగిరికి చెందిన పార్టీ నేతలు, కార్యకర్తలు చెవిరెడ్డి కోసం విజయవాడ తరలి వెళ్లారు. ఆయనను అభిమానించే చంద్రగిరి పార్టీ నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ..అందరికీ మంచి చేసే చెవిరెడ్డిని ఇంతలా వేదిస్తారా? ఛీ ఛీ అంటూ అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా చెవిరెడ్డి తప్పు చేయరని భావించే చంద్రగిరి ప్రజలు చెవిరెడ్డికి ఆయన కుటుంబానికి అండగా నిలబడుతున్నారు. ముఖ్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ మొత్తం చెవిరెడ్డికి అండగా నిలవడమే కాదు ఆయనను చూడటం కోసం ప్రతి వాయిదాకు విజయవాడ బయలుదేరి వెళుతున్నారు. తమ నాయకుడు పడే కష్టాలను కళ్లారా చూస్తున్న వారంతా ఈ ప్రభుత్వం చేసే రాజకీయ కక్షలను ఎండగడుతున్నారు. ఇంత కాలం చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా ప్రత్యక్ష ఆందోళనలు చేసి తమ ఆవేదనను బహిర్గతం చేసిన పార్టీ క్యాడర్ మొత్తం ఇప్పుడు విజయవాడ కోర్టుకు వెళ్లి తమ నాయకుని కోసం ఎదురు చూస్తోంది. విజయవాడ జిల్లా జైలు నుంచి కోర్టుకు తీసుకువచ్చిన చెవిరెడ్డిని చూసి అన్నా..ఇంకా ఎంత కాలం నిర్బంధిస్తారు..ఎంత అన్యాయం అన్నా..అధికారంలో ఉన్నపుడు మనం టీడీపీ వాళ్లకు కూడా మంచే చేశాం..వాళ్లు ఇలా చేయడం ఏమిటి అన్నా..అంటూ పలువురు నేతలు తమ ఆవేదనను వ్యక్తం చేయగా చెవిరెడ్డి స్పందిస్తూ అన్నింటికీ కాలమే సమాధానం చెబుతుంది. రాజకీయాల్లో ఇవి సహజం..తప్పదు భరించాలని క్యాడర్ లో ధైర్యం నింపారు. ఏదైతేనేం..మీ వెంట మేమున్నాం. ఈ ప్రభుత్వం మిమ్మల్ని ఎంతలా బాధ పెడుతుందో ప్రతి ఒక్కరికీ తెలియ పరుస్తామని తెలిపారు...



# ఆలత్తూరు సచివాలయ పరిధిలో అసంపూర్తిగా రైతు భరోసా కేంద్ర భవనం



ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని ఆలత్తూరు సచివాలయాన్ని ఇంచార్జ్ ఎంపీడీవో మోతి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సచివాలయం పరిధిలో నిర్మాణంలో ఉన్న రైతు భరోసా కేంద్ర భవనం పనులు ఇంకా అసంపూర్తిగానే ఉండటాన్ని ఆమె గమనించారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు, సబ్సిడీ పథకాల వంటి సదుపాయాలు అందించాల్సిన కేంద్రం నిర్మాణం నిలిచిపోవడంతో నెలల తరబడి సమస్యలు ఎదురవుతున్నాయని స్థానికులు ఎంపీడీవో దృష్టికి తీసుకువచ్చారు. భవనం పూర్తి కాకపోవడం వల్ల రైతులు సమీపంలోని ఇతర గ్రామాలకు వెళ్లి సేవలు పొందాల్సి వస్తోంది. ప్రత్యేకంగా వర్షాకాలంలో రవాణా సమస్యల కారణంగా మరింత ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పనులను పునఃప్రారంభించి భవనం పూర్తి చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ విషయం పై స్పందించిన ఎంపీడీవో మోతి సంబంధిత అధికారులతో చర్చ జరిపి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి రైతులకు అవసరమైన సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు...

# టిప్పర్ ఢీకొని 10 మూగజీవాల మృతి

ప్రజాభూమి ప్రతినిధి – చిల్లకూరు




తిరుపతి జిల్లా చిల్లకూరు మండల పరిధిలోని చింతవరం గ్రామ సమీపంలో శుక్రవారం అతివేగంతో అధిక లోడుతో వెళ్తున్న టిప్పర్ లారీ గొర్రెల మీదకు దూసుకెల్లడంతో 10 గొర్రెలు అక్కడకక్కడే మృతి చెందగా మరో 10 గొర్రెలకు తీవ్ర గాయాలయ్యాయి స్థానికుల సమాచారం మేరకు మెగా కంపెనీ కు చెందిన గ్రావెల్ లారీ డ్రైవర్ మద్యం మత్తులో ఉండడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది దీంతో ఆగ్రహించిన గ్రామస్తులు లారీని ఆపివేసి లారీలను కథల నివ్వమని తెగేసి చెప్పడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న మెగా కంపెనీ యాజమాన్యం లారీ డ్రైవర్ను అక్కడ నుంచి పంపివేసి అనంతరం రైతు కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# చింతవరం అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి – చిల్లకూరు



తిరుపతి జిల్లా చిల్లకూరు మండలం చింతవరం అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం 8 వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు మరియు పెంచలకోన మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ తానంకి నానాజీ సూచనల మేరకు చింతవరం తెలుగుదేశం పార్టీ నాయకులు కొమరి సాయిబాబా, పసల వెంకటేశ్వర్లు, దువ్వూరు ఉదయ్ శేఖర్ రెడ్డి, పైడా వేణు గోపాల్, మేకల కిషోర్ మరియు అంగన్వాడీ సూపర్ వైజర్ కాటి పద్మావతి వారి సిబ్బంది పాల్గొని కార్యక్రమని జయప్రదం చేశారు అనంతరం పండ్లు పోషక పదార్థాలు పంచిపెట్టారు.

# శ్రీ మహాలక్ష్మీ దేవిగా శ్రీ శక్తి చాముండేశ్వరి అమ్మవారు అభయం

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి రూరల్



తిరుపతి రూరల్ తుమ్మలగుంట క్రాస్‌రోడ్డు యల్ఎస్ నగర్ కాలనీలోని శ్రీ శక్తి చాముండేశ్వరి దేవి ఆలయంలో జరుగుతున్న దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు శుక్రవారం శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకరణలో శ్రీ శక్తి చాముండేశ్వరి దేవి భక్తులకు అభయమిచ్చారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకలు, హొమాలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదానం చేశారు. ఈ ఉత్సవాలకు ఉభయదారులుగా మునిరాజ్, చంద్రబాబు, బి. విజయరాఘవరెడ్డి, మునికృష్ణరెడ్డి, శంకర్ నాయుడు, వెంకటేశ్వరరెడ్డి, బ్రాహ్మనందరెడ్డి, మురగయ్య, పుష్పావతి, శ్రీహరి రెడ్డి, ఎస్కె.పాపమ్మ, అప్పిరెడ్డి, రవీంద్రరెడ్డి, చంద్రబాబు, నాయుడు, మాధవి, దంపతులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా తుడా ఛైర్మన్, టిటిడి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్‌రెడ్డి దంపతులు, మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ, బిజెపి రాష్ట్ర నాయకులు పి.నవీన్ కుమార్‌రెడ్డి దంపతులు హాజరయ్యారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఉభయదారులు, ముఖ్య అతిథులను ఆలయ ధర్మకర్త బిరుదాల.భాస్కర్‌రెడ్డి పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారి తీర్థప్రసాదాలు, అమ్మవారి చీరలు, చిత్రపటాలు బహుకరించి సత్కరించారు. భక్తులకు సౌకర్యాలన్నీ ఆలయ ధర్మకర్త ఆధ్వర్యంలో ఆలయ పురోహితులు, సిబ్బంది సమర్థంగా నిర్వహించారు...

# శ్రీశ్రీ నల్ల గంగమ్మ తల్లి శ్రీశ్రీ మహాలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనం

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



దసరా మహోత్సవంలో భాగంగా బహుదూర్ పేట తెట్టు వద్ద వెలసిన శ్రీశ్రీ నల్లగంగమ్మ తల్లి నాలుగవ రోజు శ్రీశ్రీ మహాలక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు శుక్రవారం దర్శన మిచ్చిన అమ్మవారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. శ్రీశ్రీ నల్ల గంగమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ కంటా. రమేష్, ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు...

# మద్యం మత్తులో స్వర్ణముఖి నది గేట్లు మీద వ్యక్తి వీరగం

ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు



తిరుపతి జిల్లా వాకాడు గ్రామానికి చెందిన బట్ట.మణి అలియాస్ చిన్నెయ్య పుష్ప శుక్రవారం స్వర్ణముఖి బ్యారేజ్ గేట్ల రోపును పట్టుకుని దిగి గేట్ బెడ్ మీద పడుకున్నాడు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నా ప్రమాదాన్ని యువకుడు లెక్క చేయక పోవడంతో గ్రామస్తులు అక్కడికి చేరుకొని పైకి రమ్మని ఎంత బతిమిలాడినా రాలేదు. ఆ యువకుడు గతంలోనూ రెండు సార్లు మద్యం మత్తులో సెల్‌ఫోన్ టవర్ ఎక్కిన సందర్భాలు కూడా ఉండడంతో గ్రామస్తులు కోటలోని అగ్నిమాపక సిబ్బందికి తెలియజేశారు. సిబ్బందికి సమాచారంతో వెంటనే వచ్చి సురక్షితంగా ఆ యువకుడిని ఒడ్డుకు చేర్చారు. వాకాడు పోలీస్ హెడ్ కానిస్టేబుల్ బాబి జాన్, అగ్నిమాపక సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకొని అతనని సురక్షితంగా కాపాడడంతో బంధువులు గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు...

# ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

## -ఏ.ఐ.టి.యు.సి. జిల్లా అధ్యక్షులు ఎన్.చంద్రశేఖర్ రెడ్డి డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు



ఈ రోజు స్థానిక నారాయణద్రి హాస్పిటల్ శ్రీశ్రీ వరహాల గంగమ్మ తల్లి ఆటో స్టాండ్ నందు ఐదు పూజ కార్యక్రమాలు జరిగినవి. ఈ కార్యక్రమానికి ఏ.ఐ.టి.యు.సి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్. చంద్ర శేఖర్ రెడ్డి, కేతరి రాధాకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ..వాహన పూజ చాలా ప్రార్థన గలది మీరందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అందరూ అన్నదమ్ముల వలె ఐక్యంగా ఉండాలని మన పూర్వీకులు ఇలాంటి కార్యక్రమాలను ఐక్యత చాటుతూ నవరాత్రి ఉత్సవాలను జరుపుకొనుట మన ఆచారం. అందులో భాగంగా ఈ రోజు మీ ఆటో స్టాండ్ నందు ఆయుధ పూజ జరుపుకున్నందుకు మమ్ములను ఆహ్వానించినందుకు మీ అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు అనేక హామీలను ఇచ్చి గెలిచిన తర్వాత విస్మరించడం సరైనది కాదని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని పక్షంలో ఈ ప్రభుత్వం పై కార్మికులు కన్నెర్ర చేస్తారని గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి కూడా పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్.శివ. అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, ఏ.ఐ.టి.యు.సి నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి.రవి, ప్రమీల, నాగభూషణం, బాలకృష్ణ, ఖాదర్ భాష, హరినాథ్ రెడ్డి, మురళి, తదితరులు పాల్గొన్నారు...

# భీమవరం గ్రామానికి చెందిన విజయకుమారి మృతి

## విజయకుమారి పార్థివదేహానికి నివాళులర్పించిన యువ నాయకుడు పులివర్తి వినీల్

ప్రజాభూమి ప్రతినిధి – చంద్రగిరి



చంద్రగిరి మండలం పరిధిలోని భీమవరం గ్రామానికి చెందిన విజయకుమారి మృతి చెందిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న యువ నాయకుడు పులివర్తి వినిల్ స్థానిక నాయకులతో కలసి విజయకుమారి పార్థివదేహనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# 8వ రాష్ట్రీయ పోషణమాసం

## -సూపర్వైజర్ కె.హేమలత

ప్రజభూమి ప్రతినిధి – నాయుడుపేట



తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం కలిపేడు గ్రామంలో 8వ రాష్ట్రీయ పోషణ మాసం 2025 ఏర్పాటు చేయడం జరిగింది. కలిపేడు సచివాలయం పరిధిలో గల అంగన్వాడి కేంద్రాల నందు పురుషుల భాగస్వామ్యం సెక్షన్ లో భాగంగా విద్యార్థుల తండ్రులతో పోషణ చౌపాల్ మరియు వెయ్యి రోజులలో మెదడు అభివృద్ధి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు పోషక ఆహారం అందించే అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కే.హేమలత, డాక్టర్ శంకరయ్య హెల్త్ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు...

# బి.ఎన్.కండ్రిగ సచివాలయంలో ఆధార్ సేవలు పునఃప్రారంభం

ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని బుచ్చినాయుడు కండ్రిగ సచివాలయంలో శుక్రవారం నాడు నూతన ఆధార్ సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కేంద్రంలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ఆధార్ సంబంధిత అన్ని సేవలను ప్రజలకు అందుబాటులో ఉంచనున్నారు. ప్రత్యేకంగా స్కూలు విద్యార్థులు, యువకులు, వృద్ధులు సహా గ్రామ ప్రజలు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మండల అధికారులు సూచించారు. ఈ ఆధార్ కేంద్రం 15 రోజుల పాటు సేవలు అందించనుంది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు....



ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

శనివారం 27, సెప్టెంబర్ 2025

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్: జిల్లా కలెక్టర్

**జీఎస్టీ తగ్గింపు ఫలాలు తెలియజేసేలా ప్రచారం చేయాలి • సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 19 వరకు ప్రచార కార్యక్రమాలు**



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్: జీఎస్టీ 2.0 తగ్గింపు ఫలాలు ప్రతి గడపగడపకు తెలియజేసేలా ప్రణాళికతో నెల రోజుల పాటు సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 19 వరకు జీఎస్టీ సెలబ్రేషన్స్ జరపాలని, విస్తృత ప్రచార, అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోనీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జీఎస్టీ 2.0 ( సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్) ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, డిఆర్ఓ నరసింహులు, ఎస్ డి సి లీగల్ సెల్ డిప్యూటీ కలెక్టర్ రోజ్మాండ్ , జీఎస్టీ 2.0 జిల్లా నోడల్ అధికారి మరియు అడిషనల్ కమిషనర్ నాగేంద్ర, డిప్యూటీ కమిషనర్ విజయలక్ష్మి, అసిస్టెంట్ కమిషనర్ల తో కలిసి మున్సిపల్ కమిషనర్ లు, ఆర్డీవోలు, తాసిల్దార్ లు, ఎంపీడీవోలు, సచివాలయ సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము ఈనెల 22 నుండి చాలా వస్తువులపై జీఎస్టీ పన్ను 12 శాతం నుంచి ఐదు శాతం వరకు తగ్గించిందని, 5 స్లాబ్ నుంచి 2 స్లాబ్ కు తగ్గించిందని, ఈ తగ్గించిన ధరలు జిల్లాలోని ప్రతి గడపగడపకు చేరాలని తెలిపారు. అందుకు తగిన కార్యచరణ ప్రణాళికల అమలుపై దృష్టి పెట్టాలన్నారు. ఈ గణనీయ తగ్గింపు వలన ప్రజలందరికీ సేవింగ్స్ అవుతుందని తెలిపారు. ప్రజలు రోజువారి కొనే ఉత్పత్తుల పైన, ఖర్చులలో ఎంత తగ్గింపు జరిగిందని దాని వలన వారు ఎంత లాభం పొందుతున్నారు అనే విషయాలపై ప్రయోజనాల గురించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు నెలరోజుల పాటు జిల్లా వ్యాప్తంగా గడపగడపకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. తగ్గిన రేట్ల ప్రకారం వస్తు సేవల ధరలు ఆరోగ్యం మరియు విద్యా సేవలు రంగం, కిరాణా సామాగ్రి, పాలు, చపాతి, రోటీ, పన్నీరు, పాలు, వెన్న, తదితర ఉత్పత్తులు తగినట్లుగా తెలిపారు. తగ్గిన ధరలు గ్రామ మరియు మండల స్థాయిలో గల వినియోగదారులకు తెలిసేలా అన్ని ప్రభుత్వ విభాగాలతో సమన్వయం చేసుకొని విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. తగ్గిన ధరలపై జిల్లాలోని నియోజకవర్గ, మండల గ్రామస్థాయి వరకు నోడల్ ఆఫీసర్ నియమించి వారి ద్వారా సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ జిల్లా స్థాయి ప్రచారాన్ని నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అన్ని రకాల అవగాహన కార్యక్రమాలను సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 19 తేదీ వరకు వస్తు సేవలకు సంబంధించిన ప్రభుత్వ విభాగాల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఈ నోడల్ కమిటీలు పనిచేస్తాయని తెలిపారు. కావున వారి శాఖలకు సంబంధించి క్షేత్రస్థాయి వరకూ ఈ కార్యక్రమాన్ని తీసుకువెళ్ళి విజయవంతంగా నిర్వహించేందుకు వీలుగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిఎస్టి 2.0 వల్ల రాష్ట్రానికి 8 వేల కోట్ల రూ.లు నష్టం వాటిల్లుతున్నప్పటికీ ప్రజలకు ఆమేరకు లబ్ది చేకూరుతున్న నేపథ్యంలో ప్రభుత్వం దీనిని స్వాగతించడం జరిగిందని అన్నారు .జిఎస్టి 2.0 ద్వారా ఏవిధంగా లబ్ది కలుగుతుందనే దానిపై ప్రజలకు విస్తృతంగా తెలియజేసి వారిలో పూర్తి అవగాహన కల్పించేందుకు నెలరోజుల పాటు ఈ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఈ ప్రచార కార్యక్రమం పర్యవేక్షణ విజయవంతంగా నిర్వహణకు జిఎస్టి చాంపియన్స్ పేరిట జిల్లా స్థాయిలో జెసి నోడలు అధికారిగా జిల్లా జిఎస్టి చాంపియన్ గా, సంబంధిత శాఖల జిల్లా అధికారి వారి శాఖ జిఎస్టి చాంపియన్ గాను, అసెంబ్లీ నియోజవర్గ స్థాయిలో ప్రత్యేక అధికారి,మండల స్థాయిలో ఎంపిడిఏ,మున్సిపల్ కమీషనర్,గ్రామ వార్డు సచివాలయాల స్థాయిలో పంచాయితీ సెక్రటరీ, వార్డు అడ్మిన్ సెక్రటరీ జిఎస్టి చాంపియన్ గా ఉంటారని తెలిపారు. నెల రోజుల ప్రచార కార్యక్రమాలలో భాగంగా నాలుగు వారాలలో వివిధ ప్రసార మాధ్యమాలు, సోషల్ మీడియా, డిజిటల్ మీడియా ఫ్లాట్ ఫారం, ఇతర హోర్డింగ్ లు , ఔట్ డోర్ ద్వారా ప్రచారం కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.జీఎస్టీ 2.0 జిల్లా నోడల్ అధికారి మరియు అడిషనల్ కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు ఏ మేరకు ఆదా అవుతుందో ప్రతి కుటుంబానికి తెలియజేసేలా జిల్లాలో వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నాలుగు వారాలలో ప్రతి వారం కూడా వివిధ రకాల అంశాలతో నెలరోజుల పాటు గడపగడపకు ప్రచారాలు చేయడం జరుగుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నాం ఆదిలక్ష్మమ్మ సంవత్సరీకంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం.వాసుదేవ నాయుడు సతీమణి ఉన్నం.ఆదిలక్ష్మమ్మ సంవత్సరికంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల అధ్యక్షుడు కోగిలి.సుబ్రహ్మణ్యం, కోవి చంద్రయ్య నాయుడు, శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మొద్దుమూడి రవి, మున్నా రాయల్, జై శ్యామ్ రాయల్, శ్రీవారి.సురేష్, పెరుమాళ్ చౌదరి, కుమార్, యశ్వంత్ రెడ్డి, జీవీకే రెడ్డి పాల్గొన్నారు...

## అసెంబ్లీ వేదికపై బొజ్జల గళం...

**– స్థానిక పరిశ్రమల్లో స్థానికులకు 30% రిజర్వేషన్**



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ : రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో శుక్రవారం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి స్థానికుల పక్షాన గళం విప్పారు. స్థానిక పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగావకాశాల్లో అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమలు స్థానికులకు కాకుండా స్థానికేతరులకు ఉపాధి కల్పిస్తూ ప్రజల పొట్ట కొస్తున్నాయని విమర్శించారు.. నూతనంగా ఏర్పడే పరిశ్రమల్లోనూ, ఇప్పటికే ఉత్పత్తి కొనసాగిస్తున్న పరిశ్రమల్లోనూ కనీసం 30 శాతం రిజర్వేషన్ స్థానికులకు తప్పనిసరిగా కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భూములు ఇచ్చి పరిశ్రమల ఏర్పాటుకు తోడ్పడిన స్థానికులకు న్యాయం చేయడం ప్రభుత్వ ధర్మమని బొజ్జల సుధీర్ రెడ్డి స్పష్టం చేశారు.

## అక్టోబర్ 5వ భక్త కనకదాసు విగ్రహావిష్కరణ



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి

తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ కూడలి వద్ద కురబ, కురవ, కులాల ఆరాధ్య దైవం భక్త కనకదాసు విగ్రహావిష్కరణ అక్టోబర్ 5వ తేదీన చేయనున్నట్లు కనకదాస విగ్రహ ఆవిష్కరణ కమిటీ నాయకులు మంగిరి రెడ్డప్ప, కె.వి.రమణలు తెలిపారు. ఈ నేపథ్యంలో స్థానిక బస్టాండ్ కూడలిలోని విగ్రహ, సభా ప్రాంగణం ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం అసోసియేషన్ నాయకులు మంగిరి రెడ్డప్ప, కె.వి.రమణలు మీడియాతో మాట్లాడుతూ.. అక్టోబర్ 5వ తేదీన భక్త కనకదాసు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ రావాల్సిందిగా ఆహ్వానించారు. విగ్రహావిష్కరణ రోజున తిరుపతి బాలాజీ కాలనీ వద్దనున్న జ్యోతిరావు పూలే విగ్రహం నుండి ర్యాలీగా రావాలని పిలుపునిచ్చారు. ఇందులో ప్రధానంగా కురబ, కురవ, సంస్కృతి సంప్రదాయాలు ప్రకారంగా తల పై టెంకాయలు కొట్టే కార్యక్రమం ఉంటుంది. సాంప్రదాయ నృత్యాలు, కోలాటాలు తదితర కార్యక్రమాలు చేస్తూ ర్యాలీ చేయనున్నట్లు తెలిపారు. భక్త కనకదాసు విగ్రహ దాత మంత్రి సవితమ్మ హాజరై, విగ్రహావిష్కరణ చేస్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కనకదాస విగ్రహ ఆవిష్కరణ కమిటీ కో – కన్వీనర్లు మంగిరి రెడ్డప్ప, కెవి రమణ, ఆవుల రవీంద్ర, రుయా మల్లీ, పీ వీ శంకరయ్య,. కమిటీ సభ్యులు మద్దిగిరి నాగసుబ్బయ్య, కామిని రామాంజనేయులు, బిల్లే హరినాథ్, రాచపల్లి రమేష్, మహేష్, సుధాకర్ పాల్గొన్నారు...

## ఊరందూరులో కేశఖండనలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ : ఊరందూరు గ్రామంలో వైఎస్ఆర్సిపి నాయకులు సురేష్ రెడ్డి కుమారుడి కేశఖండన కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధు సూదన్ రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను అభినందిస్తూ, చిన్నారికి ఆరోగ్యవంతమైన, విజయవంతమైన భవిష్యత్తు కలగాలని ఆశీర్వచనం చేశారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, సుమన్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, దిలీప్, పవన్, మునికృష్ణ, నవీన్, శివ, అరుణాచలం, నరేంద్ర, దాసు, మనోజ్, చెంచుకృష్ణ, భాను, లోకేష్, సంజీవయ్య, రామ్ చరణ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం



ప్రజాభూమి ప్రతినిధి రామచంద్రపురం ఏకవీర సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామచంద్రపురం మండలం సూరవారి పల్లి గ్రామంలో శ్రీసురభి గో సంరక్షణ క్షేత్రంలో దసరా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుచున్నాయి . ఐదవ రోజు అమ్మవారుశ్రీ లలిత త్రిపురసుందరి దేవి అవతారంలో భక్తులకు దివ్య దర్శనం ఇచ్చారు.శ్రీచక్రనిలయ వాసిని, సౌందర్యమూర్తిని, జగత్తుని శాసించే పరమేశ్వరి రూపంలో అమ్మవారు ఆరాధించబడ్డారు. శ్రీవిద్యా స్వరూపిణి అయిన లలిత త్రిపురసుందరి దేవిని శ్రద్ధాభక్తులతో ఆరాధించారు.శ్రీమాతా శ్రీమహారాజ్ఞీ శ్రీమత్సింహాసనేశ్వరీ” స్తోత్రపఠనాలు ఆలయప్రాంగణాన్నిమారుమ్రోగించాయి. ధూని పూజ– గోపూజ హారతి భజనలు విశేషంగా జరిగాయి. వందలాది మంది భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేసి సేవా కార్యక్రమాలు కొనసాగించబడ్డాయి.“లలితా త్రిపురసుందరీ, జగన్మాతా పరమేశ్వరీభక్తానుగ్రహదాయకీ, శరణాగత వత్సలే.ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులు ఐశ్వర్యం, శాంతి, ఆనందం ప్రసాదాలను పొందారు.

# జిఎస్టి 2.0 ప్రయోజనాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు

**– జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**




ప్రజాభూమిప్రతినిధి – చిత్తూరు

జిఎస్టి 2.0 ప్రయోజనాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి అనిజిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా, జిల్లా అధికారులతో, మున్సిపల్ కమిషనర్లతో, ఎమ్మార్వో, ఎంపీడీవోలతో, జీఎస్టీ అమలపై ప్రజల అవగాహన కార్యక్రమాలు ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వస్తుసేవల పన్ను తగ్గింపు జిఎస్టి 2.0 ప్రయోజనాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు నెల రోజుల పాటు ప్రత్యేక ప్రచార అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారుజిఎస్టి తగ్గింపు వల్ల ఏవిధంగా లబ్ది కలుగుతుందనే దానిపై ప్రజలకు విస్తృతంగా తెలియజేసి వారిలో పూర్తి అవగాహన కల్పించేందుకు నెలరోజుల కార్యక్రమాన్ని అనగా అక్టోబరు 19వ తేదీ వరకూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. 26 నుండి 29 వరకూ ఇంటింటికీ జిఎస్టి ఫలాలు పేరిట ప్రచార కార్యక్రమంలో భాగంగా సామాన్య ప్రజలకు గృహ,నిత్యావసర వస్తువులు, ఆహారం, మందులు, విద్యా,స్టేషనరీ, బట్టలు, క్రీడా వస్తువులు,మహిళలు,పిల్లలు,రవాణా అంశాలకు సంబంధించి జిఎస్టి తగ్గింపు వల్ల కలిగే లబ్దిపై అవగాహన కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు.అదే విధంగా సెప్టెంబరు 30 నుండి అక్టోబరు 6 వరకూ వ్యవసాయం మరియు ఇతర వృత్తుల వారికి అనగా వ్యవసాయ,ఉద్యాన వన,ఉపాధిహామీ కూలీలు,మత్స్యకారులు,ఆక్వా రైతులు,ట్రేడింగ్ ఎంస్ఎంఇలు,నేత,హస్త కళాకారులు,పేపరు మరియు ప్యాకేజింగ్,సెలూన్లు,స్పా,యోగా కేంద్రాలు,జిమ్,టైక్స్ టైల్స్ రంగాల్లో పనిచేసే వారికి అవగాహన,ట్రాక్టర్ ర్యాలీలు,మేళాలు,ఎగ్జిబిషన్ల నిర్వహణ చేపట్టాల్సి ఉందని తెలిపారు.అదే విధంగా అక్టోబరు 7నుండి 13 వరకూ మానవ వనరుల అభివృద్ధి మరియు డిజిటల్ సాంకేతికతకు సంబంధించి విద్య,జీవిత బీమా మరియు ఆరోగ్య బీమా,ఎలక్ట్రానిక్స్,ఎంట్రప్రెన్యూర్ షిప్పు,ఇ–కామర్స్ అండ్ గిగ్ ఎకానమీ కి సంబంధించిన అవగాహన కార్యక్రమాలతో పాటు విద్యార్థులకు వ్యాసరచన,పెయింటింగ్ పోటీలు,జిల్లా స్థాయిలో మాన్యుఫ్యాక్చర్లు, డీలర్లచే ఎగ్జిబిషన్లు,ద్విచక్ర వాహనాల ర్యాలీలు,సెమినార్లు వంటి కార్యక్రమాలు చేయాల్సి ఉందన్నారు. అక్టోబరు 14న జిల్లా, మండల, నియోజకవర్గ కేంద్రాల్లో వికాస్ విస్వాస్ –నమ్మకమైన అభివృద్ధికి సంబంధించి బిల్డింగ్,డెవలపర్స్ మరియు కనస్ట్రక్షన్ మెటీరియల్స్ పై ఎగ్జిబిషన్లు,టూరిజం హాస్పిటాలిటీకి సంబంధించి టూరిస్ట్ ఏజెంట్లు, బడ్జెట్ హోటళ్లచే సాండ్ ఆర్ట్, ఫ్లాస్ మాబ్స్ వంటివి నిర్వహించాలని చెప్పారు. 15న ట్రాన్సుపోర్ట్, లాజిస్టిక్స్ కు సంబంధించి చిన్న వాహనాల ర్యాలీ,16న స్పోర్ట్సు గూడ్స్,రెన్యువల్ ఎనర్జీ, ఆటోమొబైల్– మాన్యు ఫ్యాక్చరింగ్ రంగాల్లో కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన, బైక్ ర్యాలీలు వంటివి నిర్వహించాలని దీపావళి పర్వదినానికి ముందు రోజైన అక్టోబరు 19వ తేదీన నెలరోజుల కార్యక్రమం ముగింపు కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుందని వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సూపర్ జీఎస్టీ అమలు పై పోస్టర్లను విడుదల చేశారు, కార్యక్రమంలో వాణిజ్య పరిశ్రమల శాఖ జాయింట్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ పరదేశి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి సేవలో ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

**– చిత్తూరు పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు సి. ఆర్. రాజన్**





ప్రజాభూమి ప్రతినిధి – గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరు నియోజకవర్గం ఎస్ఆర్ పురం మండలం తయ్యూరుపాయికట్టు ఆరి మాకులపల్లెలో వెలసిన ఆరిమాను గంగమ్మ ఆలయంలో అమ్మవారి ఉత్సవాల వేడుకలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అమ్మను దర్శించి మొక్కలు చెల్లించుకున్నారు. శుక్రవారం అంతకు ముందు ఆరిమాకుల పల్లెకు చేరుకున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ, ఆరిమాను గంగమ్మ ఆలయ ముఖద్వారం వద్ద ఆలయ ధర్మకర్తలు, ఆలయ ఈవో, అధికారులు, అర్చకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మంగళ వాయిద్యాల నడుమ చిత్తూరు పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు సి. ఆర్. రాజన్ తో కలిసి ఆరిమాను గంగమ్మ ఆలయానికి చేరుకుని, అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ సకాలంలో విస్తారంగా వర్షాలు కురిసి, పల్లె ప్రాంతాలు పాడిపంటలతో తులతూగాలనీ, పల్లె ప్రజలు అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలనీ అమ్మ వారిని ప్రార్ధించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దయ్య శెట్టి, హిమాచలపతి రెడ్డి, జలంధర్ నాయుడు, హేమాద్రి యాదవ్, వెంకటరమణ, ముని రెడ్డి, నాయకులు గంధం నేని, రాజశేఖర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## దొనకోటి గంగమ్మ తల్లికి త్రిశూలం వితరణ



ప్రజాభూమి ప్రతినిధి – చంద్రగిరి భాకరాపేట కనుమ రహదారిలో ఉన్న దొనకోటి గంగమ్మ దేవాలయానికి ఎ.రంగంపేట గ్రామానికి చెందిన దాత దేవీలాల్ కుటుంబం ఇరవై వేల విలువైన త్రిశూలాన్ని విరాళంగా అందించారు. శుక్రవారం ఉదయం గ్రామంలో త్రిశూలాన్ని ఊరేగింపుగా తీసుకువచ్చి మెరువన చేసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకుల పర్యవేక్షణలో త్రిశూల ప్రతిష్ఠ జరగగా గ్రామస్తులు అమ్మవారికి పొంగళ్లతో సహా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. దాత దేవీలాల్ కుటుంబానికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపతి రాయల్, వాసు రాయల్, ధనమ్మ, దాత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు...

## దసరా నవరాత్రుల్లో కనకాచలం దుర్గమ్మ తల్లి అభిషేకం



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ : పట్టణం లోని కనకాచలం కొండపై వెలసిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో దసరా నవ రాత్రుల శుభ సందర్భంగా శుక్రవారం ప్రత్యేక అభిషేక సేవలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందజేశారు. అభిషేక సేవలో మున్నా రాయల్, జై శ్యామ్ రాయల్, శ్రీవారి సురేష్, మోగరాల గణేష్, కాణిపాకం సురేష్, యశ్వంత్ రెడ్డి, కుమార్, మనీ, రవి, సతీష్, సూర్య, బాబి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 11

శనివారం 27, సెప్టెంబర్ 2025

# నాణ్యత ప్రమాణాలతో ఉపాధి హామీ పనులను చేపట్టండి

## -సి ఆర్ డి అడిషనల్ కమిషనర్ శివప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రాపురం

రాష్ట్రంలో గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2017- 2019 మధ్యకాలంలో జిల్లా పరిషత్, ఎన్ఆర్ఈజీఎస్ పథకాల నిధులతో నిర్మించిన సిసి రోడ్ల పనులను వైసీపీ ప్రభుత్వం ఆన్లైన్లో క్లోజ్ చేసింది. ఆన్లైన్లో రద్దు చేసిన చేసిన నరేగా పనులు జాబితాను జిల్లాస్థాయి అధికారులు గుర్తించి జాబితాను సి ఆర్ డి కి పంపిస్తే ఆ పనులను రీఓపెన్ చేస్తామని ఏపీ గ్రామీణ అభివృద్ధి శాఖ అడిషనల్ కమిషనర్ శివ ప్రసాద్ అన్నారు. శుక్రవారం తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలం, కుప్పం బాదూరు పంచాయతీ ఒడ్డికాల్వ ఏ ఏ డబ్ల్యూ లో నూతనంగా నిర్మిస్తున్న మ్యాజిక్ డ్రైనేజ్ పనులను డ్వామా అధికారులు, నాలుగు జిల్లాల ఉపాధి సిబ్బందితో కలిసి పరిశీలించి, మ్యాజిక్ డ్రైనేజ్ నిర్మాణంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2017-2019 ఆర్థిక సంవత్సరంలో మంజూరు చేసిన సీసీ రోడ్లను నిర్మాణం పూర్తి చేసి, యం బుక్ నమోదు చేసి ఉండి, ఆన్లైన్లో ఆ పనికి సంబంధించిన వర్కు రద్దయి ఉంటే ....అలాంటి పనులను జిల్లా కలెక్టర్లు, ఇంజనీరింగ్ అధికారులు గుర్తించి పనులకు సంబంధించిన పని సంఖ్య, పని పేర్లను, జాబితా తయారుచేసి గ్రామీణ అభివృద్ధి శాఖకు పంపితే వెంటనే ఆన్లైన్లో సంబంధిత పనులను పునరుద్ధరించి గుత్తేదారుకు బిల్లులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో 3.54 లక్షల పనులను పునరుద్ధరించామని తెలిపారు. రాష్ట్రంలో ఉపాధి హామీ పనులు చేసిన కార్మికులకు రూ. 1750 కోట్ల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. రూ.350 కోట్లను అక్టోబర్ 2వ తేదీలోగా ఉపాధి కూలీలకు వేతనాలు మంజూరు చేస్తామన్నారు. నాణ్యత ప్రమాణాలతో కూడిన ఉపాధి హామీ పనుల చేపట్టాలని అధికారులను సిబ్బందిని ఆయన ఆదేశించారు. పల్లె పండుగ పథకం ద్వారా నిర్మించిన సీసీ రోడ్లు, గోకులం షెడ్లు, పశువుల తాగునీటి తొట్టెలు, భూగర్భ జలాల పెంపుదలకు నిర్మించిన సోంపిట్స్కు త్వరలో బిల్లులు మంజూరు చేస్తామని తెలిపారు. గ్రామాలలో మురికి నీటి కాలంలో నిర్మాణం చేపట్టడం కన్నా..... మ్యాజిక్ డ్రైనేజ్ లను నిర్మించడం వల్ల భూగర్భ జలాల నీటిమట్టం పెరుగుతుంది, దోమల బెడద ఉండదు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయన్నారు. మండలంలోని ఒడ్డికాల్వ గ్రామంలో నిర్మించిన మ్యాజిక్ డ్రైనేజ్ విధానాన్ని నెల్లూరు, కడప, తిరుపతి, అన్నమయ్య,



చిత్తూరు జిల్లాలకు సంబంధించిన ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు, సాంకేతిక సహాయకులు, ఏపీడీలతో పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి, రామచంద్రాపురం మండలం ఉపాధి సిబ్బందిని అభినందించారు. అనంతరం శ్రీ శక్తిపీఠంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని శ్రీ మరకత శక్తి కాళీ దేవుని, వారాహి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు శ్రీనివాస్ ప్రసాద్ , క్లస్టర్ సహాయ పథక సంచాలకులు చిన్న రెడ్డప్ప, చిత్తూరు జిల్లా నుంచి సహాయపదకసంచాలకులు డాక్టర్ బి సుబ్రహ్మణ్యం సునీలు కుమార్, చిత్తూరు తిరుపతి నెల్లూరు అన్నమయ్య కడప జిల్లాలలో పనిచేస్తున్న క్షేత్ర సహాయకులు సాంకేతిక సహాయకులు ఇంజనీరింగ్ కన్సల్టెంట్లు, జూనియర్ ఇంజనీర్లు, ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీనివాసులు, ,ఏపీవో సుజాత, జేఈఈ భాగ్యలక్ష్మి, సాంకేతిక సహాయకులు గోపి, స్థానిక మాజీ సర్పంచ్ బండారు ధనుంజయులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా చేపలు పట్టడాన్ని నిషేధించాలి

### అధికారులు - అక్రమార్క్ లను అరికట్టాలి -ఎమ్మెల్యే చొరవ చూపాలి



డ్యామ్ పరిసర ప్రాంతాలను పరిశీలించిన మత్స్యకారుల సంఘ బృందం



ప్రజాభూమి ప్రతినిధి- రాపూరు:మండలం పరిధిలో నే కండలేరు జలాశయంలో నీటి సామర్థ్యం రోజు రోజుకి పెరుగుతుండడంతో కండలేరు డ్యాం పరిస ప్రాంతాల్లో చేపల వేట కొనసాగుతున్న తరుణంలో.ఇక్కడ చేపలకు గిరాకీ ఎక్కువ గా ఉండటం తో మత్స్యకారులుగా గుర్తింపు ఉన్న వారే కాకుండా ఇతర ప్రాంతాల నుండి ఇక్కడికి వచ్చి అటవీ ప్రాంతం లో గుడరాలు వేసుకొని చేపలను వేటాడి బెంగుళూరు,తమిళనాడు,హైదరాబాద్,ఇతర రాష్ట్రాలకు పంపిస్తూ కోట్లుకు కోట్లు ఘటిస్తున్న వైనం కళ్ళకు కట్టినట్టు దర్శనమిస్తాయి.ఈ ఘటనలపై మత్స్యకారులుగా గుర్తింపు పొందిన మత్స్యకారులు గత కొంత కాలంగా అక్రమ చాపల వేటను నిషేదించాలిని పోరాటం కొనసాగిస్తున్నారు.వీరి కళ్ళు కప్పి అటవీ ప్రాంతం లో గుడరాలు వేసుకొని.ఒక్కోచోట నుండి మరో ప్రాంతం లోకి మారుతూ ఎవ్వరు పసికట్టకుండా తగు జాగ్రత్త లతో అక్రమంగా చేపల వేటను కొనసాగిస్తూన్నారని మత్స్యకారులు తమ ఆవేదనను వెళ్ళబుచుతున్నారు. ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ చొరవతో ఇకనైనా అధికారులు స్పందించి.అక్రమంగా కొనసాగుతున్న చాపల వేటను అడ్డుకోని మత్స్యకారులకు తగు న్యాయం చేయాలని తమ ఆవేదనను వెళ్ళబుచుతున్నారు.

# పరిశుభ్రతను పాటించి పారిశుద్ధ్య కార్మికులకు భారం తగ్గిద్దాం


### స్వచ్ఛ డివిజన్ గా 32 వ డివిజన్ చేద్దాం - 32 వ డివిజన్ టిడిపి అధ్యక్షురాలు హేమావతి

ప్రజాభూమి ప్రతినిధి - చిత్తూరు:



ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించి పారిశుద్ధ్య కార్మికులకు భారం తగ్గించే విధంగా నడుచుకోవాలని 32 వ డివిజన్ టిడిపి అధ్యక్షురాలు హేమావతి కోరారు. గురు, శుక్రవారంలో చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలోని 32 వ డివిజన్ నందు “ఏక్ దిన్.. ఏక్ గంట.. ఏక్ సాత్ స్వచ్ఛత” కార్యక్రమాన్ని స్వచ్ఛతా ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షురాలు హేమావతి మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ప్రతి ఒక్కరు మంచి ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు చిత్తూరు నియోజకవర్గ శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ నేతృత్వంలో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నరేష్, పచ్చప్పల పిలుపుమేరకు 32వ డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాలను శుభ్రంగా ఉంచడం కోసం నిర్వహించడం జరిగిందన్నారు. స్వచ్ఛ తాహీ సేవ 2025లో భాగంగా పారిశుద్ధ్య కార్మికులు వేకువజాము నుంచే పనిచేస్తున్నారని, 50 శాతం చెత్త మన ద్వారానే ఉత్పత్తి అవుతోందన్నారు. ప్రజలు బాధ్యతగా వ్యర్థాలు రోడ్లపై పడేయకుండా అవగాహనతో వ్యవహరిస్తే పారిశుద్ధ్య కార్మికుల పై పని భారం తగ్గించడమే కాకుండా నగరం పరిశుభ్రంగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రార్థన స్థలాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత, పచ్చదనం పెంచడానికి ప్రతినెల మూడవ శనివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. అలాగే డివిజన్ పరిధిలో మొక్కలు నాటామని వివరించారు. ప్రజలు అవగాహనతో పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం ద్వారా డివిజన్ ను పరిశుభ్రంగా పచ్చదనంతో నింపవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు అడ్మిన్ కార్యదర్శి యోగేశ్వర్, సచివాలయ సిబ్బంది దేవేంద్ర, నాయకులు మురళి, శ్రీనివాసులు, రమాదేవి, వీణ, యమునా తదితరులు పాల్గొన్నారు.

# నందివాహనంపై అన్నపూర్ణ అలంకరణలో శ్రీ మూలస్థాన ఎల్లమ్మ...!





ప్రజాభూమిప్రతినిధి- చంద్రగిరి

చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దసరా ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి నంది వాహనంపై అన్నపూర్ణాదేవి అలంకరణలో చంద్రగిరి పురవీధుల్లో ఊరేగించారు. ఉత్సవాలలో భాగంగా శుక్రవారంఉదయం అమ్మవారికి సుగంధ పరిమళ ద్రవ్యాలు తో అభిషేకం గావించి, పట్టు వస్త్రములు కట్టి, బంగారు ఆభరణములు, సువాసనలు గోలిపేపుష్పాలతోపూల చీర అలంకరణతోశింగారించి,ధూప, దీప, నైవేద్య ,కర్పూర హారతులు ఇచ్చి ,భక్తులకు దర్శన ఏర్పాట్లు నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.అనంతరం మధ్యాహ్నం ఆలయము ఆవరణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తదుపరిఉత్సవమూర్తిని వాహన మండపానికి తీసుకువచ్చి అన్నపూర్ణ దేవి అలంకరణ గావించి , నంది వాహనంపై అధిష్టింపజేసి, మంగళ వాయిద్యాలు, బ్యాండ్ మేళాలు, కోలాటాలు, పిల్లను గ్రోవులు,ఓం శక్తి భజనలనడుమ చంద్రగిరి పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు అడుగడుగునటెంకాయలుకొట్టి , కర్పూర హారతులు ఇచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమానికి ఉభయదారులైనబురిగారి వంశస్థులు,నడింపల్లి గ్రామస్తులు,మొండి కాలువ నాగరాజ నాయుడు,బి. శ్రీనివాసులు రెడ్డికి,పూలచీరఅలంకరణ దాతపంజవాకం రమేష్,ప్రసాదాల దాతసుబ్రహ్మణ్యం రెడ్డి,ఎస్. గిరి రెడ్డిలకుఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి,ఆలయ ఈవో మమత తీర్థ, ప్రసాదాలు ఇచ్చి సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు యం. గోపాల్ రెడ్డి ,యం. గోపీనాద్, ఆర్. వెంకటముని, యు. భారతి, ఢీ. మునిరత్నమ్మ , కే. దుర్గా, పి. పాపమ్మ, జీ దేవి, శ్రీ యం యోగానందం, బీవీ స్వప్న, పి పద్మావతి, భక్తులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు

### -నూతన కమిటీని ప్రకటించిన ఎబివిపి విభాగ్ సంఘటన కార్యదర్శి సాయి సత్యనారాయణ -నూతన నగర అధ్యక్ష కార్యదర్శులుగా గోపి, జస్వంత్

ప్రజాభూమిప్రతినిధి - నాయుడుపేటటౌన్



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో నాయుడుపేట పట్టణంలో జూనియర్ కళాశాలలో ఎబివిపి శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతి విభాగ్ సంఘటన కార్యదర్శి సాయి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుపతి విభాగ్ సంఘటన కార్యదర్శి సాయి సత్యనారాయణ ఎబివిపి గురించి, ఎబివిపి చరిత్ర గురించి మాట్లాడుతూ క్షణం క్షణం మా కణం కణం భరతమాతకే సమర్పణమంటూ రొమ్ము విరిచి గర్జన చేస్తూ నిరంతరం భరతమాత రక్షణ కోసం భారత్ మాతాకీ జై వందేమాతరం నినాదాలతో విద్యార్థుల, విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తూ జ్ఞానం శీలం ఏకత ప్రత్యేకతలుగా కలిగి ఎంతోమంది సాధారణ విద్యార్థులను సేవా సంఘర్షణ సంస్కారవంతమైన నాయకత్వ లక్షణాలు కలిగిన నాయకులుగా తీర్చదిద్దిన ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అని అన్నారు. జాతీయ పునరు వైభవం కోసం స్థాపించబడిన విద్యార్థి సంస్థ. సుదీర్ఘ కాలం పాటు విదేశీయుల పాలనలో మగ్గి అనేకమంది జాతీయ విప్లవ వీరుల త్యాగాలతో, బానిస సంకెళ్లు తెంచుకొని భారతావని స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటూ, దేశ విభజన అనే గాయాలతో రక్తమోడుతూ, భారతదేశ సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకుంటుందా లేక మరోసారి పరాయి పాలనలోకి జారుకుంటుందా అనే సందేహాలతో బ్రిటిష్ చదువులతో విదేశీ భావజాలాన్ని పునుగుపుచ్చుకున్న మెకాలే మానసిక పుత్రులైన దేశ రాజకీయ నాయకత్వం అభ్యుదయ భావజాలం పేరుతో అవినీతికి పాల్పడడమే గొప్ప గుణం అనుకునే ఉద్యోగ గణం ఈ దేశ ప్రజాస్వామ్యాన్ని పరిణతి చెందించగలుగుతారా అని అనుమానాలు రేకెత్తుతున్న సమయంలో వ్యక్తి నిర్మాణం ద్వారా జాతీయ పునర్నిర్మాణం జరగాలనే లక్ష్యంతో దేశ భక్తులైన దేశం కోసం పరితపించే విద్యార్థులను తయారు చేయడం కోసం మన దేశం ప్రపంచానికి అందించిన జ్ఞానాన్ని భూమికగా చేసుకొని ఇది ప్రస్తుత కాలంలో కూడా కొనసాగాలని జ్ఞానం శీలం ఏకత లు ప్రత్యేకతలుగా కలిగి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 1949 జులై 9న ఢిల్లీ యూనివర్సిటీలో 5 గురు విద్యార్థులతో ప్రారంభమైంది అని ప్రస్తుతం ఇంతింతై వటుడింతై అన్నట్లు ఈరోజు ఎబివిపి దేశంలోని అన్ని జిల్లాల్లోనూ అన్ని విశ్వవిద్యాలయాల్లోనూ ప్రవేశించి దేశంలోనే కాదు ప్రపంచంలోనే అతిపెద్ద స్టూడెంట్ ఆర్గనైజేషన్ గా పిలవబడుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాగ్ కన్వీనర్ తడుకు చందు, ఎస్ ఎఫ్ డి కన్వీనర్ హరి నారాయణ, నరేంద్ర, సాయి విద్యార్థులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ జి.ఎస్.టి.2.0 తగ్గింపు ప్రయోజనాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లండి

### -కమిషనర్ ఎన్.మౌర్య



ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి నగరం

కేంద్ర ప్రభుత్వం తగ్గించిన సూపర్ జి.ఎస్.టి 2.0 వలన కలిగే ప్రయోజనాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జి.ఎస్.టి. 2.0తో ప్రజలకు కలిగే ప్రయోజనాల పై నిర్వహించాల్సిన అవగాహన కార్యక్రమాల పై శుక్రవారం నగరపాలక సంస్థ అధికారులు, సచివాలయ కార్యదర్శులతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం జి.ఎస్.టి.ని గణనీయంగా తగ్గించిందని తెలిపారు. ముఖ్యంగా 12 నుండి 5 శాతం వరకు తగ్గించడం జరిగిందని కొన్నింటి పైన 28 నుండి 18 శాతం వరకు జి.ఎస్.టి. తగ్గించడం జరిగిందని తెలిపారు. తద్వారా ప్రజలకు పెద్ద ఎత్తున లబ్ధి చేకూరుతున్నాదనే విషయాలను తెలియజేయాలని తెలిపారు. ఏ ఏ వస్తువుల పైన ఏ మేరకు తగ్గాయనే విషయాల పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. నేటి నుండి అక్టోబర్ 19వ తేదీ వరకు నాలుగు వారాల పాటు ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జి.ఎస్.టీ.2.0. తగ్గింపు పై ప్రతి గడపకు చేరేలా అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. సూపర్ జి.ఎస్.టి.2.0 వల్ల కలిగే ప్రయోజనాల పై వివిధ రకాల అంశాలతో ప్రజలకు చేరే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, డీసీపీ ఖాన్, తదితరులు పాల్గొన్నారు...

# వారానికి ఒకసారి సిసిఐలలో ఉన్న పిల్లల ఆరోగ్య తనిఖీ లు నిర్వహించాలి


### - జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి



ప్రజాభూమిప్రతినిధి - చిత్తూరు

వారానికి ఒకసారి సిసిఐలలో ఉన్న పిల్లల ఆరోగ్య తనిఖీలు నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని జాయింట్ కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి బాలల సంరక్షణ కేంద్రాల తనిఖీ సంబంధించిన వివిధ అంశాలపై కమిటీ మెంబర్లతో జేసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం 9 బాల సంరక్షణ సంస్థలు ఉన్నాయని, వీటిని కమిటీ మెంబర్లు కచ్చితంగా రక్షణ కేంద్రాలను సందర్శించాలని, ప్రతి కమిటీ లో ఒక మహిళ, ఒక వైద్యులు మొత్తం ముగ్గురు సభ్యులు ఉండేలా చూసుకోవాలన్నారు. పిల్లలు ఆరోగ్య సమస్యలను డాక్టర్ల దృష్టికి తీసుకొని వెళ్ళి అవసరమైన చికిత్స అందించాలన్నారు. సంరక్షణ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్యం, భద్రత, ఆహారం, తదితరాలను పర్యవేక్షించాలన్నారు. పోలీసు, రెవెన్యూ, శాఖల సహకారంతో జిల్లాలో నమోదు కానీ బాలల సంరక్షణ సంస్థలను గుర్తించాలని, నిబంధనలు పాటించని సంస్థల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశం లో జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ నిర్మల, సంరక్షణ అధికారిని రాధ, జిల్లా బాలల సంరక్షణ అధికారి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిని ప్రశ్నించిన మీడియా... ఆధార్ సేవలు ఆపేసిన డిజిటల్ అసిస్టెంట్



నాగలాపురం ప్రజా భూమి ప్రతినిధి : నాగలాపురం

నాగలాపురం మండలంలో ఆధార్ నమోదు, సవరణల కోసం నాగలాపురం సచివాలయంలో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేశారు. ఇక్కడ పీకల్లోతు అవినీతికి పాల్పడిన డిజిటల్ అసిస్టెంట్ మాలిక్ పిచ్చాటూరు మండలం వెంగళత్తూర్ కు బదిలీ అయ్యాడు. నాగలాపురం మండలం టి పి కోట అతని స్వగ్రామం. కడివేడు సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నాడు. అతనిని నాగలాపురం సచివాలయంలో ఆధార్ నమోదుకు మండల పరిషత్ అధికారులు వాడుకుంటున్నారు. గురువారం ఆధార్ కార్డు కరెక్షన్లపై 50 రూపాయల నుండి 100 రూపాయల వరకు అదనంగా వసూలు చేయడంపై నాగలాపురం ఎంపీడీవో గ్రూపులో మీడియా తరపున సమాచారం ఇవ్వడం జరిగింది. ఈ సమస్యను ఎంపీడీవో గ్రూపు నందు పోస్ట్ చేయడం కారణంగా శుక్రవారం ఉదయం 11 గంటలైనా వారు విధులకు ఆలస్యంగా రావడంతో సచివాలయంలో ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. ఈ విషయంపై ఫోటోలతో సహ అధికారులకు తెలపడం జరిగింది. శుక్రవారం ఆధార్ కోసం వెళ్లిన ఎస్సీ ఎస్టీ ఇతర కులాల వారిని ఆధార్ పట్టడానికి వీలులేదని మాలిక్ తిప్పి పంపిస్తున్నాడని బాధితులు మీడియా ఎదుట వాపోయారు. ఈ విషయాన్ని అధికారులకు తెలపడం జరిగింది. స్థానికుడైన ఇతనిని వెంటనే బదిలీ చేయించి ప్రజలకు సేవలు అందించే వ్యక్తులను నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు. మహిళల పట్ల ఆసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని, నిర్లక్ష్యపు సమాధానం ఇస్తున్నాడని మహిళలు కన్నీరు మున్నీరయ్యారు. ఈ విషయంపై మండల పరిషత్ అధికారుల డిజిటల్ అసిస్టెంట్ మాలిక్ పై ఏం చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

# వేగంగా రోడ్డు విస్తరణ పనులు

### -మార్కింగ్ పనులు ప్రారంభించిన అధికారులు



ప్రజాభూమి ప్రతినిధి - చిత్తూరు:

జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ పర్యవేక్షణలో, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మార్గదర్శకత్వం మేరకు, నగరపాలక కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ ఆదేశాల ప్రకారం హై రోడ్ విస్తరణలో భాగంగా కట్టమంచి రైల్వే బ్రిడ్జి నుంచి హై రోడ్ కిష్టుని గుడి వరకు 750 మీటర్ల పొడవులో 100 అడుగుల విస్తీర్ణంతో రోడ్డు నిర్మాణానికి మాస్టర్ ప్లాన్‌లో ఆమోదం లభించింది. ఈ ఆమోద పత్రాన్ని నగరపాలక కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ చేతుల మీదుగా అధికారికంగా విడుదల చేశారు. శుక్రవారం నాడు రోడ్ డెవలప్‌మెంట్ (ఆర్‌డీ) ప్లాన్ ఆమోదించిన ప్రణాళిక ప్రకారం మార్కింగ్ పనులు ప్రారంభించారు. నగర ట్రాఫిక్ సమస్యలు తగ్గించి, భవిష్యత్ రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ నాగేంద్ర, బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాభూమి

తూర్పుగోదావరి 12

శనివారం , 27 సెప్టెంబర్, 2025


## న్యాయవాద వృత్తి ప్రత్యేకమైనది.ప్రొఫెసర్ రామారావు.

ప్రజాభూమి, రామచంద్రపురం.



ఆవిష్కరణ సృష్టి కర్తల హక్కులను రక్షించడం ద్వారా సృజనాత్మకత మరియు ఆవిష్కరణలను మేధో సంపతి ప్రోత్సహిస్తుందని యుఎన్ఓ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ రామారావు అన్నారు . ఈమేరకు శుక్రవారం రామచంద్రపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉండవల్లి గోపాలరావు అధ్యక్షతన బార్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన మేధోసంపత్తి మరియు రాజ్యాంగం అనే అంశంపై ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. న్యాయవాద వృత్తి ఒక ప్రత్యేకమైనదిని సమాజాన్ని ఒక నిర్మాణాత్మక దిశలో నిర్మించే ఇంజనీరు అని అన్నారు. సాధారణ న్యాయవాద వృత్తి నుండి అంతర్జాతీయ న్యాయస్థానం వరకు కూడా న్యాయవాదుల సేవలు కొనియాడదగినవి అని అన్నారు. వాణిజ్య రహస్యాలు వ్యాపారానికి పోటీ తత్వాన్ని ఇచ్చే గోపి సమాచారం కూడా ఈ మేధో సంపత్తి అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి బొడ్డు వరాహ నరసింహమూర్తి,, ట్రెజరర్ చింతపల్లి శ్రీనివాసు, ఏజిపి లకాని పద్మ కమల కుమారి, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పిల్లి మురళీ మోహన వెంకటరమణ, సీనియర్ న్యాయవాదులు ఆర్ ఆర్ కె పి. జానకి, డిపి శాస్త్రి, వై దుర్గాప్రసాద్, కాకినాడ శ్రీనివాసు, మల్లి హరినాథ్ రెడ్డి,కొండేపూడి భరత్ కుమార్,నేలపాటి వీరభద్రరావు బండి శ్రీనివాసు , సాలగ్రామ శ్రీనివాస సుబ్రహ్మణ్యం, మహిళా న్యాయవాదులు రాజకుమారి, కళ్యాణి పాల్గొన్నారు.

## శ్రీ మహాలక్ష్మీ దేవిగా దర్శనం

ప్రజాభూమి, కాజులూరు.





శరన్నవరాత్రుల్లో భాగంగాఐదో రోజున శుక్రవారం శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంలో దుర్గా అమ్మవారు. భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా కాజులూరు మండల పరిధిలో కోలంక, కుయ్యేరు, గొల్లపాలెం, కాజులూరు, ఉప్పుమిల్లి,శీల, జగన్నాథగిరి, పెనుమల్ల ,దుగ్గదుర్రు, తదితర గ్రామాల్లో ఆయాచోట్ల భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు ముఖ్యంగా శరన్నవరాత్రుల సందర్భంగా పురుషులతోపాటు మహిళలు కూడా బాగానే మాలు ధరించి భక్తిశ్రద్ధలతో ఈ శరన్నవరాత్రులు అమ్మవారిని ప్రతినిత్యం వేగము జావనే దర్శనం చేసుకుంటూ అమ్మవారి కృపకు పాత్రులవుతున్నారు. కోలంక గ్రామంలో సొసైటీ అధ్యక్షులు బండ వెంకట నరసింహనాయుడు, జనసేన మండల అధ్యక్షులు బండ వెంకన్న, శీల గ్రామంలో మండల జనసేన యువత అధ్యక్షులు కోనపరెడ్డి శివకృష్ణ, కుయ్యరు గ్రామంలో రాంబాబు దంపతులు, శరన్నవరాత్రులు మొదటి రోజు నుండి నేటి వరకు ప్రతిరోజు అమ్మవారి కార్యక్రమంలో పాల్గొనే పూజలు చేసుకుంటున్నారు. అలాగే మండల పరిధిలో చోట్ల అమ్మవారు శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.



## శ్రీ మహాలక్ష్మీ దేవిగా దర్శనం

ప్రజాభూమి, కాజులూరు.

శరన్నవరాత్రుల్లో భాగంగాఐదో రోజున శుక్రవారం శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంలో దుర్గా అమ్మవారు. భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా కాజులూరు మండల పరిధిలో కోలంక, కుయ్యేరు, గొల్లపాలెం, కాజులూరు, ఉప్పుమిల్లి,శీల, జగన్నాథగిరి, పెనుమల్ల ,దుగ్గదుర్రు, తదితర గ్రామాల్లో ఆయాచోట్ల భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు ముఖ్యంగా శరన్నవరాత్రుల సందర్భంగా పురుషులతోపాటు మహిళలు కూడా బాగానే మాలు ధరించి భక్తిశ్రద్ధలతో ఈ శరన్నవరాత్రులు అమ్మవారిని ప్రతినిత్యం వేగము జావనే దర్శనం చేసుకుంటూ అమ్మవారి కృపకు పాత్రులవుతున్నారు. కోలంక గ్రామంలో సొసైటీ అధ్యక్షులు బండ వెంకట నరసింహనాయుడు, జనసేన మండల అధ్యక్షులు బండ వెంకన్న, శీల గ్రామంలో మండల జనసేన యువత అధ్యక్షులు కోనపరెడ్డి శివకృష్ణ, కుయ్యరు గ్రామంలో రాంబాబు దంపతులు, శరన్నవరాత్రులు మొదటి రోజు నుండి నేటి వరకు ప్రతిరోజు అమ్మవారి కార్యక్రమంలో పాల్గొనే పూజలు చేసుకుంటున్నారు. అలాగే మండల పరిధిలో చోట్ల అమ్మవారు శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.

## ఆదిత్య లో మహిళా కబడ్డీ పోటీలు

ప్రజాభూమి గండేపల్లి.



గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ గర్ల్స్ హాస్టల్ నందు నిర్వహించిన కబడ్డీ ఫైనల్ పోటీలు ఉత్సాహపూరిత వా తా వ ర ణ ం లో ె హ రా ె హా రీ గా సాగాయి. ఈ సందర్భంగా



ఫైనల్ పోటీలకు విచ్చేసిన ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్ డా నల్లమిల్లి శేషారెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకుని మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు యువతకు ఎంతో ముఖ్యం అని క్రీడా పోటీల వలన పోటీ తత్వం స్నేహభావం పెంపొందుతాయి అని మానసిక శారీరక దృఢత్వానికి క్రీడలు దోహదం చేస్తాయి అని వివరించి విజేత టీమ్ కు ట్రోఫీ అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ ఇంచార్జ్ జి హరీష్ రెడ్డి,వార్డెన్ సరిత ఫీజికల్ డైరెక్టర్ రవి విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయం వద్ద సచివాలయం ఉద్యోగుల నిరసన
### సమస్యలు పరిస్కారం అయ్యేవరకూ పోరాటం ఆగదు .

ప్రజాభూమి,రామచంద్రపురం.




రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు రామచంద్రపురం వార్డు సచివాలయం ఉద్యోగులు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ఈమేరకు శుక్రవారం జూనియర్ అసిస్టెంట్ పే స్కెల్ అమలుసేయాలని, 6 సంవత్సరాలనుండి రావాల్సిన ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, మాతృ శాఖలలోకి సచివాలయం ఉద్యోగులను విలీనం చేయాలని పేర్కొన్నారు.సీనియార్టీ లిస్టులు తయారు చేసి పదోన్నతులు ఇవ్వాలని, సెలవు దినాలలో ప్రభుత్వం డ్యూడీలు చేయించే పద్ధతిని విడనాడాలని, ముఖ్యంగా వాలంటీర్లు నిర్వహించే విధులను కూడా ఉన్నతి చదువులు కలిగిన వార్డు సెక్రటరీ లతో చేయిస్తూ మా వ్యక్తిత్వాన్ని కించపరిచే పద్ధతి మానుకుని క్లస్టర్ మ్యాపింగ్ విధానాలను రద్దుచేయాలనీ కోరుతూ నినాదాలు చేశారు. పట్టణం లోని 12 సచివాలయ ఉద్యోగులు పెద్ద ఎత్తున ఈనిరసన తెలియ చేసారు.

### నేడుజాతీయ నాయకులకు వినతిపత్రాలు .

రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు రామచంద్రపురం పట్టణంలో శనివారం స్వాతంత్ర సమరయోధుడు స్వర్గీయ గాంధీ మహాత్ముడు, రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు ఇచ్చే కార్యక్రమం నిర్వహిస్తామని, సామజిక పెన్షన్ ల పంపినీ నిలుపుదల చ్చేస్తున్న కొందరి వదంతి ప్రకటనలు నమ్మవద్దని తెలియచేసారు. ప్రభుత్వం విధులు నిర్వహిస్తూనే మా డిమాండ్ల అమలుకు వివిధ రూపల్లో మాపోరాటాలు కొనసాగుతాయని ఈసంధర్భంగా తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మద్దాల బాపూజీ, చైర్మన్ విత్తనాల హరి కృష్ణ, వైస్ చైర్మన్ లు పడుపులేటి వీర లక్ష్మి, పి. రమారెడ్డి, కన్వీనర్ రుద్రాక్షుల దుర్గా ప్రసాద్, కో - కన్వీనర్ చోళ్లంగి సత్యనారాయణ,గంగరాజు,మహేశ్వరి, విక్రమ్, నాగుర్, సూరిబాబు, నాగేశ్వరావు, సత్యవాణి, ఇల్ల రామకృష్ణ,రాంబాబు, తేజ, జాన్ మాత్యు, చంద్రరావు సచివాలయం ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గున్నారు.

## జిల్లాలో 533 మెడికల్ శిబిరాలు ఏర్పాటు

ప్రజాభూమి,రామచంద్రపురం.



అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలో 533 మెడికల్ శిబిరాలు ఏర్పాటు చేసి ఉచిత మందులతో పాటు వివిధ రకాల పరీక్షలు చేయడం జరుగుతోందని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ బి.వి.వి సత్యనారాయణ పేర్కొన్నారు.

రామచంద్రపురం మండలంలో చోడవరం గ్రామంలలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రాన్ని ఆయన పర్యవేక్షించినారు.జిల్లాలో 533 మెడికల్ క్యాంపులు ఈ కార్యక్రమంలో అక్టోబర్ రెండో తారీకు వరకు నిర్వహిస్తున్నామని, ఇప్పటి వరకు 386 మెడికల్ క్యాంపులు నిర్వహించామని తెలియజేశారు.కుటుంబంలోని స్త్రీ ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం అంతా శక్తివంతముగా ఉండి అభివృద్ధి చెందుతుందని తద్వారా గ్రామం అభివృద్ధి పదంలో నిలుస్తుందని తెలిపారు. స్త్రీ పుట్టుక నుండి వ్యాధులు రాకుండా టీకాలు ఇవ్వడం, కౌమార బాల బాలికలకు వ్యాక్సిన్ చేసి, హెచ్ బి పరీక్షలు నిర్వహిస్తామని, అనుమానిత క్షయ వ్యాధిగ్రస్తులకు కళ్ళే పరీక్షలు నిర్వహిస్తామని, హైపర్ టెన్షన్, దయాబెటిస్, హెచ్ బి, టిబి పరీక్షలు, క్యాన్సర్ సంబంధించిన పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనుమానిత క్యాన్సర్ వ్యాధిగ్రస్తులను గుర్తించి కాకినాడ గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ పంపిస్తున్నామని తెలిపారు. ఆయుష్మాన్ వందన కార్డు, అభ ఐడి నమోదు చేస్తున్నామని,ఈరోజు క్యాంపులో అనుమానిత ఓరల్ క్యాన్సర్ 4 అనుమానిత రొమ్ము క్యాన్సర్ 2 కేసులను, అనుమానిత గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ 3 గుర్తించి కాకినాడ గవర్నమెంట్ హాస్పిటల్ కి రిఫర్ చేసినారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి లక్ష్మీ ప్రసన్న, జిల్లా వ్యాక్సిన్ మేనేజర్ సునీల్, డివిజనల్ సూపర్వైజర్ జి కమల్ శేషు , గ్రామ సర్పంచ్ నేదురి సంతోషమ్మ , గ్రామ ఎంపీటీసీ సభ్యులు, సాదే సుభద్రమ్మ కూటమి నాయకులు , కొత్తపల్లి శ్రీను , బిక్కిన శివ జానకి రామయ్య, చింతపల్లి త్రిమూర్తులు, పే య్యల భాను ప్రకాష్, బిక్కిన జగన్నాథం, రెడ్డి సత్యనారాయణ, మోర్త చిన్న బాబు , కుక్కల సత్యనారాయణ ,కుక్కల రామకృష్ణ, సూపర్వైజర్లు డి వైకుంఠ రావు, జి రత్నం, సెక్రటరీ త్రీనాథ్ ,సిహెచ్ వోలు సౌభాగ్యశ్రీ, పావని, లక్ష్మీ సాయి, ఆమని, శ్రీరామ్, దివ్య ఏఎన్ఎం లు మాణిక్యాంబ, రామలక్ష్మి, దేవి, సూర్యకుమారి, శాంతి, మరియు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు క్యాన్సర్ పట్ల అవగాహన పెంచుకోవాలి
### ప్రాథమిక దశలోనే గుర్తించాలి - జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ సుమలత.

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



ఆలమూరు - క్యాన్సర్ పట్ల మహిళలు అవగాహన పెంచుకోవాలని, ప్రాథమిక దశలోనే వ్యాధిని గుర్తించి మెరుగైన ఆరోగ్యాన్ని పొందాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా స్వస్థ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ సుమలత తెలిపారు. ఆలమూరు మండలం చెముడులంకలో జరిగిన ప్రత్యేక వైద్య శిబిరం పరిశీలనకు శుక్రవారం ఆమె విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిని మొదటి దశలో గుర్తిస్తే నిర్మూలన చాలా సులభమన్నారు. అలా కాకుండా నిర్లక్ష్యం చేస్తూ మూడు, నాలుగు దశల్లో వైద్యులు వద్దకు వస్తే ప్రాణాలకే ముప్పు వాటిల్లు తుందన్నారు. క్యాన్సర్ వ్యాధి రోజురోజుకు విస్తరిస్తుందని దాన్ని అరికట్టడం ప్రజల చేతుల్లోనే ఉందన్నారు. మార్కెట్లో విచ్చలవిడిగా దొరికే ఆహార పదార్థాలు తీసుకోకుండా ప్రకృతినుండి వచ్చే ఆహారాన్ని అధికంగా తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఏడాదికి సుమారు 70 వేల క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు అధికారికంగా వస్తున్నారన్నారు. అలాగే సుమారు 45 వేల మంది ఈ వ్యాధితో మరణిస్తున్నారన్నారు. అయితే ఈ వ్యాధికి 34 శాతం కారణం నోటి, బ్రెస్ట్, గర్భాశయ ముఖ ద్వారం గా నిర్దేశించడమైనదన్నారు. ఈ మూడు రోగాలను ఎవరికి వారు స్వీయ పరీక్ష ద్వారా గుర్తించడం చాలా సులభమన్నారు. దీనికి సంబంధించి అవగాహన కల్పించేందుకు వైద్యాధి కారులతో పాటు గ్రామాల్లో ఉండే ఏఎన్ఎంలు, ఎమ్ఎల్హెచ్వో లు, ఆశా వర్కర్ల వరకు అవగాహన కల్పించామన్నారు. వారు ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తారన్నారు. ఎవరికి వారు ఈ వ్యాధి లక్షణాలు ఉంటే వైద్యులను సంప్రదించాలన్నారు. పూర్తి స్థాయిలో వ్యాధి నిర్ధారణకు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో పిఓయు 222 గ్రీన్ చానల్ ఓపిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇది మంగళ, గురువారాల్లో అందుబాటులో ఉంటుందన్నారు. గ్రామస్థాయిలో గుర్తించిన ఈ వ్యాధి లక్షణాలు ఉన్న వారిని కాకినాడ ఆసుపత్రికి తీసుకెళ్ళేందుకు ఆ వ్యక్తకి, ఆశ వర్కర్లకు రూ.200 చొప్పున ఇవ్వబడుతుందని ఆమె వివరించారు. ఇంత చక్కటి ఆకాశాన్ని వినియోగించుకోకుండా నిర్లక్ష్యం చేస్తే ప్రాణాల మీదకు వచ్చే ప్రమాదం ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈనెల 17 నుంచి వచ్చే నెల రెండు వరకు 549 ఈ ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు డాక్టర్ సుమలత వివరించారు. ఈ కార్యక్రమంలో చొప్పెల్ల పిహెచ్సి వైద్యురాలు డాక్టర్ ఎన్.లక్ష్మి స్నేహలత తదితరులు ఉన్నారు.

## శ్రీచక్ర అమ్మవారి ఆలయంలో రెడ్డిఅనంతకుమారి



ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

కొత్తపేట - మండలంలోని ఏనుగుమహల్ గ్రామంలోని శ్రీ చక్ర మహామేరు యంత్రాలయం ఆధ్యాత్మిక కాంతులతో వెలిగిపోయింది. శుక్రవారం ఆలయాన్ని సందర్శించిన ఆంధ్రప్రదేశ్ బీసీ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ మేనేజింగ్ ట్రస్టీ జయకృష్ణ, ధర్మకర్త సాధు పుల్లయ్య ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు అయిలూరి వివేక్ వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, సాంప్రదాయ బద్ధంగా ఆశీర్వచనాలు అందించారు. పూజల అనంతరం ఆలయ నిర్వాహకులు శ్రీ చక్ర అమ్మవారి ప్రసాదం చిత్రపటంను రెడ్డి అనంత కుమారికి అందజేసి గౌరవించారు. ఈ సందర్భంగా రెడ్డి అనంత కుమారి మాట్లాడుతూ, శ్రీ చక్ర మహామేరు యంత్రాలయం ఆధ్యాత్మికతకు నిలయంగా ఉండటమే కాకుండా, ప్రజలకు మానసిక శాంతి, ఆధ్యాత్మిక స్ఫూర్తి నింపే ప్రదేశంగా ఉంది. ఆలయ నిర్వహణ చాలా శ్రద్ధగా జరుగుతున్న తీరు సంతోషకరంగా ఉందని అన్నారు. భక్తులందరూ ఇక్కడికి తరలి వచ్చి అమ్మవారి ఆశీర్వాదాలు పొందాలని కోరుకుంటున్నాను" అని అభిప్రాయపడ్డారు. ఆలయ నిర్వాహకులు, ట్రస్టు సభ్యులు, స్థానిక భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆలయ ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత శోభాయమానం చేశారు.

## మహాలక్ష్మి దేవి అవతారం లో భక్తులకు దర్శనం

ప్రజా భూమి ముమ్మిడివరం



చిన్నకోత్త లంక గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పట్టాబి రామ స్వామి వారి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 5వ రోజు శుక్రవారం మహాలక్ష్మి దేవీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని 1,75,000 రూపాయల కరెన్సీ నోట్ల తో మహాలక్ష్మి దేవి గా అలంకరించారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించినారు.అమ్మవారు ప్రత్యేక మహాలక్ష్మి దేవి కరెన్సీ నోట్లులో ఆకర్షణీయంగా అమ్మవారు నిలిచిన్నారు. ఈ అలంకరణ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పొత్తూరి శ్రీ ఉమారాణి వర్మ పాల్గొన్నారు.

## ప్రగతి కళాశాల లో మూడు రోజుల వర్క్ షాప్ నిర్వహణ.



ప్రజా భూమి గండేపల్లి.

గండేపల్లి మండలం సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ ఆండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం మరియు శ్రీ ముద్ర ప్రై లిమిటెడ్ వారి సంయుక్త ఆధ్వర్యంలో అడ్వాన్స్డ్ పవర్ ఎలక్ట్రానిక్స్ అండ్ సిమ్యూలేషన్ యుసింగ్ సిమ్ పవర్ సిస్టమ్స్ అనే అంశం పై వర్కషాప్ నేటితో ముగియుచున్నది అని కళాశాల చైర్మన్ డా పరుచూరి కృష్ణారావు తెలియచేసారు.అనంతరం ముఖ్యఅతిధిగా విచ్చేసిన గిరీష్ గుప్తా మాట్లాడుతూ నేటి పోటి సమాజంలో నూతన ఆవిష్కరణలు ముఖ్యమన్నారు.ప్రిన్సిపాల్ డా జి నరేష్ మాట్లాడుతూ మూడు రోజుల పాటు నిర్వహించిన వర్క్షాప్ ద్వారా మ్యాట్ ల్యాబ్ లో వివిధ అధునిక మెళుకువలను విద్యార్థులకు నేర్పించి, వారితో సాధన చేయించారు అని తెలియుచేసారు. అనంతరం ముఖ్య ఆతిధిని సత్కరించారు.ఈ కార్యక్రమం లో ఇఇఇ విభాగాధిపతి కెవి దుర్గాప్రసాద్, డైరెక్టర్ మానేజ్మెంట్ ఎంవి హరనాధబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం సతీష్, కె సత్యనారాయణ,నరేష్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రేపెహైదరాబాద్ లో శ్రీ శ్రీ కళావేదిక సాహితీ కిరీటి పురస్కారాల ప్రదానం

- బాలార్జున సత్యనారాయణ మాకే జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీ
- కవి, తెలుగు భాషోపాధ్యాయుడుశ్రీశ్రీ కళావేదిక జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీ

ప్రజా భూమి అమలాపురం ప్రతినిధి





అంతర్జాతీయ తెలుగు సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ ప్రముఖ రచయిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ పూర్వ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ గుర్రం జాషువా బోయి భీమన్న పురస్కారాల గ్రహీత డాక్టర్ కత్తిమండ ప్రతాప్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ బిర్లా ఆడిటోరియం నందు సాహితీ కిరీటి పురస్కారాల ప్రదానం శ్రీ శ్రీ కళావేదిక జాతీయ యువజన విభాగం అధ్యక్షులు గరిమెళ్ళ రాజేంద్రప్రసాద్ జాతీయ కార్యనిర్వహక కార్యదర్శి డాక్టర్ ఎర్ర సతీష్ జాతీయ కల్చరల్ వింగ్ డైరెక్టర్ డేబా విజయ్ కుమార్ జాతీయ లీగల్ సెల్ కన్వీనర్ వై కరుణాకర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యుల సహకారంతో సెప్టెంబర్ 28న బిర్లా ఆడిటోరియం హైదరాబాద్ నందు ఘనంగా జరగనున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ శ్రీ కళావేదిక సిఈఓ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ కళారత్న పురస్కారగ్రహీత డాక్టర్ కత్తిమండ ప్రతాప్ హాజరుకానున్నారు.ప్రత్యేక అతిథులుగా శ్రీశ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత జి.ఈశ్వరీ భూషణం జాతీయ చీఫ్ ప్లానింగ్ అధికారి విశ్రాంతి జిల్లా విద్యాశాఖ అధికారి మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ టి పార్థసారథి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు కట్ల భాగ్యలక్ష్మి జాతీయ మహిళా అధ్యక్షురాలు డాక్టర్ సాంబేలు శాంతి బాయి జాతీయ మీడియా కోఆర్డినేటర్ అమ్ము బొమ్మిడి జాతీయ క్రియేటివ్ కోఆర్డినేటర్ నూక సంపత్ కుమార్ జాతీయ సోషల్ మీడియా కన్వీనర్ సమీక్షకురాలు నల్లా భాగ్యలక్ష్మి జాతీయ కార్యదర్శి నూకల అశోక్ యాదవ్ జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలార్జున సత్యనారాయణ మాకే ఇతర జాతీయ కార్యవర్గ సభ్యులు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా పలువురు రాజకీయ నాయకులు వివిధ రంగాలలో ఉత్కృష్ట సేవలు అందించిన మహోన్నతులు హాజరుకానున్నారు.ఆదివారం ఉదయం తొమ్మిది గంటలనుండి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి.ఈ సందర్భంగా ఎంపిక చేయబడిన ప్రతిభావంతులకు తెలుగు భాష అభ్యున్నతికి కృషి చేసిన వారికి సాహితీ కిరీటి జాతీయ పురస్కారం అందజేయనున్నారు.ఎంపిక కాబడిన పురస్కారగ్రహీతలు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరూ సహకరించాలని శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలార్జున సత్యనారాయణ మాకే తెలియజేసారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా మరెంతో వైవిధ్యంగా భారీస్థాయిలో నిర్వహిస్తున్న ఆర్గనైజింగ్ హైదరాబాద్ టీం వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు బాలార్జున. 155 జాతీయ సాహితీ కార్యక్రమాలు నిర్వహించడం తెలుగు నాట ఒక చారిత్రాత్మకమని అలాంటి చరిత్రను సృష్టిస్తూ 36 ప్రపంచ రికార్డులను సాధించడం అనేది ఒక అద్భుతమైన దృఢ సంకల్పానికి నిదర్శనమని అలాంటి సాహితీ సేవా తపస్వి కత్తిమండ ప్రతాప్ కు ప్రత్యేక సాహితీ కృతజ్ఞతలు తెలియజేశారు బాలార్జున


Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677